TS-11-0036701

## మంచిమాట

సేవకుడిగా ఉండడం నేర్చుకుంటేనే నాయకుడయ్యే యోగ్యత లభిస్తుంది.


# నేటి చర్చ

జాతీయ తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలకు, అక్రమాలకు అక్షర రూపమిచ్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే చర్చన్యూస్ ఎదురుచూస్తోంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ వ్యాప్తంగా చర్చ దినపత్రికలో రాష్ట్రం, జిల్లాలు, నియోజకవర్గ, మండలాల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఉత్సాహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.

నేటి చర్చ జాతీయ తెలుగు దిన పత్రిక

సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 99666 41155


తెలంగాణ , సంపుటి : 01 సంచిక : 37 మంగళవారం, అక్టోబర్ 06, 2026 , పేజీలు - 12 వెల : 2/-



# ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

- సుప్రీంకోర్టులో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్
- బాధితుడిగా వాదనలు వినాలని కోర్టుకు విజ్ఞప్తి
- రేవంత్ రెడ్డి పిటిషన్‌పై వాడీవేడీగా విచారణ

**హైదరాబాద్, అక్టోబర్ 5 :** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన 2015 నాటి ఓటుకు నోటు కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారు, నామినేటెడ్ మాజీ ఎమ్మెల్యే స్టీఫెన్‌సన్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తన వాదనలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆయన సర్వోన్నత న్యాయస్థానంలో ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా అదనపు వాదనలు వినిపించేందుకు తనకు అవకాశం కల్పించాలని స్టీఫెన్‌సన్ తన పిటిషన్‌లో కోరారు. ప్రధాన ఫిర్యాదుదారుగా తన వాదనలను వినడం నిష్పక్షపాత విచారణకు అత్యంత కీలకమని ఆయన తరపు న్యాయవాది కోర్టుకు నివేదించారు. ఈ ఇంప్లీడ్ పిటిషన్‌ను భారత ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంటూ, తదుపరి విచారణను వాయిదా వేసింది. 2015 జూన్‌లో జరిగిన తెలంగాణ శాసనమండలి మిగతా2లో...

# అర్హుల ఓటు చేజారనివ్వం

- రెండు నెలల పాటు ఓటు పరిరక్షణ ఉద్యమం: పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్


2లో

## సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బోనస్

ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున చెల్లింపు

**హైదరాబాద్, అక్టోబర్ 5 :** రానున్న దసరా, దీపావళి, నవరాత్రుల పండుగల సందర్భంగా సింగరేణి కార్మికులకు ఒక్కొక్కరికి రూ.1,10,250 చొప్పున బోనస్ ఇవ్వాలని నిర్ణయించినట్లు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. దేశానికి వెలుగులు పంచేందుకు పగలు, రాత్రి కష్టపడి పనిచేస్తున్న సింగరేణి కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని ఆయన పేర్కొన్నారు.సింగరేణి కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థ మాత్రమే మిగతా2లో...



# భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

- ఏఐ, వాణిజ్యంలో కలిసి పనిచేస్తాం
- స్విస్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్
- 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు
- ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 5 :** అంతర్జాతీయ దౌత్య రంగంలో భారత్ అత్యంత కీలకమైన శక్తిగా ఎదుగుతోందని స్విట్జర్లాండ్ ప్రెసిడెంట్ గై పార్మెలిన్ ప్రశంసించారు. గ్లోబల్ గవర్నెన్స్, సాంకేతిక రంగాలలో కూడా న్యూఢిల్లీ కీలక పాత్ర పోషిస్తుందని కొనియాడారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు 3 రోజుల అధికారిక పర్యటన నిమిత్తం ఢిల్లీ విచ్చేసిన ఆయన, ప్రధాని మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన అనంతరం ఉమ్మడి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ప్రపంచం ఒకవైపు రాజకీయంగా, భౌగోళికంగా విభజనకు గురవుతున్న తరుణంలో భారత్ వంటి దేశాలతో భాగస్వామ్యం అత్యంత కీలకం అని మాట్లాడారు. ఏ అంతర్జాతీయ వేదిక అయినా భారత్ చర్చలు, సహకారానికి ఇస్తున్న ప్రాధాన్యాన్ని కూడా తాము అనుసరిస్తామని తెలిపారు. గ్లోబల్ టెక్నాలజీ చర్చల్లో అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాతినిధ్యాన్ని పెంచడంలోనూ భారత్ అసాధారణ నాయకత్వ పటిమను ప్రదర్శించిందని పార్మెలిన్ అన్నారు. ఈ క్రమంలోనే 2026 ఫిబ్రవరిలో న్యూఢిల్లీ వేదికగా భారత్ నిర్వహించిన 'ఏఐ ఇంపాక్ట్ సమిట్ 2026' గొప్ప విజయాన్ని సాధించిందని ప్రశంసలు కురిపించారు. దీనికి 88 దేశాలు, ఇతర అంతర్జాతీయ సంస్థలు ఆమోదించాయని ఆయన గుర్తు చేశారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించే ఆర్టిఫిషియెల్ మిగతా2లో...

## మహిళలపై నేరాలను అరికట్టండి

- శిక్షలతో దుండగులకు వణుకు పుట్టాలి
- సామాజిక వ్యతిరేక శక్తుల్లో భయం సృష్టించాలి
- ఢిల్లీ పోలీసులకు సుప్రీంకోర్టు కీలక సూచన
- ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో అత్యాచార ఘటనలపై విచారణ



**న్యూఢిల్లీ,అక్టోబర్ 5 :** మహిళలపై నేరా లకు పాల్పడే సామాజిక వ్యతిరేక శక్తుల మనసుల్లో భయాన్ని సృష్టించాల్సిన అవసరం ఉందని సుప్రీం మిగతా2లో...

# డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయండి

- ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు నిర్మించండి
- అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి
- గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు డీపీఆర్ వేగవంతం చేయాలి
- కేంద్ర మంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి



2లో



## సింగరేణి కార్మికుల సమస్యలు రెండు నెలల్లో పరిష్కరించాలి

- పరిష్కరించకుంటే నిరవధిక నిరాహార దీక్ష: కల్వకుంట్ల కవిత

**హైదరాబాద్, అక్టోబర్ 5 :** సింగరేణి కార్మికుల సమస్యలను రెండు నెలల్లోగా పరిష్కరించాలని తెలంగాణ రక్షణ సమితి అధ్యక్షురాలు, హెచ్‌ఎంఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్‌లోని సింగరేణి భవన్ వద్ద కార్మికులతో కలిసి ఆమె నిరసన చేపట్టారు. సమస్యలకు పరిష్కారం చూపకపోతే సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట నిరవధిక నిరాహార దీక్ష చేపడతానని హెచ్చరించారు.సింగరేణి కార్మికులకు సంస్థ లాభాల్లో 35 శాతం వాటా ఇవ్వాలని, వైద్య బోర్డు సమస్యలను పరిష్కరించాలని, నెలకు రెండుసార్లు వైద్య బోర్డు సమావేశాలు నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. కార్మికుల పేర్లలో మిగతా2లో...

## ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

- మార్పు ఎవరు చేశారో తెలుసుకుంటాం
- రికార్డులు చూశాకే పూర్తిస్థాయి విచారణ
- ఫారమ్-6 మార్పులపై సుప్రీం వ్యాఖ్యలు
- సీఈసీ జ్ఞానేశ్ నిర్ణయాలపై పిటిషన్లు..
- కేంద్రం, ఈసీకి సుప్రీం నోటీసులు జారీ
- వారంలో సమాధానం ఇవ్వాలని ఆదేశం
- 'సర్' కోసం అదనపు డిక్లరేషన్ చేర్చాం
- ఫారమ్-6ను సవరించలేదని ఈసీ స్పష్టం



2లో



## వైద్య శాస్త్రంలో ముగ్గురికి నోబెల్..

- ఆప్టోజెనెటిక్స్‌పై పరిశోధనలకు 2026 వైద్యశాస్త్ర నోబెల్
- కార్ల్ డిసెరోథ్, పీటర్ హెగెమన్, జార్జ్ నగెల్‌కు పురస్కారం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 5 :** ఈ ఏడాదికి నోబెల్ పురస్కారాల విజేతల ప్రకటన వైద్య శాస్త్రంతో ప్రారంభమైంది. మెదడు కార్యకలాపాలపై (ఆప్టోజెనెటిక్స్) పరిశోధకులకు వైద్య శాస్త్రంలో ముగ్గురికి నోబెల్ బహుమతి వరించింది. మెదడులోని నాడుల కార్యకలాపాలు ప్రారంభం లేదా నిలిపివేత సమయంలో సంభవించే అంతర్గత ప్రక్రియలపై పరిశోధనలకు అమెరికాకు చెందిన కార్ల్ డీసెరోత్ (54), జర్మనీకి చెందిన పీటర్ హెగెమాన్ (71), జార్జ్ నాజెల్ (73) అనే శాస్త్రవేత్తలకు మిగతా2లో...

## రేవంత్ సర్కార్ కుట్రలు

- వారసత్వ కట్టడాలను కూల్చేసే పన్నాగం
- బొగ్గు గని ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలి
- లేకుంటే పెద్ద ఎత్తున మేం ఉద్యమిస్తాం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


2లో

# భారత్ కీలక శక్తిగా ఎదుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)

ఇంటెలిజెన్స్ విధానం ఉండాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సాంకేతిక ప్రయోజనాలు కొన్ని దేశాలు, సంస్థలకే పరిమితం కాకుండా ప్రపంచంలోని అన్ని ప్రాంతాలకు చేరేలా భాగస్వామ్యం కల్పించడానికి, ఏఐ పరిశోధనలకు ప్రాధాన్యం ఇవ్వడానికి స్విట్జర్లాండ్ కృషి చేస్తుందన్నారు. 2027 జూన్‌లో జెనీవాలో స్విట్జర్లాండ్ నిర్వహించబోయే తదుపరి గ్లోబల్ ఏఐ సమిట్‌కు భారత్‌ను కీలక భాగస్వామిగా పరిగణిస్తున్నట్లు పార్మెలిన్ పేర్కొన్నారు. ఇక్కడ ఆమోదించిన 'న్యూఢిల్లీ డిక్లరేషన్ ఆన్ ఏఐ ఇంపాక్ట్' మార్గదర్శకాల ఆధారంగానే తాము కూడా ముందుకు సాగుతామని వెల్లడించారు. భారత్- స్విట్జర్లాండ్ ఆర్థిక సంబంధాల్లో ఇండియా- యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్ మధ్య జరిగిన (ట్రేడ్ అండ్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ అగ్రిమెంట్) కీలకంగా మారుతోంది. భారత్, స్విస్, నార్వే, ఐస్‌లాండ్, లిక్టెన్‌స్టెయిన్‌లతో కూడిన మధ్య కుదిరిన ఈ డీల్ 2025, అక్టోబర్ 1 నుంచే అమల్లోకి వచ్చింది. ఈ డీల్ మొదటి వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, దీని అమలు తీరుపై తాము చాలా సంతోషంగా ఉన్నామని పార్మెలిన్ వెల్లడించారు. ఈ ఒప్పందం అమల్లోకి వచ్చాక స్విస్ కంపెనీల నుంచి ఆసక్తి బాగా పెరిగిందన్నారు. రానున్న సంవత్సరాల్లో భారత్-స్విట్జర్లాండ్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత బలోపేతం చేయడంలో ఈ ఒప్పందం కీలకంగా మారనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక్కడ ఒకవైపు స్విస్‌కు వినూత్న సాంకేతికతలు, పెట్టుబడి సామర్థ్యం, అంతర్జాతీయ కంపెనీలు ఉండగా, భారత్‌కు భారీ మార్కెట్, అత్యంత నైపుణ్యం కలిగిన మానవ వనరులు, వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ ఉన్నాయని ఆయన వివరించారు. ఇలా రెండు వైపులా బలబలాలు ఇరు దేశాలకు మరింత ప్రయోజనం చేకూర్చే అవకాశాల్ని కల్పిస్తున్నాయని స్విస్ ప్రెసిడెంట్ చెప్పుకొచ్చారు. రవాణా, లాజిస్టిక్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫార్మాష్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో స్విస్ కంపెనీలు ఇప్పటికే భారీ ఎత్తున పెట్టుబడులు పెట్టాయని వెల్లడించారు. మరోవైపు భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని కొనియాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ మేరకు సోమవారం దిల్లీలో ప్రధానమంత్రి మోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేలా అవగాహన ఒప్పందాలు చేసుకున్నారు. రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు లక్ష్యంగా ప్రతిష్టాత్మక ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిది. ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికత నేడు మన పునాదికి బలమైన స్తంభాలుగా ఉన్నాయి. నేటి శిఖరాగ్ర సమావేశంతో మన భాగస్వామ్యానికి కొత్త వేగాన్ని, కొత్త శిఖరాలను అందించబోతున్నాం. ఇది పెట్టుబడి, ఆవిష్కరణ, ఉద్యోగాలు, పరస్పర శ్రేయస్సు కోసం రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక ప్రణాళిక. దీనితో రాబోయే 15 ఏళ్లలో భారతదేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి, 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సాధిస్తాం. స్విట్జర్లాండ్‌లో భారతదేశ ఎగుమతులకు మార్కెట్‌ను పెంచడానికి, రెండు దేశాల మధ్య పెట్టుబడులను మరింత సులభతరం చేయడానికి మేము అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. దీనివల్ల స్విట్జర్లాండ్‌కు భారతదేశ వ్యవసాయ, ఫార్మా, వస్త్ర, ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతి పెరుగుతుంది.

# డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ ఏర్పాటు చేయండి

**హైదారాబాద్,అక్టోబర్ 5 :** తెలంగాణ కీలక మౌలిక వసతుల ప్రాజెక్టులకు కేంద్రప్రభుత్వం సహకరించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి రాష్ట్ర ఆర్‌అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంతో పాటు హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించడం, రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం, ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేసేలా పలు కీలక ప్రాజెక్టులకు కేంద్రం సాయం అందించాలని ఆయన కోరారు. గుజరాత్‌లో స్టాట్యూ ఆఫ్ యూనిటీ ప్రాంగణంలో జరుగుతున్న 'చింతన్ శివిర్' --2026 కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి గడ్కరీతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎల్బీనగర్-హయత్‌నగర్ డబుల్ డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్ వెంటనే మంజూరు చేయాలని కేంద్రమంత్రి గడ్కరీకి కోమటిరెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్-65, 6ం2 లేన్ల విస్తరణ, ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర--దక్షిణ భాగాలు, హైదరా బాద్--అమరావతి ఎక్స్‌ప్రెస్‌వే అంశాలపై చర్చించా రు. హైదరాబాద్--శ్రీశైలం ఎన్‌హెచ్ -765పై ఎలివేటెడ్ కారిడార్ కోసం విజ్ఞప్తి చేసినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్ తూర్పు ప్రాంతంలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు సుమారు 6 కి.మి మేర డబుల్ డెక్కర్ విధానంలో ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఎన్‌హెచ్ -65లో ఎల్‌బీనగర్--మల్కాపూర్ సెక్షన్‌ను సర్వీస్ రోడ్లతో సహా ఆరు (6ం2) లేన్లుగా అభివృద్ధి చేసేందుకు రూ.545 కోట్లతో కేంద్రం అనుమతులు ఇచ్చిందని తెలిపారు. ఎక్కువగా నిర్మాణాలు ఉన్న ప్రాంతాల్లో ఆర్‌ఈ వాల్‌కు బదులుగా వయాడక్ట్ విధానంలో నిర్మాణం చేపట్టాలని ప్రజలు, ప్రజాప్రతినిధుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని నితిన్ గడ్కరీకి కోమటిరెడ్డి వివరించారు. మియాపూర్ --ఎల్బీనగర్ మెట్రో రైలు కారిడార్‌ను రెండో దశలో హయత్‌నగర్ వరకు పొడిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో, మెట్రోతో సమన్వయం ఉండేలా డబుల్‌డెక్కర్ ఎలివేటెడ్ కారిడార్‌కు 2026--27 వార్షిక ప్రణాళికలో చోటు కల్పించి మంజూరు చేయాలని గడ్కరీని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. తెలంగాణలో పర్యాటక, ఆధ్యాత్మిక ప్రాంతాలకు మెరుగైన కనెక్టివిటీ కల్పించేందుకు పర్వతమాల పథకం కింద రూ.1,230 కోట్ల అంచనా వ్యయంతో ఐదు రోప్‌వే ప్రాజెక్టులకు మంజూరు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, నల్గొండ హనుమాన్ హిల్, నాగార్జునసాగర్-నాగార్జునకొండ, పెద్దపల్లి జిల్లా మంథని రామగిరి కోట, నిజామాబాద్ కిల్లా రామాలయం ప్రాంతాల్లో ఈ రోప్‌వేలను ప్రతిపాదించి నట్లు తెలిపారు.తెలంగాణ-- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలిపే హైదరాబాద్--విజయవాడ--మచిలీపట్నం ఎన్‌హెచ్ - 65ను ఆరు(6ం2) లేన్లుగా విస్తరించే ప్రాజెక్టును వేగవంతం చేయాలని మంత్రి కోమటి రెడ్డి విజ్ఞప్తి చేశారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సీఆర్‌ఐఎఫ్ పథకం కింద తెలంగాణ రాష్ట్రంలో 33 రహదారి అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. మొత్తం 511.68 కి.మి. పొడవుతో చేపట్టనున్న ఈ పనులకు రూ.1,227.75 కోట్ల



అంచనా వ్యయం అవుతుందని తెలిపారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతిపాదించిన ఈ పనులు రాష్ట్రవ్యాప్తంగా సమతుల్య ప్రాంతీయ అభివృద్ధికి ఎంతో కీలకమని, వీటిని పరిశీలించి 2026--27 సీఆర్.ఐఎఫ్ పథకం కింద మంజూరు చేయాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డులోని ఉత్తర భాగానికి ఆర్థిక, కేంద్ర మంత్రివర్గ ఆమోదం త్వరగా ఇవ్వాలని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు. సంగారెడ్డి-నర్సాపూర్--తూప్రాన్-గజ్వేల్-జగదేవ్‌పూర్-భువనగిరి--చౌటుప్పల్ మార్గంలో 161.518 కి.మీ. మేర నిర్మించనున్న ట్రిబుల్ ఆర్ ఉత్తర భాగానికి భూసేకరణ వ్యయంలో 50 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఇప్పటికే 90 శాతానికి పైగా భూములకు అవార్డులు ఆమోదమయ్యాయని, ఎన్.హెచ్.ఏఐ టెండర్లు కూడా ఆహ్వానించినందున వీలైనంత త్వరగా ఆర్థిక, కేబినెట్ ఆమోదాలు ఇవ్వాలని కోరారు.

# మహిళలపై నేరాలను అరికట్టండి

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేసింది. నేరం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, నేరాలు జరగకుండా నివారించడమే అత్యంత ముఖ్యమని ఢిల్లీ పోలీసులకు హితవు పలికింది. ఇటీవల ఢిల్లీ-జాతీయ రాజధాని ప్రాంతం (ఎన్‌సీఆర్)లో వరుసగా చోటుచేసుకున్న అత్యాచార ఘటనలపై సుమోటోగా విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా పోలీసుల పనితీరుపై పలు సూచనలు చేసింది. విచారణ సందర్భంగా జస్టిస్ పార్థీవాలా మాట్లాడుతూ.. "మహిళలపై దాడులకు పాల్పడాలనుకునే దుండగులకు తాము పట్టుబడితే తీవ్రమైన పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం ఉండాలి. అలాంటి వాతావరణాన్ని మీరు కల్పించాలి" అని పోలీసులను ఆదేశించారు. నేరాలను అరికట్టేందుకు నివారణ చర్యలను మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా న్యాయస్థానం నొక్కి చెప్పింది. ఢిల్లీలో మహిళల భద్రతకు సంబంధించి పలు నిర్దిష్ట ఆదేశాలను ధర్మాసనం జారీ చేసింది. సమస్యాత్మక ప్రాంతాల్లో బీట్ పెట్రోలింగ్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని, వెలుతురు సరిగా లేని ప్రదేశాలను గుర్తించి వెంటనే లైటింగ్ సౌకర్యం మెరుగుపరచాలని సూచించింది. అలాగే, నిఘా వ్యవస్థలను పటిష్ఠం చేయాలని తెలిపింది. దుండగులు, పోకిరీలు ఎక్కువగా గుమికూడే అక్రమ తినుబండారాల కేంద్రాలు, మద్యం దుకాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ముఖ్యంగా విద్యాసంస్థల సమీపంలో అమ్మాయిలను వేధించే వారిపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేసింది. దేశ రాజధాని పరిధిలో మైనర్లపై జరిగిన లైంగిక దాడులతో సహా వరుస అత్యాచార ఘటనల నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును సుమోటోగా విచారణకు స్వీకరించింది. గతంలో కూడా కోర్టు మహిళల భద్రతపై ఆడిట్ నిర్వహించాలని, ఇతర తాత్కాలిక చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. తాజా విచారణలో తీసుకున్న చర్యలపై పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని ఢిల్లీ పోలీసులను ధర్మాసనం ఆదేశించింది.

# ఓటుకు నోటు కేసులో కీలక మలుపు..

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికల సందర్భంగా ఈ ఉదంతం వెలుగులోకి వచ్చింది. టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేసేందుకు అప్పటి టీడీపీ ఎమ్మెల్యే రేవంత్ రెడ్డి (ప్రస్తుత తెలంగాణ ముఖ్యమంత్రి) రూ. 50 లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంలో తెలంగాణ ఏసీబీ కేసు నమోదు చేసి రేవంత్ రెడ్డి సహా ముగ్గురిని అరెస్ట్ చేయడంతో పాటు నగదును స్వాధీనం చేసుకుంది. ఈ కేసులో ఆడియో, వీడియో రికార్డింగులను కీలక ఆధారాలుగా పేర్కొన్నారు. తనపై నమోదైన ఎఫ్‌ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ రేవంత్ రెడ్డి ఇప్పటికే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగుతున్న తరుణంలో స్టీఫెన్‌సన్ ఇంప్లీడ్ పిటిషన్ దాఖలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. తాజా పరిణామాలతో తెలుగు రాష్ట్రాల రాజకీయ, న్యాయ వర్గాల్లో ఈ కేసు మరోసారి చర్చనీయాంశంగా మారింది. తదుపరి విచారణలో ధర్మాసనం ఎలాంటి నిర్ణయం తీసుకోనుందోనన్న ఉత్కంఠ నెలకొంది.

# రేవంత్ సర్కార్ కుట్రలు



**హైదారాబాద్,అక్టోబర్ 5 :** రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో భూములు దోచుకోవడం అయిపోయింది. ఇక భూముల లోపల ఉన్న సంపద దోచుకొని, వారసత్వ కట్టడాలను కూల్చడానికి రేవంత్ సర్కార్ కుట్రలు పన్నుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ మేరకు ఎక్స్ లో ఆరోపించారు. రామప్ప దేవాలయానికి అతి సమీపంలో ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమవడం దారుణమని అన్నారు. మీటర్ల కొద్ది లోతులో తవ్వకాలు, బ్లాస్టింగ్స్ చేయడం వల్ల తెలంగాణ శిల్పకళకు ప్రతిరూపం, యునెస్కో ద్వారా ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప దేవాల యానికి, రామప్ప చెరువుకు తీవ్ర ముప్పు వాటిల్లనుందని ఆందోళన వ్యక్తం చేశారు. వారసత్వ సంపదను ధ్వంసం చేసే కుట్రలను బీఆర్ఎస్ వ్యతిరేకిస్తుందని వెల్లడించారు. ప్రఖ్యాత రామప్ప దేవాలయానికి హాని చేసే ఓపెన్ కాస్ట్ బొగ్గు గని ప్రతిపాదనను వెంటనే వెనక్కి తీసుకోకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# ఫారమ్-6 మార్పులకు అనుమతి ఇవ్వలేదు

**న్యూఢిల్లీ,అక్టోబర్ 5 :** కొత్త ఓటరుగా నమోదు చేసుకునేందుకు ఉపయోగించే ఫారమ్-6లో చేసిన మార్పులపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సవరించిన ఫారమ్-6కు తాము అనుమతి ఇవ్వలేదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ స్పష్టం చేశారు. ఈ వ్యవహారాన్ని పూర్తిగా పరిశీలిస్తామని చెప్పారు. ఫారమ్-6లో అసలు మార్పు జరిగిందా జరిగితే ఎవరు చేశారు అనే విషయాలను తేల్చాల్సి ఉందని కోర్టు తెలిపింది. దీనికి సంబంధించిన రికార్డులు తమ ముందుకు వచ్చిన తర్వాతే అంశాన్ని లోతుగా పరిశీలిస్తామని సీజేఐ చెప్పారు. "సవరించిన ఫారమ్-6ను మేం ఆమోదించలేదు. ఇది స్పష్టం" అని జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. అయితే ఫారమ్-6ను సవరించలేదని ఎన్నికల సంఘం చెబుతోంది. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ (సర్) కోసం కొత్త ఓటర్లకు అదనపు డిక్లరేషన్ మాత్రమే జత చేశామని వివరిస్తోంది. ఈ అదనపు ప్రకటనను జులైలో చేర్చారు. ఇందులో తల్లిదండ్రులు లేదా తాత, అమ్మమ్మల పాత ఓటరు జాబితా వివరాలను అనుసంధానించాల్సి ఉంటుంది. ఫారమ్-6 రిజిస్ట్రేషన్ ఆఫ్ ఎలక్టర్స్ రూల్స్-1960లో భాగం. ఈ నిబంధనల్లో మార్పులు చేయాలంటే అధికారికంగా సవరణ చేయాల్సి ఉంటుంది. సెప్టెంబరు 29న తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాకేత్ గోఖలే ఈ అంశాన్ని లేవనెత్తారు. ఫారమ్-6 మార్పులకు సంబంధించి ఎన్నికల సంఘం నుంచి ఎలాంటి ప్రతిపాదన తమ వద్ద లేదని న్యాయశాఖ ఆర్టీఐ సమాధానంలో చెప్పినట్లు ఆయన తెలిపారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఒంటరిగానే నిర్ణయాలు తీసుకున్నారా అనే అంశంపైనా సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఈ వ్యవహారంపై కేంద్ర ప్రభుత్వానికి, భారత ఎన్నికల సంఘానికి (ఈసీఐ) నోటీసులు జారీ చేసింది. వారం రోజుల్లోగా తమ స్పందన తెలియజేయాలని ఆదేశించింది.

# వైద్య శాస్త్రంలో ముగ్గురికి నోబెల్..

(మొదటి పేజీ తరువాయి)

ఈ ప్రతిష్టాత్మక పురస్కారం వరించింది. 'లైట్-గేటెడ్ అయాన్ ఛానల్స్', 'ఆప్టోజెనెటిక్స్' అంశాలపై సమగ్ర పరిశోధనలు నిర్వహించిన ఈ శాస్త్రవేత్తలు జర్మనీ, అమెరికాల్లోని ప్రముఖ విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్నారు. 'మెదడులోని రహస్యాలను ఛేదించడానికి ఈ విధానాన్ని ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిశోధనాశాలల్లో వినియోగిస్తున్నారు" అని శాస్త్రవేత్తల కృషిని 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా నోబెల్ కమిటీ కొనియాడింది. నోబెల్ కమిటీ వెల్లడించిన వివరాల ప్రకారం... డీసెరోత్ కాలిఫోర్నియాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంలో, హెగెమాన్ బెర్లిన్‌లోని హంబోల్ట్ విశ్వవిద్యాలయంలో, నాజెల్ జర్మనీలోని వుర్జ్‌బర్గ్ విశ్వవిద్యాలయంలో సేవలందిస్తున్నారు. విజేతలు ముగ్గురితోనూ సోమవారం ఫోన్‌లో మాట్లాడినట్లు వైద్య విభాగం నోబెల్ కమిటీ కార్యదర్శి థామస్ పెర్ల్‌మాన్ తెలిపారు. స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్‌లో ఈ బహుమతిని ప్రకటించడంతో నోబెల్ వారోత్సవాలు ప్రారంభమయ్యాయి. నోబెల్ బహుమతి కింద 12 మిలియన్ స్వీడిష్ క్రోనార్లు (సుమారు 1.2 మిలియన్ డాలర్లు) అందజేయనున్నారు. ఈ మొత్తాన్ని ముగ్గురికి మూడు సమాన భాగాలుగా పంపిణీ చేయనున్నారు.గతేడాది వైద్య శాస్త్రంలో రోగనిరోధక వ్యవస్థ పై పరిశోధనలు చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలకు నోబెల్ అవార్డు దక్కిన సంగతి తెలిసిందే. మంగళవారం భౌతిక శాస్త్రం, బుధవారం రసాయన శాస్త్రం, గురువారం సాహిత్య విభాగంలో నోబెల్ విజేతల పేర్లను ప్రకటిస్తారు. శుక్రవారం శాంతి బహుమతిని ప్రకటించిన అనంతరం, అక్టోబర్ 12న అర్థశాస్త్రంలో నోబెల్ స్మారక బహుమతిని ప్రకటిస్తారు. స్టాక్‌హోమ్‌లోని కరోలిన్‌స్కా ఇన్‌స్టిట్యూట్, రాయల్ స్వీడిష్ అకాడమీ, నార్వేజియన్ కమిటీలు నోబెల్ బహుమతలను అందజేస్తాయి. ఏటా అక్టోబరు మొదటి వారంలో విజేతలను ప్రకటించి, డిసెంబరు 10 ఆల్ఫ్రెడ్ నోబెల్ వర్ధంతి రోజున బహుమతులను ప్రధానం చేస్తారు.

# అర్హుల ఓటు చేజారనివ్వం

**న్యూఢిల్లీ,అక్టోబర్ 5 :**తెలంగాణలో అర్హులైన ఏ ఒక్కరి ఓటునూ చేజారనివ్వ బోమని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఓట్లు గల్లంతైన బాధితులను ఏకం చేసి ఓటర్ల హక్కుల పరిరక్షణకు ఉద్యమం చేపడతామని తెలిపారు. రాబోయే రెండు నెలల పాటు రాష్ట్రవ్యాప్తంగా ఓటు పరిరక్షణ ఉద్యమాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు.స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియలో అవకతవకలు, ఓట్ల తొలగింపుపై సోమవారం ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ అగ్రనేతల సమావేశం నిర్వహించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించినట్లు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. గ్రామస్థాయి నుంచి పీసీసీ స్థాయి వరకు ధర్నాలు, ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయిం చినట్లు చెప్పారు.ప్రజా సంఘాలు, ఎన్జీవోలు, కుల సంఘాలకు పీసీసీ తరఫున లేఖలు రాసి ఓటర్ల హక్కుల పరిరక్షణకు సహకరించాలని కోరనున్నట్లు తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అవకతవ కలకు కేంద్ర ఎన్నికల సంఘమే బాధ్యత వహించాలని ఆరోపిస్తూ, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణలో ఎస్ఐఆర్ పేరుతో దాదాపు 92 లక్షల ఓట్లు తొలగించారని మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు ఉండేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తామని తెలిపారు. అక్టోబర్ 6, 7 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయి నిరసన ర్యాలీలు, 8న 'చలో రాజ్‌భవన్' కార్యక్రమం నిర్వహించను న్నట్లువెల్లడించారు. ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు కాంగ్రెస్ పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.

# సింగరేణి కార్మికులకు దసరా, దీపావళి బోనస్

(మొదటి పేజీ తరువాయి)

కాదని, తెలంగాణకు కొంగు బంగారంగా, లక్షలాది కుటుంబాలకు జీవనాధారంగా ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. దేశాభివృద్ధితో పాటు తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి కీలక భాగస్వామిగా కొనసాగుతోందని పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, సంస్థ భవిష్యత్తు కోసం యాజమాన్యం, కార్మికులు మరింత సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ప్రస్తుత అవసరాలు, భవిష్యత్తు దృష్ట్యా బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచేందుకు సింగరేణి ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన రూ.60 వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కిషన్‌రెడ్డి కోరారు. సింగరేణి కార్మికులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు దసరా, దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

# సింగరేణి కార్మికుల సమస్యలు రెండు నెలల్లో పరిష్కరించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న అలియాస్ సమస్యలను పరిష్కరించడంతో పాటు ఖాళీగా ఉన్న జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. విజిలెన్స్ కారణంగా పెండింగ్‌లో ఉన్న ఆధారిత ఉద్యోగాల కేసులను పరిష్కరించాలని, ప్రతి కార్మికుడికి సొంత ఇంటి పథకం కింద రెండు గుంటల స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు.సింగరేణికి కొత్త బొగ్గు బ్లాకులు కేటాయించాలని, కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు కల్పించాలని, హైపవర్ కమిటీ సిఫార్సుల మేరకు కాంట్రాక్టు కార్మికులకు వేతనాలు చెల్లించాలని కవిత కోరారు. సింగరేణికి ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె కోరారు.

# ప్రజావాణిలో హౌసింగ్ సమస్యలపై నాలుగు దరఖాస్తులు



చర్చ :- అశ్వారావుపేట. అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి వివిధ సమస్యలపై దరఖాస్తులు అందాయి. ముఖ్యంగా హౌసింగ్ (ఇందిరమ్మ ఇళ్లు)కు సంబంధించిన సమస్యలపై మొత్తం నాలుగు దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, అర్హత తదితర అంశాలకు సంబంధించి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు ప్రజలు ప్రజావాణిలో దరఖాస్తులు సమర్పించారు.ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల ప్రకారం అర్హతలను నిర్ధారించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చే అవకాశం ఉందని, అందిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు పేర్కొన్నారు.

# హుస్నాబాద్ లో ఘనంగా "కాక' 97వ జయంతి వేడుకలు



చర్చ:- హుస్నాబాద్: పట్టణంలో సోమవారం రోజు ఘనంగా, "కాక" జయంతి వేడుకలు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన మాజీ కేంద్రమంత్రి సిడబ్ల్యుసి,సభ్యులు తెలంగాణ ఉద్యమకారులు దివంగత "కాక" వెంకటస్వామి సేవలను కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు ఆయన 97వ జయంతి సందర్భంగా హుస్నాబాద్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించి "కాకా "చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు వడ్డేపల్లి రమణ మాట్లాడుతూ. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి "కాకా" వెంకటస్వామి. విశేష కృషి చేశారని గుర్తు చేశారు. పెద్దపెల్లి ఎంపీగా పలుమార్లు గెలిచిన ఆయన కేంద్రంలో జౌళి, కార్మిక శాఖల మంత్రిగా పనిచేశారని తెలిపారు. చేనేత బీడీ కార్మికుల సంక్షేమంతో పాటు తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిలోను ఆయన పాత్ర మరువలేనిదని అన్నారు. మాజీ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ. హుస్నాబాదులో వీవర్స్ కాలనీ బీడీ కార్మికుల కాలనీ ఏర్పాటుకు కాకా వెంకటస్వామి కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని భావితరాలకు ఆయన సేవలు తెలిసేలా పాఠ్య పుస్తకాల్లో ఆయన చరిత్రను చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మి. కౌన్సిలర్లు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ కల్పించాలి



చర్చ:- హుస్నాబాద్: న్యాయవాదు లపై దాడులకు నిరసనగా న్యాయవాదులకు రక్షణ కల్పించాలి. న్యాయవాదులపై దాడులకు నిరసనగా సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ఎదుట సోమవారం న్యాయవాదులు ఆందోళన చేపట్టారు. చేర్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో న్యాయవాదులపై జరిగిన దాడులను తీవ్రంగా ఖండిస్తూ నినాదాలు చేశారు. దాడులకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ కోసం ప్రభుత్వం మరిన్ని భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లో ఉన్నప్పటికీ న్యాయవాదులపై దాడులు కొనసాగడం ఆందోళన కరమన్నారు అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని. సీనియర్ న్యాయవాదులకు గన్మెన్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో హుస్నాబాద్ బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ భాకమ్ సంపత్, మాజీ ఏజీపీ కన్నోజ్ రామకృష్ణ సీనియర్ న్యాయవాదులు కొమ్ముల రమేష్ బోయిన్ నరేష్ కుంకుట శ్రీనివాస్ దీకొండ ప్రవీణ్ కుమార్ బానోత్ శ్రీనివాస్ నాయక్, ప్రదీప్ సంపత్ జేరిపోతుల కిరణ్ శ్రీశైలం ప్రవీణ్ జగత్ పాల్ విశ్వతేజ రాజలక్ష్మి సువర్ణ ప్రియా విజ్జగిరి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకోవాలి

**బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు.**





చర్చ :- అశ్వారావుపేట.రానున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు కోరారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు సూచనలతో మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అశ్వారావుపేట మండలంలోని వివిధ గ్రామాల్లో స్థానిక నాయకులను కలిసి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన పట్టభద్రులను ఓటర్లుగా నమోదు చేయించే కార్యక్రమాన్ని ముమ్మరం చేసినట్లు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ నాటికి డిగ్రీ లేదా డిప్లొమా పూర్తి చేసిన అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకునేలా పార్టీ శ్రేణులు అవగాహన కల్పిస్తున్నాయని తెలిపారు.ఓటరు నమోదు కోసం ఆధార్ కార్డు, గుర్తింపు కార్డు, డిగ్రీ మెమో తదితర అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. అర్హులైన గ్రాడ్యుయేట్లతో దరఖాస్తులు పూర్తి చేయించి, అవసరమైన పత్రాలను సేకరించి ఆన్‌లైన్‌లో నమోదు ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలోని పేరాయిగూడెంలో ఏలేటి పార్వతి నివాసంలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు పట్టభద్రుల దరఖాస్తులను స్వీకరించి ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ జూపల్లి రమణారావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సంక ప్రసాద్, మాజీ జిల్లా అధికార ప్రతినిధి యూఎస్ ప్రకాష్‌రావు, ఉట్లపల్లి మాజీ సర్పంచ్ సాధు జ్యోత్స్నాభాయ్, ఏలేటి పార్వతి, నారాయణ, చిప్పనపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు

# గండుగులపల్లిలో మంత్రి తుమ్మలను కలిసిన పలువురు ప్రముఖులు

**సమస్యల పరిష్కారానికి వినతిపత్రాల సమర్పణ.**



చర్చ :- అశ్వారావుపేట.దమ్మపేట మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, తుమ్మల అభిమానులు, ప్రజా ప్రతినిధులు సోమవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు గండుగులపల్లికి చేరుకుని తమ సమస్యల పరిష్కారం కోరుతూ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతిపత్రాలు సమర్పించారు. గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలతో పాటు అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, ఇతర స్థానిక అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.వినతిపత్రాలను స్వీకరించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.
స్థానిక శాసనసభ్యుల సహకారంతో ప్రజలకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి వచ్చిన వినతులను సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.
మంత్రి తుమ్మలను కలిసిన వారిలో అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాలకు చెందిన పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, తుమ్మల అభిమానులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# పాములేరు వంతెన వద్ద డైవర్షన్ రహదారి పనులకు శ్రీకారం





చర్చ:- ములకలపల్లి.కొన్ని రోజుల క్రితం కురిసిన తుఫాను కారణంగా ములకలపల్లి మండల కేంద్రానికి సమీపంలోని రాజుపేట పాములేరు వంతెన మధ్యభాగం కూలిపోవడంతో ప్రజలు ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కారణంగా బ్రిడ్జీ వద్ద తాత్కాలిక డైవర్షన్ రహదారి నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సోమవారం కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు.గతంలో తుఫాన్ కారణంగా పాములేరు వంతెన దెబ్బతినడంతో ఈ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం ప్రత్యామ్నాయ మార్గం ద్వారా వాహనాల రాకపోకలు కొనసాగు తున్నప్పటికీ, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే గుర్తించారు. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో వంతెన సమీపంలోనే డైవర్షన్ రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి పనులకు మంజూరు చేయించారు.ఈ నేపథ్యంలో డైవర్షన్ రహదారి నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారు. రహదారి నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో రాకపోకలు మరింత సులభతరం కావడంతో పాటు వాహనదారులకు ఇబ్బందులు తగ్గనున్నాయి. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జహీర్, బత్తుల అంజి, తాండ్ర ప్రభాకర్‌రావు, పేటేటి నరసింహారావు, కారంసుధీర్,తహసీల్దార్ స్వాతిబిందు,ఎంపీడీవో సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెమెరాతో కలల చిత్రాలు.. అవార్డులతో నవీన్ ఖ్యాతి!






చర్చ:నేలకొండపల్లి అక్టోబర్ 05: ఒక్క ఫొటో ఒక జ్ఞాపకాన్ని జీవితాంతం పదిలంగా ఉంచుతుంది. ఆ జ్ఞాపకానికి కళను జోడించి.. ప్రతి క్షణాన్ని అందమైన చిత్రంగా మలుస్తున్నాడు నేలకొండపల్లి మండలం ఆచార్లగూడెం గ్రామానికి చెందిన ప్రముఖ వెడ్డింగ్ ఫొటోగ్రాఫర్ అమరబోయిన నవీన్. ఫొటోగ్రఫీపై ఉన్న ఆసక్తిని వృత్తిగా మలచుకుని, వెడ్డింగ్ ఫొటోగ్రఫీలో తనకంటూ ప్రత్యేక శైలిని ఏర్పరుచుకున్న నవీన్.. వరుస అవార్డులతో తన ప్రతిభకు జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకుంటున్నారు.
తాజాగా హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్ హాల్‌లో ఈ నెల 2, 3, 4 తేదీల్లో నిర్వహించిన ఫొటో ట్రేడ్ షోలో నవీన్ ప్రతిభకు మరోసారి గుర్తింపు లభించింది. సిగ్మా ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా, ట్రేడ్ షో నిర్వాహకులు సంయుక్తంగా నిర్వహించిన జాతీయ స్థాయి వెడ్డింగ్ ఫొటోగ్రఫీ పోటీల్లో 'ఉత్తమ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ అవార్డు'తో పాటు 'భారత్ కళా పురస్కార్–2026'కు నవీన్ ఎంపికయ్యారు. ఈ పురస్కారాలను నిర్వాహకులు, ఫొటోగ్రఫీ రంగానికి చెందిన ప్రముఖుల చేతుల మీదుగా ఆయన అందుకున్నారు.

ప్రతిభకు ప్రత్యేక గుర్తింపు

వెడ్డింగ్ ఫొటోగ్రఫీని కేవలం ఫొటోలు తీయడంగా కాకుండా.. వివాహ వేడుకలోని భావోద్వేగాలు, ఆనందం, అనుబంధాలను సహజంగా కెమెరాలో బంధించడమే లక్ష్యంగా నవీన్ పనిచేస్తున్నారు. ఈ క్రమంలో తనదైన ప్రత్యేక శైలిని అభివృద్ధి చేసుకుని ఫొటోగ్రఫీ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఆయన ప్రతిభకు ఇప్పటికే పలువురు ప్రశంసలు అందించగా.. తాజాగా ఒకేసారి రెండు ప్రతిష్ఠాత్మక గుర్తింపులు రావడం విశేషంగా నిలిచింది.

'ఈ అవార్డులు మరింత బాధ్యత పెంచాయి'

ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. తన ప్రతిభను గుర్తించి ఉత్తమ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ అవార్డు, భారత్ కళా పురస్కార్–2026కు ఎంపిక చేయడం ఎంతో ప్రత్యేకంగా భావిస్తున్నానని తెలిపారు. ఈ గుర్తింపును అందించిన నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తన ఫొటోగ్రఫీ ప్రయాణంలో ప్రోత్సహిస్తున్న కుటుంబ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, కస్టమర్లకు ధన్యవాదాలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో సిగ్మా ఫొటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా చైర్మన్ ఎం.సి. శేఖర్, ట్రేడ్ షో నిర్వాహకులు ఎడిట్ పాయింట్ రమేష్, ఫొటోటెక్ అధినేత అభిమన్యురెడ్డి తదితరులతో పాటు దేశవ్యాప్తంగా వేలాది మంది ఫొటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఆచార్లగూడెం నుంచి మొదలైన ఫొటోగ్రఫీ ప్రయాణం.. జాతీయ స్థాయి అవార్డుల వేదిక వరకు చేరడం ద్వారా అమరబోయిన నవీన్ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషే బలం

**100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఘన సన్మానం.**









చర్చ :- అశ్వారావుపేట.విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషి, అంకితభావమే ప్రధాన బలమని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను సోమవారం గండుగులపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధించడంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, ఉన్నత లక్ష్యాలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమిస్తున్న ఉపాధ్యాయుల సేవలను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు సైతం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని, ఇందుకు ఉపాధ్యాయుల కృషి ప్రధాన కారణమని అన్నారు.
అశ్వారావుపేట నియోజకవర్గంలో విద్యకు, విద్యార్థుల భవిష్యత్తుకు మరింత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పాఠశాలల్లో అవసరమైన మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యా ప్రమాణాల పెంపునకు తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు.గత విద్యా సంవత్సరంలో పదో తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించిన పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఎమ్మెల్యే అభినందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో దమ్మపేట ఎంఈఓ జగపతిరావు, ములకలపల్లి ఎంఈఓ సత్యనారాయణ, అశ్వారావుపేట ఎంఈఓ ప్రసాద్‌రావు, చంద్రుగొండ ఎంఈఓ సూరయ్య, మాజీ ఎంఈఓ కీసరి లక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కేశప్పగూడెంలో ఘనంగా పోషకాహార వారోత్సవాలు

**గర్భిణీలు, బాలింతలు పోషకాహారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి.**
**తక్కువ ఖర్చుతో అధిక పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని సూచన.**





**చర్చ :- అశ్వారావుపేట**అశ్వారావుపేట ప్రాజెక్టు పరిధిలోని జమ్మిగూడెం సెక్టార్‌లో గల కేశప్పగూడెం గ్రామంలో సోమవారం పోషకాహార వారోత్సవాల కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, తల్లులు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బంది మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యతను వివరించారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి అవసరమైన పోషకాలు సమృద్ధిగా లభించే ఆహారాన్ని ప్రతిరోజూ తీసుకోవడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు తమ ఆరోగ్యంతో పాటు శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందించే ఆరోగ్యకరమైన భోజనాన్ని తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. తక్కువ ఖర్చుతోనే పప్పులు, ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు, గుడ్లు తదితర పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను తీసుకోవచ్చని వివరించారు. గర్భధారణ సమయంలో తగిన పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి ఆరోగ్యంగా ఉండటంతో పాటు శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. అలాగే చిన్నారులకు చిన్న వయస్సు నుంచే సమతుల్య ఆహారపు అలవాట్లు పెంపొందించాలని, పిల్లల ఎదుగుదల, బరువు, ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలని సూచించారు. కుటుంబాల్లో పోషకాహారంపై అవగాహన పెంచడమే పోషకాహార వారోత్సవాల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.

గర్భిణీలకు శ్రీమంతాలు

పోషకాహార వారోత్సవాల్లో భాగంగా గ్రామంలోని పలువురు గర్భిణీలకు అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో శ్రీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సూచనలను పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సతీష్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాము, అంగన్‌వాడీ టీచర్ టి.లక్ష్మికుమారి, నర్సమ్మ, వెంకాయమ్మ, సుధ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

## మున్సిపల్ ట్రాక్టర్ ను,ఢీ కొట్టి ఇద్దరి యువకుల మృతి





**చర్చ:- హుస్నాబాద్ :** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో గుర రోడ్డు ప్రమాదం జరిగింది. హనుమకొండ రోడ్ లోని ఓ షాపింగ్ మాల్ సమీపాన చెత్త సేకరణ కోసం నిలిచి ఉన్న మున్సిపల్ ట్రాక్టర్ ను వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులలో ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతి చెందగా మరో వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. మృతులను హుస్నాబాద్ కు చెందిన శ్రీకాంత్ నరసింహులుగా గుర్తించారు. గాయపడిన మరో వ్యక్తి శ్రీనివాసును చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సమాచారం తెలుసుకున్న. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## గ్రామీణ పేదలకు వెంటనే ఉపాధి పనులు కల్పించాలి





**ఉపాధి హామీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి: జాజిరి శ్రీనివాస్**

**సత్తుపల్లి ఆర్సి/ అక్టోబర్ 5/ నేటి చర్చ**గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పనులు తగ్గిపోవడంతో కూలీలకు పనులు దొరకక పేద కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామంలో వెంటనే పనులు ప్రారంభించి కూలీలకు ఉపాధి కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో రామనగరం గ్రామంలో జనరల్ బాడీ సమావేశం కస్తూరి మాధవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం ప్రకారం పని కోరిన ప్రతి కుటుంబానికి 150 రోజుల పని కల్పించాల్సి ఉన్నప్పటికీ, అనేక గ్రామాల్లో పనులు సక్రమంగా కల్పించకపోవడంతో కూలీలు అప్పులు చేసి జీవనం సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.
ప్రభుత్వం వెంటనే గ్రామ సభలు నిర్వహించి పని అవసరం ఉన్న కూలీల నుంచి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. చెరువుల పూడికతీత, కాలువల శుభ్రత, జంగిల్ కటింగ్, గ్రామీణ రహదారుల అభివృద్ధి, నీటి సంరక్షణ వంటి పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కూలీలకు సకాలంలో వేతనాలు చెల్లించడంతోపాటు పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త జాబ్ కార్డులు మంజూరు చేయాలని కోరారు.
గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేయాలని జాజిరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు పిల్లి నాగమణి, మండల కమిటీ సభ్యులు ఐనంపూడి సనందరావు, పోనుపోకు సామ్రాజ్యం, దండు లక్ష్మి, పలగాని కృష్ణవేణి, తోట రాంబాబు, యాగంటి సత్యనారాయణ, జంగం మరియమ్మ, వడ్లాని స్వప్న, కేశపోగు కరుణ, నంబూరి సీత తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి రి సర్వే ను పరిశీలించిన కలెక్టర్ హైమావతి



**చర్చ:- అక్కన్నపేట:** సోమవారం రోజు అక్కన్నపేట మండలం కేశవాపూర్. గ్రామంలో భూభారతి రీ సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ కి హైమావతి. క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలకు స్వాస్థ పరిష్కారం అందించడం కోసం భూభారతి రీ సర్వే చేపట్టిందని తెలిపారు. ముందుగా రెవెన్యూ సర్వే అధికారులు గ్రామ సరిహద్దులను సర్వే చేసిన అనంతరం ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటి చుట్టూ హద్దులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భూ రీ సర్వే ప్రక్రియను పారదర్శకంగా కచ్చితత్వంతో ఎలాంటి పొరపాట్లు జరగకుండా నిర్వహించాలని అధికారులకు సూచించారు రీసర్వే సమయంలో భూమి విస్తీర్ణం సరిహద్దులు సర్వే నంబర్లు పట్టా వివరాలు సంబంధిత రికార్డులతో సరిచూచి నమోదు చేయాలన్నారు సర్వేలోని ప్రతి ఒక్క అంశాన్ని రెవెన్యూ రికార్డులో పొందపరచాలని తహసీల్దారును ఆదేశించారు. రీసర్వే నువ్వు వేగంగా అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు 6,7 లక్షలతో రోవర్స్ అధునాతన యంత్రాలను కొనుగోలు చేస్తున్నట్లు తద్వారా సర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి అవుతుందని తెలిపారు. రీ సర్వే ప్రక్రియను రైతులతో కలిసి మాట్లాడారు మీ సర్వే ద్వారా శాశ్వత పరిష్కారం కలుస్తుందని అధికారులకు అన్ని విధాలుగా భూ హక్కుదారులు సహకరిస్తామని తెలిపారు కలెక్టర్ హైమావతి వెంట ఆర్డీఓ రామ్మూర్తి. తాసిల్దార్ సర్వే అధికారులు గ్రామ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్.. అక్టోబర్ 29న బీఆర్ఎస్వీ నిరసన



**హైదరాబాద్ :** తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 12 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగబాలు డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి ప్రకటించిన 1000 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ నిరసన ర్యాలీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుంగ బాలు మాట్లాడుతూ.. బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో అక్టోబర్ 29న నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో ఉన్న అన్ని విశ్వవిద్యాలయాల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, నిరుద్యోగ భృతి అందిస్తామని, ఖాళీగా ఉన్న అన్ని ప్రభుత్వ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేస్తామని చెప్పిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని గుర్తు చేశారు. ఉద్యోగ నియామకాల్లో తీవ్ర జాప్యం.. గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, డీఎస్సీ, పోలీస్, వైద్యారోగ్య శాఖ తదితర నియామకాలను వేగవంతం చేస్తామని ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలు కాలేదని తుంగ బాలు ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో తీవ్ర జాప్యం, పరీక్షల నిర్వహణలో స్పష్టత లేకపోవడం, తరచూ షెడ్యూళ్లలో మార్పులు, ఖాళీల భర్తీలో నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది నిరుద్యోగ యువత భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్నారని పేర్కొన్నారు. ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వం నిరాశకు గురిచేస్తోందని తుంగ బాలు విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు కొంపల్లి నరేష్, చాప భాస్కర్, కొమ్మనబోయిన సైదులు యాదవ్, అద్వైత్, వల్లమల్ల సూర్యప్రకాష్, కొండ గణేష్, ప్రసన్న కుమార్, సురేష్, రవికిరణ్, నిరంజన్, ప్రభాకర్, నితీష్ కుమార్, మహేష్, పరశురాం, సాయి కిరణ్, శాంతి కుమార్, రమేష్, శివ ప్రసాద్, కరుణాకర్, ముకేశ్, వినయ్, సాయి, నవీన్, మహేష్, సాయి చరణ్, శౌర్య మనోజ్, మహేందర్, మహిపాల్, కుమార్, శ్రీశైలం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన బాలికలకు ఫోన్ చేసి లైంగికంగా వేధించిన దుండగులు.. ఇద్దరి ఆత్మహత్యాయత్నం





**వరంగల్ జిల్లా :** వరంగల్ జిల్లా ఖానాపూర్‌లో దారుణం చోటు చేసుకుంది. ఇద్దరు గిరిజన బాలికలకు దుండగులు ఫోన్ చేసి లైంగిక వేధింపులకు గురి చేశారు. పోకిరీల వేధింపులు తాళలేక ఇద్దరు బాలికలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే వారిని మెరుగైన చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## 35 మంది జూనియర్ లెక్చరర్లను తొలగించిన ఇంటర్మీడియట్ విద్యాశాఖ




**రంగారెడ్డి :**ఇంటర్మీడియట్ విద్యాశాఖ సంచలన నిర్ణయం తీసుకుంది. 35 మంది జూని యర్ లెక్చరర్లను (జీూ) ఉద్యోగాలను నుంచి తొలగిస్తూ ఆదేశాలు జారీ చేసి ంది. వీరు నకిలీ పీజీ సర్టిఫికెట్లతో లెక్చ రర్ ఉద్యోగాలు పొందారని, వీరికి ఇచ్చి న షోకాజ్ నోటీసులకు సరైన సమా ధానంతో రాలేదు. అందుకే వీరిని విధుల నుంచి తొలగిస్తున్నామని ఇంట ర్మీడియట్ విద్యాశాఖ జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొంది. 2014 కంటే ముందునుంచే కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న సుమారు 3000కు పైగా మందిని 2023లో రెగ్యులరైజ్ చేశారు. అయితే వీరిలో కొంతమంది ఇతర రాష్ట్రాల్లోని 16కు పైగా యూనివర్సిటీ ల్లో చదివినట్లు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సర్టిఫికెట్లు ఒరిజినలా లేదా నకిలీవా అని తెలుసుకునేందుకు ఇంటర్ విద్యాశాఖ అధికారులు ఆ యూనివర్సిటీలను పరిశీలించారు. ఆ సర్టిఫికెట్లు నకిలీవి అని తేలడంతో వారికి ముందుగా నోటీసులు జారీ చేశారు. వాటికి సరైన సమాధానం రాకపోవడంతో వారిని ఉద్యోగాల నుంచి తొలగించారు. వీరు రాష్ట్రంలోని రంగారెడ్డి, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి, నిర్మల్, కుమ్రం భీం ఆసిఫాబాద్, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, నల్లగొండ, సూర్యాపేట, నిజామాబాద్, నాగర్‌కర్నూలు, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, జగిత్యాలలోని జూనియర్ కాలేజీల్లో పనిచేస్తున్నారు.

## 40 శాతం లాభాల వాటా ప్రకటించడంలో జాప్యమెందుకు?



**రుద్రంపూర్, అక్టోబర్ 05 :** కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులు, డిపార్ట్‌మెంట్స్ వద్ద వినతిపత్రాలు సమర్పించారు. దానిలో భాగంగానే కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాలో వినతిపత్రాలు సమర్పించారు, ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటాను ప్రకటించి చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి అభివృద్ధికి, బొగ్గు ఉత్పత్తికి కార్మికులు అందిస్తున్న సేవలు కీలకమని ఏఐటీయూసీ పేర్కొంది. కార్మికుల శ్రమతో సంస్థకు లాభాలు వస్తున్నప్పుడు ఆ లాభాల్లో కార్మికులకు తగిన వాటా అందించడం యాజమాన్యం బాధ్యత అన్నారు. గతంలో కొనసాగుతున్న సంప్రదాయాన్ని కొనసాగిస్తూ గుర్తింపు పొందిన కార్మిక సంఘంతో చర్చించి లాభాల వాటాను ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఉత్పత్తికి, కార్మికుల రక్షణకు అవసరమైన మెటీరియల్, పరికరాల కొరత ఏర్పడుతున్నట్లు కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని ఏఐటీయూసీ నాయకులు తెలిపారు. మెటీరియల్ కొనుగోలుకు నిధుల కొరత ఉందని యాజమాన్యం పేర్కొంటున్న పరిస్థితి ఆందోళనకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఉత్పత్తి లక్ష్యాల సాధనతో పాటు కార్మికుల ప్రాణ రక్షణకు అవసరమైన పరికరాలు, మెటీరియల్‌ను తక్షణమే అందుబాటులోకి తేవాలని కోరారు. అక్టోబర్, నవంబర్ నెలల్లో కార్మికులకు చెల్లించాల్సిన పండుగ అడ్వాన్స్, లాభాల వాటా, దీపావళి బోనస్, పి.ఎల్.ఆర్.ఎస్. వంటి ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించాలని ఏఐటీయూసీ నాయకులు డిమాండ్ చేశారు. చెల్లింపుల్లో జాప్యం జరిగితే కార్మికులు, వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. సింగరేణికి తెలంగాణ జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల నుంచి సుమారు రూ.59 వేల కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నట్లు ఏఐటీయూసీ పేర్కొంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుని ఆ బకాయిలను వెంటనే సింగరేణికి ఇప్పించాలని కోరింది. బకాయిలు అందితే సంస్థ ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయడంతో పాటు ఉత్పత్తి, రక్షణకు అవసరమైన మెటీరియల్ కొనుగోలు చేయడానికి, కార్మికుల ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లించడానికి అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, బ్రాంచ్ కార్యదర్శులు ఎస్.వి.రమణమూర్తి,, నితిన్, పిట్ కార్యదర్శిలు భుక్య రమేష్, మధు కృష్ణ, కమల్, సురేందర్, మెంగన్ రవి, కోటి, నరేష్, సుధీర్, అనంతలక్ష్మి, రమేష్, మల్లికార్జున్, శ్యాం కిరణ్, నాయకులు రామచందర్ సందీప్, సాయిపవన్, మురళి, ఓదెలు, శ్రీనివాస్, అవినాష్, రాజాలపూడి సాంబమూర్తి, రమేష్, కరుణాకర్, గుమ్మడి మురళి, సురేందర్ రెడ్డి, కుమార్ రావు, సందీప్ పాల్గొన్నారు.

# పాలనలో వైవిధ్యం కాంగ్రెస్ ప్రత్యేకత

**ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



ప్రజలకు మేలు చేయడంతో పాటు వైవిధ్య భరితమైన, సమర్థవంతమైన పాలన అందించడం కాంగ్రెస్ పార్టీ ప్రత్యేకత అని టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. సోమవారం మానకొండూర్ మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులకు ఆయన నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి మేధావులు, సమర్థులైన ప్రధానులను అందించిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, పీవీ నరసింహారావు, డాక్టర్ మన్మోహన్‌సింగ్ వంటి ప్రధానులు తమదైన పాలనా ముద్ర వేశారని గుర్తుచేశారు. అయోగ్యుల పాలనలో దేశం అధోగతి పాలవుతుందని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీయే శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు నూతనంగా ఎన్నికైన గ్రామశాఖ అధ్యక్షులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచించారు.
గ్రామస్థాయిలో పార్టీని పటి ష్టం చేయడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమా లను ప్రజలకు చేరువ చేయాలన్నారు.
కార్యకర్తల అండతోనే కాంగ్రెస్ పార్టీ బలంగా నిలుస్తోందని, పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతన అధ్యక్షులకు సూచించారు.
కార్యక్రమంలో మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాసరెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్యాక్స్ అధ్యక్షులు నాగిశెట్టి రాజయ్య, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, రొంటాల లక్ష్మారెడ్డి, గంగుల రామిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెంచాల కిషన్‌రావు, పార్టీ నాయకులు మర్రి ఓదెలు యాదవ్, రామిడి తిరుమల్‌రెడ్డి, రేమిడి శ్రీనివాస్‌రెడ్డి, మీస సత్యనారాయణ, ఎడ్ల సత్యనారాయణ, బుర్ర శ్రీధర్‌గౌడ్, బోళ్ల మురళీధర్, గొల్లెన కొమురయ్య, మ్యాడ తిరుపతిరెడ్డి, తోట శ్రీనివాస్, బొట్ల కిషన్, కిశోర్, కనకం సంపత్, దూలం దేవేంద్ర, కొత్తకొండ శంకర్, బుర్ర శ్రీకాంత్, కనకం అశోక్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# దగ్గు.. దేనికి సంకేతం



మారుతున్న వాతావరణం, అలర్జీల వల్ల వ్యాపించే దగ్గును చాలామంది తేలిగ్గా తీసుకుంటారు. కానీ, వారాల తరబడి ఇదే తీరుగా ఉంటే అది శ్వాసకోశ సమస్యలకు దారి తీస్తుంది. లక్షణాలు ఒకేలా అనిపించినప్పటికీ, వ్యాధి తీవ్రత వేర్వేరుగా ఉండొచ్చు. సరైన కారణాన్ని గుర్తించకుండా అంచనాలతో సొంత వైద్యం చేసుకోవడం వల్ల ప్రాణాలకే ప్రమాదమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఊపిరితిత్తులు, శ్వాసనాళాల సమస్యల వల్ల మాత్రమే కాకుండా, శరీరంలోని ఇతర భాగాల్లో తలెత్తే అనారోగ్యాల వల్ల కూడా దగ్గు రావచ్చు. ఆ రకాలేమిటో తెలుసుకుందాం.
ఆస్తమా: దగ్గుతో పాటు పిల్లికూతలు, ఛాతీలో బిగుతుగా ఉండటం, ఆయాసం లాంటి లక్షణాలు కనిపిస్తాయి. రాత్రి వేళల్లో, నిర్దిష్ట పరిస్థితుల్లో ఈ సమస్య మరింత ఎకువవుతుంది. సీవోపీడీ: నిరంతరం తగ్గని దగ్గు, కఫం పడటం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది సీవోపీడీకి సంకేతం. ముఖ్యంగా పొగతాగే అలవాటు ఉన్నవారిలో, కాలుష్యానికి గురయ్యే వారిలో ఇది ఎకువగా కనిపిస్తుంది. యాసిడ్ రిఫ్లక్స్: కడుపులోని యాసిడ్ తిరోగమనం చెంది అన్నవాహిక ద్వారా గొంతులోకి చేరినప్పుడు కూడా దగ్గు వస్తుంది. చాలామందికి గుండెల్లో మంట లేకపోయినా ఈ రకమైన దగ్గు రావచ్చు. పోస్ట్–నాసల్ డ్రిప్: ముకు లేదా సైనస్ భాగాల నుంచి శ్లేష్మం గొంతులోకి కారడం వల్ల కూడా నిరంతరం దగ్గు వస్తుంటుంది. లక్షణాలు ఒకేలా ఉన్నంత మాత్రాన వ్యాధి ఒకటే కావాలని లేదు. పదేపదే దగ్గు వస్తుంటే దానిని సాధారణ అలెర్జీ లేదా ఇన్ఫెక్షన్‌గా భావించి, డాక్టర్ సలహా లేకుండా మెడికల్ షాపుల్లో దొరికే మందులు వాడటం సరైన పద్ధతి కాదు. దీని వల్ల అసలైన జబ్బును ప్రారంభంలోనే గుర్తించే అవకాశం కోల్పోతారు. వైద్యులు రోగి దగ్గు తీవ్రత, అది ఎంతకాలంగా ఉందో పరిశీలిస్తారు. అలాగే ధూమపానం, కాలుష్యానికి గురికావడం వంటి అంశాలను,
ఇతర అనారోగ్య చరిత్రను సమీక్షించిన తర్వాతే ఎక్స్–రే, సిటి సాన్ లేదా లంగ్స్ పంక్షన్ టెస్టులు అవసరమో లేదో నిర్ధారిస్తారు. ఈ పరీక్షలు అవసరంబ్లడ్ షుగర్: ఒబేసిటీ ఉన్నా, కుటుంబసభ్యుల్లో ఎవరికైనా రక్తంలో గ్లూకోజ్ స్థాయి ఎక్కువగా ఉన్నా, వయసు పెరిగేకొద్దీ మధుమేహానికి దగ్గర అవుతున్నట్టే. మధుమేహ కుటుంబ చరిత్ర ఉన్నవారు..
30 ఏళ్ల నుంచే తరచూ పరీక్షలు చేయించుకోవాలి. బ్లడ్ ప్రెషర్ (బీపీ): దేహంలో ప్రవహించే రక్తం.. నాళాలపై కలిగించే ఒత్తిడిని 'రక్త పీడనం' అంటారు.
ఈ పీడన స్థాయి మన ఆరోగ్యాన్ని సూచిస్తుంది. బీపీ పెరగడం వల్ల గుండె జబ్బులు, కిడ్నీ సమస్యలు, గుండెపోటు, పక్షవాతం వచ్చే ప్రమాదం ఉంది. 18 ఏళ్లు పైబడిన వాళ్లు తరచూ బీపీ పరీక్షించుకోవాలి.

# భోజనం చేశాక తరచూ ఛాతిలో నొప్పి లేదా మంట వస్తున్నాయా అయితే జాగ్రత్త.



భారీగా భోజనం చేసిన తర్వాత ఛాతిలో నొప్పి, మంట లేదా అసౌకర్యం కలిగితే చాలామంది దాన్ని సాధారణంగా గ్యాస్, ఎసిడిటీ లేదా అజీర్తిగా భావిస్తారు. అయితే ప్రతి సందర్భంలోనూ ఇది కేవలం జీర్ణ సమస్యే అని నిర్ధారించలేం. కొన్ని సందర్భాల్లో ఛాతి నొప్పి గుండెపోటుకు తొలి సంకేతంగా కూడా ఉండే అవకాశం ఉంది. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనిలో అడ్డంకి ఏర్పడడం వల్ల గుండె కండరాలకు ఆక్సిజన్ అందక గుండెపోటు సంభవిస్తుంది. మరోవైపు, జీర్ణాశయంలోని ఆమ్లం అన్నవాహికలోకి పైకి రావడం వల్ల గుండెల్లో మంట, ఛాతి అసౌకర్యం వంటి సమస్యలు వస్తాయి. రెండు సమస్యలు ఛాతి ప్రాంతంలోనే అనిపించడం వల్ల వాటిని గుర్తించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుంది
సమస్య ఎలా ఉంటుంది.. సాధారణంగా గుండెల్లో మంట వచ్చినప్పుడు రొమ్ము ఎముక వెనుక భాగంలో మంటగా అనిపించి, అది గొంతు వరకు వ్యాపిస్తుంది. నోటిలో పుల్లని లేదా చేదు రుచి రావడం, ఆహారం పైకి రావడం, త్రేన్పులు, కడుపు నిండినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ముఖ్యంగా ఎక్కువగా భోజనం చేసిన తర్వాత లేదా భోజనం చేసిన వెంటనే పడుకున్నప్పుడు ఈ సమస్య ఎక్కువ అవుతుంది. అయితే అన్నవాహికలో ఆమ్లం పైకి రావడం వల్ల ప్రతిసారీ మంటగానే అనిపించదు. అందుకే ఛాతిలో అసౌకర్యాన్ని కేవలం ఎసిడిటీగా భావించి పదేపదే మందులు వేసుకోవడం కంటే, సమస్య తరచూ వస్తుంటే వైద్యుల సలహా తీసుకోవడం అవసరం. ఇలా నొప్పి వస్తే..గుండెకు సంబంధించిన ఛాతి నొప్పి సాధారణంగా ఛాతి మధ్యలో ఒత్తిడి, బిగుతు, బరువుగా లేదా నొక్కుతున్నట్లుగా అనిపిస్తుంది. కొద్దిసేపు ఉండి తగ్గిపోయి మళ్లీ వస్తుంది లేదా క్రమంగా తీవ్రత పెరుగుతుంది. ఈ నొప్పి చేతులు, వీపు, మెడ, దవడ, భుజాలు లేదా పొత్తికడుపు పైభాగానికి వ్యాపించే అవకాశం ఉంది. శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, వికారం, వాంతులు, తల తిరగడం, అసాధారణ అలసట లేదా గుండె వేగంగా లేదా అసమానంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కూడా ఉంటాయి. ముఖ్యంగా మహిళల్లో ఛాతి నొప్పికి బదులుగా అలసట, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, వికారం లేదా వీపు, భుజం, దవడ ప్రాంతాల్లో అసౌకర్యం కనిపించే అవకాశం ఉంది. కారణాలు ఏమిటి..ధూమపానం, అధిక రక్తపోటు, మధుమేహం, అధిక కొలెస్ట్రాల్, ఊబకాయం, గతంలో గుండె సంబంధిత సమస్యలు లేదా కుటుంబంలో చిన్న వయసులోనే గుండె జబ్బులు వచ్చిన చరిత్ర ఉన్నవారు ఛాతి నొప్పిని మరింత తీవ్రంగా పరిగణించాలి. అయితే ఎలాంటి ప్రమాద కారకాలు లేని వారిలోనూ గుండె సంబంధిత సమస్యను పూర్తిగా తోసిపుచ్చలేం. తొలిసారి వచ్చిన ఛాతి నొప్పి, కారణం తెలియని నొప్పి, కొన్ని నిమిషాల పాటు కొనసాగడం లేదా తగ్గి మళ్లీ రావడం, చేతి, దవడ, వీపు లేదా పొత్తికడుపుకు వ్యాపించడం వంటి లక్షణాలు కనిపిస్తే అత్యవసర వైద్య సహాయం తీసుకోవాలి. వంటి లక్షణాలు కూడా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చల్లని చెమటలు, వికారం, తల తిరగడం లేదా బలహీనతతో పాటు ఛాతి అసౌకర్యం ఉంటే ఆలస్యం చేయ కూడదు. ఆసుపత్రిలో సాధారణంగా ఎలక్ట్రోకార్డియోగ్రామ్ (ఈసీజీ), గుండె కండరాలకు నష్టం జరిగిందో లేదో తెలుసుకునేందుకు ట్రోపోనిన్ వంటి పరీక్షలు నిర్వహిస్తారు. గుండెపోటు అయితే రక్తప్రసరణను వీలైనంత త్వరగా పునరుద్ధరించడం కీలకం కాబట్టి చికిత్సలో ఆలస్యం ప్రమాదకరంగా మారుతు ందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# పిల్లుల్లో క్యాన్సర్ అధ్యయనం ద్వారా మనుషుల్లో చికిత్స ముఖ్యమైన అంశాలు వెలుగులోకి



పిల్లుల్లో వచ్చే క్యాన్సర్‌కు సంబంధించిన జన్యుపరమైన మార్పులపై శాస్త్రవేత్తలు ఇప్పటి వరకు పెద్దగా తెలియని అంశాలను వెలుగులోకి తీసుకొచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన ఈ అధ్యయనంలో దాదాపు 500 పెంపుడు పిల్లుల్లోని క్యాన్సర్ కణితుల నమూనాలను పరిశీలించారు. ఐదు దేశాలకు చెందిన పిల్లుల నుంచి సేకరించిన కణితి నమూనాల్లో క్యాన్సర్ ఏర్పడడానికి, పెరగడానికి కారణమయ్యే జన్యు మార్పులను శాస్త్రవేత్తలు విశ్లేషించారు. ఈ పరిశోధన ద్వారా పిల్లుల్లో క్యాన్సర్‌ను మరింత కచ్చితంగా గుర్తించి చికిత్స అందించేందుకు మార్గం సుగమం కావడంతో పాటు, మనుషుల్లో క్యాన్సర్ ఎలా అభివృద్ధి చెందుతుంది, మందులకు ఎలా స్పందిస్తుంది అనే అంశాలపై కూడా కొత్త అవగాహన లభించే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు. పిల్లుల్లో క్యాన్సర్ అనారోగ్యం, మరణానికి ప్రధాన కారణాల్లో ఒకటైనా, మనుషులు లేదా కుక్కల్లో వచ్చే క్యాన్సర్‌తో పోలిస్తే పిల్లుల కణితుల్లోని జన్యు మార్పులపై ఇప్పటివరకు పరిమిత సమాచారం మాత్రమే ఉంది. క్యాన్సర్‌ను ప్రేరేపించే డ్రైవర్ జీన్స్..కణాల పెరుగుదల, విభజన, దెబ్బతిన్న కణాల మరమ్మత్తు, కణాల మరణాన్ని నియంత్రించే కొన్ని జన్యువుల్లో మార్పులు చోటుచేసుకున్నప్పుడు క్యాన్సర్ అభివృద్ధి చెందే అవకాశం ఉంటుంది. ఇలాంటి క్యాన్సర్‌ను ప్రేరేపించే జన్యువులను క్యాన్సర్ డ్రైవర్ జీన్స్ గా పిలుస్తారు. పిల్లుల్లో గుర్తించిన అనేక డ్రైవర్ జన్యువులు మనుషులు, కుక్కల్లో కనిపించే క్యాన్సర్లలోనూ ఉన్నట్లు పరిశోధకులు గుర్తించారు. ముఖ్యంగా రొమ్ము కణజాలంలో ఏర్పడే దూకుడు స్వభావం కలిగిన కణితుల్లో ఎఫ్‌బీఎక్స్‌డబ్ల్యూ7 జన్యు మార్పు ఎక్కువగా కనిపించింది. పరిశీలించిన పిల్లుల రొమ్ము కణితుల్లో 50 శాతానికి పైగా ఈ జన్యువులో మార్పు ఉన్నట్లు గుర్తించారు. సాధారణంగా కణాల పెరుగుదల, విభజనకు సంబంధించిన ప్రోటీన్లను నియంత్రించడంలో ఈ జన్యువు సహాయపడుతుంది. ఇందులో మార్పులు వచ్చినప్పుడు కొన్ని వృద్ధిని ప్రోత్సహించే ప్రోటీన్లు పేరుకుపోయి క్యాన్సర్ కణాలు జీవించి, వ్యాప్తి చెందేందుకు సహాయపడే అవకాశం ఉంటుంది. మనుషుల్లోనూ రొమ్ము క్యాన్సర్‌లో ఈ జన్యు మార్పులు అధ్వాన్నమైన ఫలితాలతో సంబంధం కలిగి ఉన్నట్లు అధ్యయనం పేర్కొంది. పిల్లులపై సైతం ప్రభావం.. పిల్లులు మనుషులతో ఒకే వాతావరణంలో జీవించడం వల్ల ఈ పరిశోధనకు మరో ప్రత్యేక ప్రాధాన్యం ఉందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇంట్లో ఉపయోగించే కొన్ని రసాయనాలు, వాయు కాలుష్యం, పొగ వంటి పర్యావరణ ప్రభావాలకు పిల్లులు కూడా గురవుతాయి. అందువల్ల సహజంగా పిల్లుల్లో ఏర్పడే క్యాన్సర్‌ను అధ్యయనం చేయడం ద్వారా జన్యువులు, పర్యావరణం కలిసి క్యాన్సర్ ప్రమాదాన్ని ఎలా ప్రభావితం చేస్తాయో అర్థం చేసుకునే అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎఫ్‌బీఎక్స్‌డబ్ల్యూ7 జన్యువులో మార్పు ఉన్న పిల్లుల రొమ్ము కణితుల కణజాల నమూనాల్లో కొన్ని కీమోథెరపీ మందులు మెరుగ్గా పనిచేసినట్లు పరిశోధకులు గుర్తించారు. అయితే ఈ ఫలితం కేవలం కణజాల నమూనాలపై మాత్రమే కనిపించింది. జీవించి ఉన్న పిల్లులు లేదా మనుషుల్లో ఇదే విధంగా పనిచేస్తుందని నిర్ధారించడానికి మరిన్ని పరిశోధనలు అవసరం. అయినప్పటికీ, కణితిలోని జన్యు లక్షణాల ఆధారంగా సరైన చికిత్సను ఎంచుకునే ప్రెసిషన్ ఆంకాలజీ విధానానికి ఇది ఉపయోగపడే అవకాశం ఉంది. మనుషుల్లో క్యాన్సర్ పరిశోధనలకు దోహదం.. ఈ పరిశోధన మనుషులు, జంతువుల వైద్య రంగాల మధ్య పరస్పర సహకారానికి కూడా ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. పిల్లుల్లో సహజంగా ఏర్పడే క్యాన్సర్లను అధ్యయనం చేయడం ద్వారా లభించే సమాచారం భవిష్యత్తులో మనుషుల్లో క్యాన్సర్ పరిశోధనకు ఉపయోగపడుతుంది. పిల్లులు కూడా గురవుతాయి. అదే విధంగా మనుషుల్లో అభివృద్ధి చేసిన కొన్ని క్యాన్సర్ చికిత్సలను సహజంగా కణితులు ఏర్పడిన జంతువుల్లో పరిశీలించే అవకాశం కూడా ఉంటుంది. ఈ విధానాన్ని వన్ మెడిసిన్‌గా పేర్కొంటారు. పరిశోధకులు రూపొందించిన పిల్లుల క్యాన్సర్ కు సంబంధించిన జన్యు సమాచార వనరు ఇతర శాస్త్రవేత్తలకు కూడా అందుబాటులో ఉండనుంది. దీని ద్వారా భవిష్యత్తులో పిల్లుల్లో క్యాన్సర్‌ను మరింత ముందుగానే గుర్తించడం, కణితి లక్షణాలకు అనుగుణంగా చికిత్సను ఎంచుకోవడం వంటి వ్యక్తిగతీకరించిన వైద్య విధానాలు అభివృద్ధి చెందే అవకాశం ఉందని పరిశోధకులు ఆశిస్తున్నారు.

# కంటి పరీక్షలను నిర్వహించడం ద్వారా గుండె జబ్బులను ముందుగానే తెలుసుకోవచ్చా అధ్యయనాల్లో ఏం తేలింది..



కంటి పరీక్ష అంటే కేవలం చూపు సమస్యలు, కంటి ఒత్తిడి లేదా ఇతర కంటి వ్యాధులను గుర్తించడమే కాదు. మన శరీరంలోని రక్తనాళాలను కోత లేకుండా, ఎలాంటి రంగు ద్రావణం ఇంజెక్షన్ అవసరం లేకుండా, నేరుగా పరిశీలించగలిగే ఏకైక ప్రదేశం కంటి వెనుక భాగంలోని రెటీనా. రెటీనా మెదడుకు ఒక విస్తరణగా ఉండడంతోపాటు, అందులోని చిన్న రక్తనాళాలు శరీరంలోని సూక్ష్మ రక్తనాళాల పరిస్థితిని ప్రతిబింబిస్తాయి. అందువల్ల సాధారణ కంటి పరీక్షల్లో కనిపించే కొన్ని మార్పులు భవిష్యత్తులో గుండె సంబంధిత సమస్యలకు ముందస్తు సంకేతాలుగా ఉపయోగపడే అవకాశం ఉందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక రక్తపోటు, వాపు లేదా అధిక కొలెస్ట్రాల్ వంటి సమస్యలు రక్తనాళాల గోడలను దెబ్బతీసినప్పుడు, ఆ ప్రభావం కంటి వెనుక భాగంలోని రెటీనాలో కూడా కనిపించే అవకాశం ఉంటుంది.
పరీక్షల్లో తెలుస్తుందా.. రెటీనా స్కాన్‌లో రక్తనాళాలు సన్నబడడం, ధమనులు గట్టిపడటం, ధమనులు–సిరలు కలిసే ప్రాంతాల్లో మార్పులు, చిన్న రక్తస్రావాలు వంటి లక్షణాలను గుర్తించవచ్చు. అధిక రక్తపోటు కారణంగా రెటీనా ధమనుల గోడలు మందంగా మారి రక్తప్రసరణకు అందుబాటులో ఉండే స్థలం తగ్గుతుంది. అలాగే గట్టిపడిన ధమనులు వాటి కిందుగా వెళ్లే సిరలపై ఒత్తిడి కలిగించడం వల్ల ప్రత్యేకమైన మార్పులు కనిపిస్తాయి. రక్తనాళాల అంతర్గత పొర దెబ్బతినడం వల్ల చిన్న లీకేజీలు లేదా సూక్ష్మ రక్తస్రావాలు కూడా కనిపించే వీలు ఉంది. అరుదైన సందర్భాల్లో పసుపు రంగులో కనిపించే కొలెస్ట్రాల్ ముక్కలు రెటీనాలో గుర్తించబడతాయి. ఇవి కనిపిస్తే గుండె సంబంధిత పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉంటుంది. సాధారణంగా గుండెపోటు ప్రమాదాన్ని అంచనా వేయడానికి వయస్సు, ధూమపానం, కొలెస్ట్రాల్, రక్తపోటు వంటి అంశాల ఆధారంగా ప్రమాద అంచనా పద్ధతులను వైద్యులు ఉపయోగిస్తారు. అయితే కొన్ని సందర్భాల్లో ఈ అంచనాల్లో మధ్యస్థ ప్రమాదంలో ఉన్న వ్యక్తుల్లో భవిష్యత్తులో అకస్మాత్తుగా గుండె సంబంధిత సమస్యలు వస్తాయి.

# నిద్రలో పళ్లు కొరకడం పెద్ద సమస్యా



పిల్లలు రాత్రిపూట నిద్రలో పళ్లు కొరకడం, పళ్లు నూరడం, దవడలు గట్టిగా బిగించడం అనేది సహజమే. దీనిని వైద్య పరిభాషలో 'బ్రక్సిజం' అంటారు. మూడు నుంచి ఆరేళ్లలోపు పిల్లల్లో.. దాదాపు 40శాతం మందిలో ఈ బ్రక్సిజం అనే సమస్య కనిపిస్తుంది. అయితే, వాళ్లు పెద్దగా అయ్యేకొద్దీ దీనినుంచి బయటపడతారు. బ్రక్సిజం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అవేక్ బ్రక్సిజం.. అంటే మెలకువలో ఉన్నప్పుడు పళ్లు కొరకడం. రెండోది స్లీప్ బ్రక్సిజం.. నిద్రలో పళ్లు కొరకడం. ఇలా నిద్రలో పళ్లు కొరకడం అనేది చాలా కామన్‌గా కనిపిస్తుంది. అయితే, ఎప్పుడో ఓసారి.. నెలలో ఒక్కసారి ఇలా పళ్లు కొరుకుతున్నాడంటే పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారంలో నాలుగైదు రోజులు ఇలా పళ్లు కొరకడం, అదికూడా ఐదారు నెలలపాటు ఉంటేనే దానిని 'బ్రక్సిజం'గా గుర్తిస్తాం. ఇలాంటి సమస్యతో వైద్యుల దగ్గరికి వచ్చే పిల్లల్లో అడినాయిడ్స్, అటెన్షన్ డెఫిషియెన్సీ, హైపర్ యాక్టివ్, ఏడీహెచ్‌డీ, తినేటప్పుడు యాసిడ్ రిఫ్లక్స్ రావడం లాంటి సమస్యలు ఏవైనా ఉన్నాయాబ్రక్సిజం రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి అవేక్ బ్రక్రిజం..
అనేది చూస్తాం. సరిగ్గా నిద్ర పోకపోవడం, గురక పెట్టడం, నోరు తెరిచి నిద్రపోవడం, పళ్లు, దవడల్లో నొప్పి, దవడ కండరాలు బిగుసుకుపోవడం లాంటి సమస్యలు, కొత్తగా పళ్లు వస్తున్నాయా? అనేది కూడా పరిశీలిస్తాం. ఎందుకంటే..
ఇలాంటి సమస్యలు ఉన్న పిల్లలు తరచుగా నిద్రలో పళ్లు కొరుకుతుంటారు. కొన్నిసార్లు ఒత్తిడి, ఆందోళన ఉన్నా ఇలాంటి సమస్య కనిపిస్తుంది. తరచుగా పళ్లు కొరికే పిల్లలు.. పొద్దున్న లేవగానే తలనొప్పి అంటా రు. పళ్లు, దవడల్లోనూ నొప్పితో బాధపడతారు. అయితే, ఈ నిద్రలో పళ్లు కొరకడం అనే సమస్యకు ప్రత్యేకంగా చికిత్స

# ప్రాజెక్టుల గ్రౌండింగ్‌పై ప్రత్యేక దృష్టి - ఎస్ఐపీబీ ద్వారా 388 ప్రాజెక్టులకు ఆమోదం

రాష్ట్రానికి వచ్చిన భారీ పెట్టుబడులను కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఎస్ఐపీబీ ద్వారా ఆమోదించిన 388 ప్రాజెక్టుల వల్ల సుమారు 14 లక్షల కోట్ల పెట్టుబడులు, 10,79,000 మందికి ఉపాధి అవకాశాలు రానున్నాయి. విశాఖపట్నం భాగస్వామ్య సదస్సుకు ముందే కనీసం 75 నుంచి 80 శాతం ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేయాలని సర్కారు లక్ష్యంగా పెట్టుకుంది. నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులను వేగంగా మంజూరు చేస్తూ పెట్టుబడిదారులకున్న అడ్డంకుల్ని తొలగించే దిశగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.ప్రాజెక్టుల ద్వారా ప్రజలకు ఉపాధి : రాష్ట్రంలో ప్రాజెక్టులను గ్రౌండింగ్ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎస్ఐపీబీ ఆమోదించిన ప్రాజెక్టుల్లో పరిశ్రమలు, వాణిజ్య రంగానికి చెందినవే అత్యధికంగా ఉన్నాయి. ఈ శాఖకు సంబంధించి 110 ప్రాజెక్టుల ద్వారా 4,91,000 కోట్ల పెట్టు



బడులు రానున్నాయి. వీటి ద్వారా 3,52,000 మందికి ఉపాధి కల్పించనున్నట్లు సంస్థలు ప్రతిపాదించాయి. విద్యుత్ శాఖ పరిధిలో 97 ప్రాజెక్టులు, 4,15,000 కోట్ల పెట్టుబడులతో 4,74,000 ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఐటీ శాఖకు చెందిన 83 ప్రాజెక్టుల ద్వారా 4,60,000 కోట్ల పెట్టుబడులతో 2,06,000 మందికి ఉపాధి రానుంది. పర్యాటక రంగంలో 63 ప్రాజెక్టుల ద్వారా 13 వేల కోట్ల పెట్టుబడులతో 22 వేల ఉద్యోగాలు ప్రతిపాదించారు.ఐ అండ్ ఐ పరిధిలో 5 ప్రాజెక్టులు12 వేల కోట్లతో 8 వేల మందికి, ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని 30 ప్రాజెక్టులు 15 వేల కోట్లతో 17 వేల మందికి ఉపాధి కల్పించనున్నాయి. మొత్తం ఎస్ఐపీబీ ఆమోదించిన పెట్టుబడుల్లో పరిశ్రమలు, ఐటీ, నెడ్‌క్యాప్ ప్రాజెక్టుల వాటానే 98 శాతంగా ఉంది. మొత్తం పెట్టుబడుల్లో పరిశ్రమలశాఖ 35 శాతంతో మొదటి స్థానంలో ఉంది. ఐటీ రంగం 33 శాతం, నెడ్‌క్యాప్ 30 శాతం వాటాతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. గత నెలలో జరిగిన ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన 29 ప్రాజెక్టులను మినహాయిస్తే అంతకుముందు జరిగిన 20 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా 359 ప్రాజెక్టులకు అనుమతులు ఇచ్చారు. వీటిలో 179 ప్రాజెక్టులు శంకుస్థాపన లేదా ఆ తర్వాతి దశల్లో ఉన్నాయి. మరో 180 ప్రాజెక్టులు ప్రభుత్వ జీవోలు, భూసేకరణ ప్రక్రియ దశలో ఉన్నాయి."మేము ఇతర రాష్ట్రాల కంటే వేగంగా అనుమతులను మంజూరు చేస్తున్నాము. ఉదాహరణకు గూగుల్ డేటా సెంటర్ కోసం 'ప్రీ-ఫ్యాబ్' (యూనిట్‌ను ఏర్పాటు చేయడానికి మేము ఫిబ్రవరిలోనే అనుమతులు జారీ చేశాము. భూమికి సంబంధించిన అనుమతులు, పర్యావరణ అనుమతి (జుజ)ఇతర అవసరాలకు సంబంధించిన అనుమతులు కూడా అంతే వేగంగా మంజూరు చేశారు. ఫలితంగా ఆ ప్రీ-ఫ్యాబ్ యూనిట్ నవంబర్‌లో ప్రారంభం కానుంది. భూమి అందుబాటులో ఉన్న చోట మేము వెంటనే దానిని కేటాయిస్తాము. అయితే భూసేకరణ అవసరమైన సందర్భాల్లో కొంత జాప్యం జరుగుతుంది. మేము 9,000 ఎకరాల పట్టా భూమిని సేకరించాలని యోచిస్తున్నాము. ఇందుకోసం రూ.2,500 కోట్ల రుణం తీసుకుంటున్నాం" -యువరాజ్, పరిశ్రమల శాఖ కార్యదర్శిగ్రౌండింగ్‌కు తీసుకెళ్లాలని ప్రభుత్వం లక్ష్యం : నవంబర్‌లోగా ఈ ప్రాజెక్టుల్లో 75 శాతం గ్రౌండింగ్ చేయించడమే అధికారుల లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రస్తుతం శంకుస్థాపన దశకు చేరుకున్న ప్రాజెక్టుల సంఖ్య 46గా ఉంది.

## రాంబిల్లి సెజ్‌లో కొత్త విద్యుత్ ఉపకేంద్రం.. పరిశ్రమలకు మెరుగైన విద్యుత్ సరఫరా




**అనకాపల్లి జిల్లా, అక్టోబర్ 5** : జిల్లాలోని రాంబిల్లి సెజ్ పరిధిలో నూతనంగా నిర్మించిన విద్యుత్ ఉపకేంద్రాన్ని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ (సోమవారం) ప్రారంభించారు. అచ్యుతాపురం సెజ్ పరిధిలో కంపెనీలకు విద్యుత్తు అందించేందుకు ఈ 220/132//33 కె.వి విద్యుత్ ఉపకేంద్రాన్ని (గ్యాస్ ఇన్సులేటెడ్) నిర్మించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నూతన పరిశ్రమలకు అవకాశం కల్పిస్తోందన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలకు విద్యుత్ సబ్‌స్టేషన్లను అశ్రద్ధ చేసిందని విమర్శించారు.గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన విద్యుత్ సబ్‌స్టేషన్‌లను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు పునరుద్ధరణ చేయడం జరిగిందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఏపీ ఆర్ డీసీ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, కలెక్టర్ విజయ్ కృష్ణన్ హాజరయ్యారు.

## వివేకా హత్య కేసులో జగన్ మౌనం నేరాంగీకారమే




**అమరావతి, అక్టోబర్ 5:** వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. జగన్‌ది వైసీపీ కాదని.. గొడ్డలి పార్టీ అంటూ వ్యాఖ్యానించారు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండి బాబాయి హత్య కేసులో నిందితులను పట్టుకోలేకపోయారని.. వివేకా హత్యలో అంతిమంగా లబ్ధిదారుడు జగనేనని ఆధారాలు వెల్లడించాయన్నారు. వివేకా హత్య కేసులో జగన్మోహన్ రెడ్డి మౌనం నేరాంగీకారమే అని అన్నారు. ఈ కేసులో నిజాలు బయటపడితే జగన్ రాజకీయ భవిష్యత్తు కటకటాలే అంటూ సంచలన కామెంట్స్ చేశారు.పేదవాడి సొంతింటి కలను చిదిమేసింది గత జగన్ రెడ్డి ప్రభుత్వమే అని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలో యుద్ధప్రాతిపదికన పేదల సొంతింటి నిర్మాణం జరుగుతోందన్నారు. కేంద్రం సహకారంతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పరుగులు పెడుతోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకునేందుకు జగన్ కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. అమరజీవి జలధార ద్వారా ప్రతి ఇంటికీ సురక్షితమైన తాగునీరు అందిస్తామని చెప్పారు. పల్లె పండుగ 3.0తో రూ.11 వేల కోట్లతో గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. రాయలసీమకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో హంద్రీ-నీవాకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని మండిపల్లి అన్నారు. హంద్రీ-నీవాను అభివృద్ధి చేసి, కుప్పానికి నీళ్లు అందించిన ఘనత చంద్రబాబుదే అని అన్నారు. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను తీర్చిదిద్దుతూ 'రాయలసీమ రైజింగ్'కు బాటలు వేస్తున్నామన్నారు. అన్నారు. 'ఏకగ్రీవాలు మా విధానం కాదు.. పారదర్శక ఎన్నికలే మా విధానం' అని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ అమలు విషయంలో కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

## విజయవాడ ఉత్సవ్ సీజన్-2కు శంకుస్థాపన.. 4 వేల మంది కళాకారులతో భారీ కార్నివాల్

**విజయవాడ, అక్టోబర్ 5:** సింగ్‌నగర్ స్టేడియంలో విజయవాడ ఉత్సవ్ సీజన్ 2 పనులకు శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా బోండా ఉమా కుమారుడు బోండా సిద్ధార్థ, ఏపీ భవన నిర్మాణ కార్మికుల సలహా సంఘం చైర్మన్ గొట్టిముక్కల రఘు, ఆంధ్రప్రదేశ్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ తేజస్విని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోండా సిద్ధార్థ మాట్లాడుతూ.. విజయవాడ ఉత్సవ్ 2 సీజన్ ఈసారి అద్భుతంగా జరగనుందని తెలిపారు. భారత రాష్ట్రపతి, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈ ఉత్సవాలకు రానున్నారని చెప్పారు. దుర్గమ్మ, కృష్ణమ్మ చెంత ఆధ్యాత్మికత, ఆహ్లాదంతో ప్రజలకు సరికొత్త అనుభూతిని అందిస్తాయన్నారు. పున్నమిఘాట్, ఎంబీకే స్టేడియంలో ప్రదర్శనలు ఆకట్టుకుంటాయని.. ప్రజలంతా తరలివచ్చి దసరా ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనాలని సిద్ధార్థ కోరారు.వైభవంగా ఉత్సవాల ఏర్పాటు: గొట్టిముక్కల రఘు సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో విజయవాడ ఉత్సవాల అంకురార్పణ జరిగిందని గొట్టిముక్కల రఘు తెలిపారు. మాకినేని బసవపున్నయ్య స్టేడియం, పున్నమి ఘాట్, సిద్ధార్థ ఫార్మా కాలేజీ, పవిత్ర సంగమం వద్ద వివిధ రకాల ఉత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నారని అన్నారు. ఎంపీ కేశినేని చిన్ని, బొండా ఉమామహేశ్వరరావు సారథ్యంలో ఈ ఉత్సవాలను వైభవంగా ఏర్పాటు చేస్తున్నారని చెప్పారు. స్థానిక కళాకారులతో పాటు దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన సాంస్కృతిక బృందాలను




తీసుకువస్తున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు కళాకారులకు రాబోయే కొన్ని నెలల పాటు జీవనోపాధిగా ఉంటాయన్నారు. ఈసారి ఉత్సవాల్లో ప్రత్యేకంగా లేజర్ షోలు, డ్రోన్ షోలు, క్రాకర్ షోలు అద్భుతంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.ఏలూరు రోడ్డులో భారీ కార్నివాల్: తేజశ్వినివిజయవాడ ఉత్సవ్ వేడుకలను పున్నమి ఘాట్‌తో పాటు, మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో కూడా నిర్వహించనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ కల్చరల్ కార్పొరేషన్ చైర్మన్ తేజస్విని తెలిపారు. రాష్ట్రంలోని దాదాపు 40-45 రకాల జానపద, పరంపరాగత కళారూపాలు ఉంటా యన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన కళాకారు లు, ప్రముఖ గాయకులు, భజన్ జ్యామింగ్ బృందాలు, లైవ్ బ్యాండ్స్, మ్యూజికల్ కాన్సెర్ట్‌లు ఇందులో భాగం కానున్నాయని చెప్పారు. విద్యార్థులు, యువత, మహిళలు, కుటుంబాల కోసం ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు వివిధ పోటీలు నిర్వహి స్తారన్నారు. 20వ తేదీన జరిగే ఆఖరి రోజున 3 గజరాజులు, అమ్మవారి 9 అవతారాల విగ్రహాలు, నాలుగు వేల మంది కళాకారులతో ఏలూరు రోడ్డులో భారీ కార్నివాల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ముగింపు వేడుక కార్నివాల్‌కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారని తేజశ్విని పేర్కొన్నారు.

## అరసవల్లి ఆలయ అభివృద్ధికి రూ.55.74 కోట్లు.. రెండేళ్లలో ప్రాజెక్ట్ పూర్తి: రామ్మోహన్ నాయుడు

**శ్రీకాకుళం, అక్టోబర్ 5:** అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామిని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.సోమవారం) దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఇంద్ర పుష్కరిణి సందర్శించిన అనంతరం ఆలయ అధికారులు, అర్చకులతో ఆలయ అభివృద్ధిపై రివ్యూ నిర్వహించారు. అనంతరం కేంద్ర మంత్రి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సహకారంతో స్వదేశీ దర్శనం 2.0 కింద అరసవల్లి ఆలయానికి రూ.55.74 కోట్లు కేటాయించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. కేంద్ర ప్రభుత్వానికి, కేంద్ర టూరిజం మంత్రి గజేంద్ర సింగ్ షెరావత్‌కు శ్రీకాకుళం జిల్లా ప్రజలు తరపున ధన్యవాదాలు తెలియజేశారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారంతో అరసవల్లి క్షేత్రాన్ని అభివృద్ధి చేయాలని గత రెండేళ్లుగా చేసిన కృషికి ఇది ఒక మైలురాయిగా చెప్పుకొచ్చారు.
స్వదేశీ దర్శనం ప్రాజెక్ట్‌ను పూర్తి శాతం సంపూర్ణంగా




వినియోగిస్తామని కేంద్ర మంత్రి వెల్లడించారు. రెండు సంవత్సరాలలోపే ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేసే ఆలోచనతో కార్యాచరణ రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయానికి దేశ, విదేశాల నుంచి భక్తుల తాకిడి పెరుగుతోందన్నారు. ప్రతి ఆదివారం 30 వేల మంది భక్తులతో దర్శనాలు జరుగుతున్నాయని తెలిపారు. భవిష్యత్తులో భక్తులు ఎక్కువగా రావడానికి తగు సౌకర్యాలు కోసం ప్లాన్ చేస్తున్నామని అన్నారు.గత రెండు సంవత్సరాలుగా రథసప్తమి వేడుకలను రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామని కేంద్ర మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆలయాలపై మంచి ఆలోచనతో పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేస్తోందని తెలిపారు. అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దృష్టి పెట్టడం చాలా సంతోషమన్నారు. రాష్ట్రంలో ఒక ప్రతిష్ఠాత్మకమైన ఆలయంగా తయారు చేసే నమ్మకం తమకు ఉందన్నారు. ఇప్పటికే ఇంద్ర పుష్కరిణికి రూ.4 కోట్లతో పనులు జరిపిస్తున్నామని తెలిపారు. స్థానిక ప్రజలు కూడా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కోరారు.

## విజయవాడ దసరా వేడుకలకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌కు ఆహ్వానం

**ఢిల్లీ, అక్టోబర్ 5:** విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న దసరా నవరాత్రి వేడుకలు, విజయవాడ ఉత్సవ్-2.0కు రావాల్సిందిగా కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్ర మంత్రిని ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని చిన్ని, ఎంపీ హరీశ్ బాలయోగి కలిసి ఉత్సవాలకు ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న శ్రీ కనకదుర్గమ్మవారి దివ్య ఆశీస్సులు పొందడంతో పాటు నగర సాంస్కృతిక వైభవాన్ని వీక్షించాలని కేంద్ర మంత్రిని వారు ఆహ్వానించారు. విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పేలా విజయవాడ ఉత్సవ్--2.0ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో దసరా నవరాత్రి వేడుకలతో పాటు విజయవాడ ఉత్సవ్‌లో కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ భాగస్వామ్యం కావాలంటూ ఆత్మీయంగా కోరారు.




## విజయవాడలో పేలుడు పదార్థాల కలకలం.. ఆర్‌టీసీ బస్సులో వెలుగు చూసిన వైనం

**విజయవాడ:** విజయవాడ ( కృష్ణలంక పోలీస్ స్టేషన్ పరిధిలో పండిట్ నెహ్రూ బస్‌స్టేషన్‌లో ఓ బస్సులో పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. నరసారావుపేట నుంచి వచ్చిన ఆర్‌టీసీ బస్సులో ఓ ప్రయాణికుడి అప్రమత్తతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. దీంతో ఈ విషయం నగరంలో కలకలం రేపడంతో ప్రయాణికులు, స్థానికులు ఆందోళనకు గురయ్యాయి.ఉత్తరప్రదేశ్‌కు




చెందిన ఆసిఫ్ అలీ అనే వ్యక్తి నరసారావుపేట నుంచి విజయవాడకు బస్సులో వచ్చాడు. బస్సు దిగిన తరువాత తన బ్యాగుకు బదులు వేరే బ్యాగును తీసుకున్నాడు. తర్వాత ఆ బ్యాగును తెరిచిచూడగా అందులో పేలుడు పదార్థాలు కనిపించాయి. షాక్‌కు గురైన అతడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాడు.రంగంలోకి దిగిన కృష్ణలంక పోలీసులు బ్యాగును స్వాధీనం చేసుకుని పరిశీలించారు. బ్యాగులో 50 డిటోనేటర్లు, 46 జిలెటిన్ స్టిక్స్‌లు ఉన్నట్లు గుర్తించారు. బాంబ్, డాగ్ స్క్వాడ్లను రప్పించి బస్సుతో పాటు చుట్టూ ఉన్న పరిసరాలను తనఖీ చేశారు. కృష్ణలంక ఎస్సై గిరి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు. ఈ పేలుడు పదార్థాలను ఎవరు తీసుకొచ్చారు, ఎక్కడికి తరలిస్తున్నారనే విషయాలపై దర్యాప్తు చేస్తున్నారు. సీసీ ఫుటేజీలు, ప్రయాణికుల వివరాలను పరిశీలిస్తున్నారు. నగరంలో భద్రతను పెంచారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన మైనార్టీ కుటుంబాలు

**అమరావతి, అక్టోబర్ 05:** వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల కొనసాగుతోంది. తాజాగా సత్యసాయి జిల్లా కదిరి పట్టణంలో ఆ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ముస్లిం మైనార్టీ కుటుంబాలు భారీగా టీడీపీలో చేరాయి. సోమవారం స్థానిక ఎమ్మెల్యే, టీడీపీ నేత కందికుంట దుర్గాప్రసాద్ సమక్షంలో ఆయా కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి కుండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో వందకు వంద శాతం స్థానాలను గెలిచి తీరుతామని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలోని కొత్త, పాత వారందరికీ సముచితమైన స్థానం కల్పిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హామీ ఇచ్చారు. ఇప్పటికే ఈ నియోజకవర్గవ్యాప్తంగా వైసీపీని వీడి.. టీడీపీలో చేరుతున్న వారిక సంఖ్య అంతకంతకు పెరుగుతున్న సంగతి తెలిసిందే.కొవ్వూరులో వైసీపీని వీడిన 200 మంది నేతలు..తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరులో కూడా వైసీపీకి



భారీ షాక్ తగిలింది. దాదాపు 200 మంది వైసీపీ నేతలు.. ఆ పార్టీని వీడారు. వారంతా తెలుగుదేశం పార్టీలో చేరారు. వైసీపీలో నాయకత్వ లోపం వల్లే తామంతా టీడీపీలో చేరినట్లు పార్టీ కండువా కప్పుకున్న నేతలంతా వివరించారు.అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పీఠానికి దూరమైన తర్వాత వైసీపీని ఒక్కొక్కరుగా వీడుతున్న సంగతి తెలిసిందే. కానీ ఇటీవల కాలంలో ఆ సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అటు అనంతపురం నుంచి ఇటు శ్రీకాకుళం జిల్లా వరకు ఇదే పరిస్థితి నెలకొంది. విజయనగరం జిల్లాలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు అలియాస్ చిన్న శ్రీనుతోపాటు ఆయన కుటుంబ సభ్యులు వైసీపీని వీడి.. టీడీపీలో చేరారు.జిల్లాలోని ఆయన అనుచరులు జడ్పీటీసీ సభ్యులు కూడా వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీ కండువా కప్పుకున్నారు. దీంతో జిల్లాలోని వైసీపీ బలహీన పడిందంటూ ఇప్పటికే ఓ ప్రచారం సాగుతోంది. అలాగే పలు జిల్లాల్లోని వివిధ ప్రాంతాల్లో పరిస్థితి కూడా దాదాపుగా ఇలాగే ఉంది. దీంతో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగే సమయానికి వైసీపీ పూర్తిగా ఖాళీ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ఓ చర్చనగరం జిల్లాలో జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాస కూడా సాగుతోంది.నెల్లూరులో అదే తీరు..నెల్లూరు జిల్లాలోని కావలి, సర్వేపల్లి నియోజకవర్గాల్లో వైసీపీ నుంచి భారీ సంఖ్యలో నేతలు, కార్యకర్తలు టీడీపీలో చేరుతున్నారు. వారికి స్థానిక ఎమ్మెల్యేలు కావ్య కృష్ణారెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కుండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. బోగోలు మండలం విశ్వనాథరావుపేటలోని వైసీపీ నేత పాశం రవీంద్రబాబుతో సహా 20 కుటుంబాలు టీడీపీ చేం ాయి. అలాగే వరకవిపూడికి చెందిన 180 కుటు ంబాలు టీడీపీ కండువా కప్పుకున్నాయి. అరుంధతీ కాలనీ మొత్తం టీడీపీలో చేరింది.

# అక్టోబర్ 10న చేపట్టే నిరసనను నిరంకుశ చర్యలు ఆపలేవ్- ఎంత మందిని అరెస్టు చేస్తారు?

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే అణచివేత చర్యలు, అరెస్టులు యువత నేతృత్వంలోని ఉద్యమాన్ని అడ్డుకోలేవని కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) స్పష్టం చేసింది. ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు, అవకతవకలకు బాధ్యత వహిస్తూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు దేశవ్యాప్తంగా నిరసనలు కొనసాగుతాయని పేర్కొంది. అలాగే ఇటీవలే జంతర్ మంతర్ వద్ద నిరసనకారులపై ప్రభుత్వం చేపట్టిన చర్యలను నిరంకుశమైనవిగా అభివర్ణిం తులయ్యారని, నిరంకుశ చర్యలను ఇకపై సహించేది లేదని తెలిపింది. ఈ మేరకు సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు.యువత మేల్కొంది : సౌరవ్ దాస్"నన్ను, అభిజీత్ దీప్కే, అశుతోశ్ రంకా, రత్న, ఇతర సీజేపీ నాయకులను అరెస్టు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. అటువంటి నిరంకుశ చర్యలు ఫలిస్తాయని సర్కార్ భావిస్తే, అది వారి పొరపాటే! యువత మేల్కొంది. ఎటువంటి తీవ్ర పరిణామాలనైనా ఎదుర్కోవడానికి సీజేపీ



సభ్యులు సిద్ధంగా ఉన్నారు. మేము (సీజేపీ అగ్రనాయకులను ఉద్దేశించి) ఉన్నా లేకపోయినా హక్కులు, భవిష్యత్తు కోసం పోరాటాన్ని కొనసాగించాలని అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. జైలు శిక్షనైనా లేదా అంతకంటే దారుణమైన పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి మేము ఎప్పుడూ సిద్ధమే. కానీ కేంద్ర ప్రభుత్వం అలా చేస్తే అది పెద్ద తప్పిదం అవుతుంది. యువత దీనిని సహించదు. రాబోయే నిరసన కోసం భారీ జన సమీకరణ జరగాలి. నిరసనలు కొనసాగాలి. అక్టోబర్ 10 నుంచి ప్రారంభమయ్యే ఈ ఉద్యమంలో అత్యంత భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనేలా చూడాలి" అని సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ పేర్కొన్నారు.అక్టోబర్ 10న దేశమంతా కదులుతుంది : అభిజీత్ దీప్కే

మరోవైపు, కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే మండిపడ్డారు. అక్టోబర్ 10న నిరసన తెలిపేందుకు దేశమంతా సిద్ధంగా ఉన్నప్పుడు, ఆయన ఎంత మందిని అరెస్టు చేస్తారని ప్రశ్నించారు. "అమిత్ షా మీరు ఎంత మందిని అరెస్టు చేస్తారు? అక్టోబర్ 10న దేశమంతా కదులుతోంది" అని సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో దీప్కే పోస్ట్ పెట్టారు. ముంబయిలో నిరసన ప్రదర్శనకాగా, ఇటీవల ముంబయిలోని శివాజీ పార్కులో సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండ్ చేస్తూ వేలాది మందితో భారీ నిరసన ప్రదర్శన చేపట్టింది కాక్రోచ్ జనతా పార్టీ. అనంతరం ఓ కీలక ప్రకటన చేసింది. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయకపోతే అక్టోబర్? 10న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద మరోసారి పెద్ద ఎత్తున నిరసనకు దిగుతామని పేర్కొంది. అందుకోసం దేశం నలుమూలల నుంచి నిరసనకారులు దిల్లీకి తరలివస్తారని వెల్లడించి ంది. ఈ శాంతియుత ఆందోళనలో ప్రజలు, పౌరులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరింది. "జ్ఞానేశ్? కుమార్ తన పదవికి రాజీనామా చేయకపోతే అక్టోబర్ 10న భారతదేశ నలుమూలల నుంచి దిల్లీకి పాదయాత్ర చేసి జంతర్ మంతర్ వద్ద నిరసన తెలియజేస్తాం. దారిలో ఎక్కడైనా దిల్లీ పోలీసులు మమ్మల్ని అడ్డుకుంటే, వారు ఎక్కడైతే ఆపుతారో అదే మాకు జంతర్ మంతర్ అయిపోతుంది. వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తోందని ఆరోపించారు. ఈ నిరసన కార్యక్రమానికి ఇండియన్ యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు ఉదయ్ భాను చిబ్ నాయకత్వం వహించారు.

## మమతా బెనర్జీ మెడికల్ రికార్డులు బయటపెట్టిన ఆస్పత్రులకు లీగల్ నోటీసులు



**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ మాజీ సీఎం మమతా బెనర్జీతరఫున న్యాయవాది.. ఎస్-ఎస్‌కేఎం ఆస్పత్రితో పాటు బంగుర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ న్యూరోసైన్సెస్‌కు లీగల్ నోటీసులు జారీ చేశారు. దీదీకి చెందిన 2021 నాటి మెడికల్ రికార్డులను అనుమతి లేకుండా రిలీజ్ చేసిన కేసులో ఆ ఆస్పత్రులకు నోటీసు ఇచ్చారు. 2021 నందిగ్రామ్ ఎన్నికల ప్రచారంలో తన కాలుకు గాయమైనట్లు మమతా బెనర్జీ ఫేక్ మెడికల్ రిపోర్టు రిలీజ్ చేసిందని ప్రస్తుత సీఎం సువేంధు అధికారి ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. రెండు రోజుల క్రితం ఓ ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతూ... మమతా బెనర్జీ కాలుకు ఫ్రాక్చర్ కాలేదని, రేడియాలజీ డిపార్ట్‌మెంట్ ఇచ్చిన ఫేక్ రిపోర్టును ఆయన మీడియాకు చూపించారు.2021 అసెంబ్లీ ఎన్నికల సమయంలో మమతా ఆడిన నకిలీ నాటకం గుట్టు విప్పుతామని అధికారి పేర్కొన్నారు. సీఎం సువేంధు వ్యాఖ్యల నేపథ్యంలో.. మమతా బెనర్జీ లాయర్ ఆర్కా నాగ్.. బంగుర్ ఆస్పత్రి డైరెక్టర్‌కు, ఎస్ఎస్కేఎం సూపరింటెండెంట్‌కు నోటీసును ఈమెయిల్ చేశారు. తమ క్లయింట్‌కు చెందిన మెడికల్ రికార్డులు ఎలా సీఎం సువేంధు అధికారి వద్దకు వెళ్లాయో చెప్పాలని కోరారు. ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శికి కూడా నోటీసు కాపీని పంపారు. ఒకవేళ అధికారికంగా మెడికల్ రికార్డులను తీసుకున్నా.. ఆ విషయాన్ని పబ్లిక్‌గా చెప్పడం సరి కాదు అని లాయర్ తన నోటీసులో పేర్కొన్నారు. బయట పెట్టిన మెడికల్ రికార్డులు.. ఒరిజినలా కాదా అని వెల్లడించాలని లాయర్ కోరారు.

## ఒక ప్రధాని జెన్‌జీకి ఓటు హక్కు ఇచ్చారు- మరొకరు దాన్ని లాక్కోవాలని చూస్తున్నారు : మోదీపై కాంగ్రెస్ ఫైర్



**న్యూ ఢిల్లీ :**ఎస్ఐఆర్ ప్రక్రియపై వివాదం నెలకొన్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యంగా కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఒక ప్రధాని (రాజీవ్ గాంధీని ఉద్దేశించి) జెన్‌జీకి ఓటు హక్కు ఇచ్చారని, మరొకరు (మోదీ) దానిని లాక్కోవాలని చూస్తున్నారని మండిపడింది. యువత ఆశలను, ఆకాంక్షలను దెబ్బతీసి వారికి భయపడే ప్రధాని నరేంద్ర మోదీ అని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు."ఇది ఇద్దరు ప్రధానుల కథ. ఒక ప్రధాని (రాజీవ్ గాంధీ) 1988 డిసెంబరులో జరిగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రాజ్యాంగంలోని ఆర్టికల్ 326ను సవరించి ఓటు హక్కు కనీస వయసును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించారు. ఆయన యువతకు సాధికారత కల్పించిన ప్రధాని. మరో ప్రధాని (నరేంద్ర మోదీని ఉద్దేశించి) జెన్‌జీ ఓటర్లు నమోదు కాకుండా ఉండేందుకు 2024 నుంచి ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణలను (రూా=) నిలిపివేశారు. ఈ ప్రధాని యువత ఆశలు, ఆకాంక్షలను నాశనం చేశామని భయపడుతున్నారు. ఒక ప్రధాని జెన్ జీకి ఓటు హక్కు ఇచ్చారు. మరొకరు అక్రమ మార్గాల ద్వారా ఆ ఓటు హక్కును లాక్కోవాలని నిశ్చయించుకున్నారు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# జ్ఞానేశ్ కుమార్ సీఈసీగా కొనసాగే నైతిక హక్కు కోల్పోయారంటూ కాంగ్రెస్ ఆరోపణ

**న్యూ ఢిల్లీ :**భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ గా కొనసాగే నైతిక హక్కును జ్ఞానేశ్ కుమార్ పూర్తిగా కోల్పో యారని కాంగ్రెస్ తీవ్ర విమ ర్శలు చేసింది. తక్షణమే ఆయన రాజీనామా చే యాలని డిమాండ్ చేసింది. ఓటు హక్కుపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ చేసిన తాజా వ్యాఖ్యలను ఉటంకిస్తూ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ లో ఓ పోస్టు షేర్ చేశారు. సీఈసీ రాజ్యాంగాన్ని అక్షరపరంగా, స్ఫూర్తిపరంగా ఉల్లంఘించారని న్యాయమూర్తి వ్యాఖ్యలతో రుజువు అవుతోందని ఆయన ట్వీట్‌లో పేర్కొన్నారు. అలాగే ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ఇచ్చే చట్టవిరు ద్ధమైన ఆదేశాలను అమలు చేయగల సామర్థ్యం ఉన్న జ్ఞానేశ్ కుమర్ ఇప్పుడు దేశానికి భారంగా మారారని విమర్శించారు.'సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి జస్టిస్ ఉజ్జల్ భూయాన్ పౌర హక్కుల పరిరక్షణకు మద్దతుగా ఉన్నారు. ఓటు హక్కు అనేది రాజ్యాంగ మౌలిక స్వరూపంలో అంతర్భా గమని ఈ ధైర్యవంతుడైన న్యాయకోవిదుడు తన అభిప్రాయాన్ని బలంగా వ్యక్తం చేశారు. రాజ్యా ంగ అధికారి అయిన సీఈసీ స్వయంగా రాజ్యా ంగాన్ని అక్షరపరంగానూ, స్ఫూర్తిపరంగానూ ఉల్లంఘించారని ఇది రుజువు చేస్తుంది. జస్టిస్ భూయాన్ ఇంకా ఎన్నో విషయాలు చెప్పి, సీఈసీ బండారం బయటపెట్టారు. దీంతో జ్ఞానేశ్ కుమార్ తన పదవిలో కొనసాగడానికి ఉన్న నైతిక హక్కును పూర్తిగా కోల్పోయారు' అని జైరాం రమేశ్ పోస్టులో రాసుకొచ్చారు.



రెండో తరగతి పౌరులుగా మార్చినట్లవుతుంది

కాగా, ఆదివారం హైదరాబాద్?లోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమానికి సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జయ్ భూయాన్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, పౌరుల ఓటు హక్కుపై కీలక వ్యాఖ్యలు చేశారు. భారత పౌరులకు ఓటు అనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని, అయితే లక్షలాది మంది ఓట్లను తొలగించే ఏ ప్రక్రియను కూడా సమర్థించలేమని అన్నారు. ఓటుహక్కు ఉన్నవారు, లేనివారంటూ పౌరు లను రాజ్యాంగం రెండు వర్గాలుగా విభజించలేదని జస్టిస్ భూయాన్ వివరించారు. పౌరుల ఓటు హక్కును కాలరాయడం రాజ్యా ంగంలోని ఆర్టికల్ 326, 14ల ఉల్లంఘన కిందకే వస్తుందని అన్నారు. ఓటు హక్కు కోల్పోయి తీసేసి పౌరులను సొంత దేశంలోనే రెండో తరగతి పౌరులుగా మార్చినట్లు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

మరణించిన వారి విషయంలో తప్పితే ముందస్తు నోటీసులు ఇవ్వకుండా, వారి వాదన వినకుండా ఓటర్ల జాబితా నుంచి పేర్లనూ తొలగించే అధికారం ఏ వ్యవస్థకూ లేదని తేల్చి చెప్పారు. ఓటు హక్కు కేవలం చట్టబద్ధమైన హక్కు మాత్రమే కాదని, అది ప్రజాస్వామ్య పునాదులతో ముడిపడి ఉన్న రాజ్యాంగ హక్కు అని జస్టిస్ ఉద్ఘాటించారు. పౌరుడి శరీరం నుంచి ఆత్మను వేరు చేయలేనట్టే, ఒక పౌరుడి నుంచి ఓటుహక్కును విడదీయలేమని ఆయన వ్యాఖ్యానించారు. సరైన విచారణ లేకుండానే లక్షలమంది పేర్లను ఓట్ల జాబితా నుంచి తొలగించారంటూ సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై విమర్శలు వస్తున్న వేళ సుప్రీం న్యాయమూర్తి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. న్యాయమూర్తి చేసిన ఈ వ్యాఖ్యలను ఉటంకిస్తూ జైరాం రమేశ్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌పై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.అయితే జ్ఞానేశ్ కుమార్?ను సీఈసీగా సస్పెండ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్? ఇవాళ సుప్రీంకోర్టులో విచారణకు రానుంది. జ్ఞానేశ్ కుమార్? నేతృత్వంలోని ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయాలపై సందేహాలు వ్యక్తం చేస్తూ గతనెల 29న రాకేశ్ కుమార్ సింగ్ అనే వ్యక్తి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 32 కింద ఈ పిటిషన్ దాఖలు చేశారు.

# సీఈసీ రాజీనామా చేయాలి.. బ్యాలెట్ పేపర్లతోనే ఎన్నికలు: ఖర్గే, నారాయణ

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , ఎన్నికల కమిషన్ వ్యవహార శైలిపై ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నాయి. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ తరఫున 3 కీలక డిమాండ్లను లేవనెత్తగా, సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ కేంద్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ 3 కీలక డిమాండ్లఏఐసీసీ అధ్యక్షుడు మల్లి కార్జున ఖర్గే కాంగ్రెస్ పార్టీ తరఫున మూడు ప్రధాన డిమాం డ్లను ఉంచారు. కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, ఓటర్ల జాబితా సవరణ పేరుతో చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను తక్షణమే రద్దు చేయాలని, రాబోయే అన్ని ఎన్నికలను ఈవీఎంలతో కాకుండా కేవలం బ్యాలెట్ పేపర్ల ద్వారానే నిర్వహించాలన్న ఈ మూడు డిమాండ్లను ఖర్గే ప్రస్తావిం చారు.'ఈ మూడు డిమాండ్ల సాధన కోసం దేశవ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు, 'ఇండియా' కూటమి భాగస్వామ్య పక్షాలు రోడ్లపైకి వచ్చి పోరాడుతున్నాయి. ఈ ఉద్యమంలో పాల్గొంటున్న పౌర సమాజ సభ్యులకు, యువజన సంఘాలకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు ఇస్తుంది. ఢిల్లీ



ఆందోళనల సందర్భంగా మహిళా విలేకరులపై జరిగిన వేధింపులను తీవ్రంగా ఖండిస్తున్నాం. దేశంలో నిరంకుశ పాలకులు తీవ్ర భయాందోళనలో ఉన్నారు.' అంటూ మల్లికార్జున ఖర్గే తన సందేశంలో పేర్కొన్నారు.ఓట్ల చోరీతో పాటు జేబు చోరీకి తెగబడ్డారు: సీపీఐ నేత నారాయణమరోవైపు ఢిల్లీలో మీడియా సమావేశంలో మాట్లాడిన సీపీఐ సీనియర్ నాయకుడు నారాయణ, కేంద్ర ప్రభుత్వం, సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. కేరళలో ప్రారంభమైన ఈవ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిందని, ఎలక్షన్ సిస్టమ్‌లో జరుగుతున్న అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం తీవ్రమవుతోందన్నారు. వాడవాడలా సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని నారాయణ తెలిపారు.ఒకవైపు ఓట్ల చోరీకి పాల్పడుతూనే, మరోవైపు యూపీఐ ని ప్రవేశపెట్టి ప్రజల నుంచి కోట్లాది రూపాయలు వసూలు చేస్తూ బీజేపీ ప్రభుత్వం జేబు చోరీకి తెగబడిందని కూడా నారాయణ మండిపడ్డారు. గతంలో విద్యామంత్రి రాజీనామాతో ప్రధాని మోదీ గండం నుంచి బయటపడ్డారని, అయితే ఇప్పుడు ఈ సీఈసీ వ్యవహారం నేరుగా ప్రధాని మోదీ మెడకే చుట్టుకునే పరిస్థితి కనిపిస్తోందని నారాయణ వ్యాఖ్యానించారు.

## విమానానికి సర్టిఫికేషన్ కోసం లంచం డిమాండ్.. డీజీసీఏ అధికారి, విమానయాన సంస్థ డైరెక్టర్ అరెస్ట్




**చెన్నై:** విమానం ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికేషన్ కోసం, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారి లంచం డిమాండ్ చేశారు. ఒక విమానయాన సంస్థ డైరెక్టర్ నుంచి రూ.2.5 లక్షలు తీసుకున్నారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దృష్టికి ఇది వెళ్లింది. ఈ నేపపథ్యంలో డీజీసీఏ అధికారితో పాటు విమానయాన సంస్థ డైరెక్టర్‌ను అరెస్ట్ చేసింది. తమిళనాడు రాజధాని చెన్నైలో ఈ సంఘటన జరిగింది. ఏక్వి ఎయిర్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన ఒక ట్రైనింగ్ ఫ్లైట్‌కు ఎయిర్‌వర్తినెస్ సర్టిఫికేషన్ సంబంధించి చెన్నై డీజీసీఏ డిప్యూటీ డైరెక్టర్ (ఎయిర్‌వర్తినెస్) సుశీల్ కుమార్ గార్గ్ లంచం డిమాండ్ చేశారు. ఇది సీబీఐ దృష్టికి వెళ్లింది.కాగా, ఆ విమానయాన సంస్థ డైరెక్టర్ సచిన్ కేశవ్ భానే నుంచి డీజీసీఏ అధికారి సుశీల్ కుమార్ గార్గ్ రూ.2.5 లక్షలు లంచం తీసుకుంటుండగా సీబీఐ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ నేపథ్యంలో వారిద్దరిని అరెస్ట్ చేశారు. విమానాల ఎయిర్ వర్తినెస్ సర్టిఫికేషన్‌లో అనుచిత సహాయం అందించినందుకు ప్రతిఫలం ఆశించడం, చట్టవిరుద్ధంగా లంచం డిమాండ్ చేసి స్వీకరించడం వంటి ఆరోపణలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అర్ధరాత్రి 500 మంది విద్యార్థులకు హెయిర్ కట్.. గవర్నమెంట్ రెసిడెన్షియల్ స్కూల్‌లో దారుణం..!

**మహారాష్ట్ర :**ఓ ప్రభుత్వ పాఠశాల యాజమాన్యం అర్ధరాత్రివేళ 500 మంది విద్యార్థులకు బలవంతంగా హెయిర్ కట్చేసింది. ట్రిమ్మర్‌లలో ఛార్జింగ్ అయిపోవడంతో కొందరికి సగం కటింగ్ చేసి వదిలేశా రు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో పాఠశాల యాజమాన్యం తీరుపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతు న్నాయి. మహారాష్ట్ర లోని చంద్రాపూర్ జిల్లా జంభుల్‌ఘాట్ ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఈ చర్యపై విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా విద్యార్థులకు నిద్రచెడగొట్టి మరీ ఆదరాబాదరాగా ఈ చర్యకు పాల్పడటంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఘటనపై పాఠశాల సూపరింటెండెంట్ ప్రశాంత్ మేశ్రామ్ స్పందిస్తూ.. విద్యార్థుల మేలు కోసమే ఈ నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. వర్షాకాలంలో వారి జుట్టు కత్తిరించలేదని, ఎండల కారణంగా బయట ఆడుకుని సరిగా తలస్నానం చేయకపోవడంతో చుండ్రు, ఇతర చర్మ సమస్యలు పెరిగాయని తెలిపారు. అందుకే ఈ చర్య తీసుకున్నామని చెప్పారు. సగం కత్తిరించిన ఫొటోలు వైరల్ కావడంతో విమర్శలు వచ్చాయని, విమర్శలు మరింత పెరుగవద్దనే ఉద్దేశంతోనే అర్ధరాత్రి కటింగ్‌లు పూర్తిచేయాల్సి వచ్చిందని తెలిపారు.



## '15ఏళ్లలో దేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు'

భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిదని కొనియాడారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఈ మేరకు సోమవారం దిల్లీలో ప్రధానమంత్రి మోదీ, స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్ సమావేశమై ద్వైపాక్షిక చర్చలు చేపట్టారు. కీలక రంగాల్లో ద్వైపాక్షిక సహకారాన్ని మరింత పటిష్టం చేసేలా అవగాహన ఒప్పందాలు (వీశీఖం) చేసుకున్నారు. రాబోయే 15 ఏళ్లలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడులు, పది లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలు లక్ష్యంగా ప్రతిష్టాత్మక ఆర్థిక రోడ్‌మ్యాప్‌ను ఆవిష్కరించారు. స్విస్ అధ్యక్షుడు గై పార్మెలిన్‌తో ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు."భారత్- స్విట్జర్లాండ్ స్నేహం శతాబ్దాల నాటిది. ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు, అధునాతన సాంకేతికత నేడు మన పునాదికి బలమైన స్తంభాలుగా ఉన్నాయి. నేటి శిఖరాగ్ర సమావేశంతో మన భాగస్వామ్యానికి కొత్త వేగాన్ని, కొత్త శిఖరాలను అందించబోతున్నాం. ఇది పెట్టుబడి, ఆవిష్కరణ, ఉద్యోగాలు, పరస్పర శ్రేయస్సు కోసం రూపొందించిన ఒక ప్రతిష్టాత్మక ప్రణాళిక. దీనితో రాబోయే 15 ఏళ్లలో భారతదేశంలో 100 బిలియన్ డాలర్ల పెట్టుబడి, 10 లక్షల ప్రత్యక్ష ఉద్యోగాలను సాధిస్తాం. స్విట్జర్లాండ్‌లో భారతదేశ ఎగుమతులకు మార్కెట్?ను పెంచడానికి, రెండు దేశాల మధ్య పెట్టుబడులను మరింత సులభతరం చేయడానికి మేము అనేక ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నాం. దీనివల్ల స్విట్జర్లాండ్‌కు భారతదేశ వ్యవసాయ, ఫార్మా, వస్త్ర, ఇంజినీరింగ్ వస్తువుల ఎగుమతి పెరుగుతుంది. అదే సమయంలో బయోటెక్, లైఫ్ సైన్సెస్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి భారతదేశంలోని ముఖ్యమైన రంగాల్లోకి కొత్త స్విస్ పెట్టుబడులను ఆకర్షిస్తాం. ప్రజల మధ్య సంబంధాలే మన భాగస్వామ్యానికి అతిపెద్ద బలం. ఈ రోజు సంతకం చేసిన మైగ్రేషన్ అండ్ మొబిలిటీ పార్టనర్‌షిప్ అగ్రిమెంట్, యంగ్ ప్రొఫెషనల్స్ అగ్రిమెంట్‌తో స్విట్జర్లాండ్‌లో భారతీయ విద్యార్థులు, పరిశోధకులకు అనేక కొత్త అవకాశాలు లభిస్తాయి."ప్రజాస్వామ్య విలువలు, చట్టబద్ధమైన పాలన, సంప్రదింపులు, దౌత్యం పట్ల భారత్?- స్విట్జర్లాండ్ ఒకే విధమైన నిబద్ధతను పంచుకుంటున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని పెంపొందించడానికి ఇరు దేశాలు తమ సహకారాన్ని కొనసాగిస్తాయని అభిప్రాయపడ్డారు. పెరుగుతున్న అంతర్జాతీయ సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రపంచ సంస్థల్లో భావిస్తున్నాయని వ్యాఖ్యానించారు.



# సంపాదకీయం

## 2050 నాటికి వృద్ధ భారతం



ఒకప్పుడు భారతదేశాన్ని ప్రపంచం యువదేశంగా అభివర్ణించింది. విస్తారమైన యువ జనాభా, పనిచేసే వయస్సులో ఉన్న ప్రజల సంఖ్య, వేగంగా విస్తరిస్తున్న ఆర్థిక వ్యవస్థ– ఇవన్నీ భారతదేశానికి జనాభాపరమైన బలాలుగా భావించాం. కానీ కాలం మారుతోంది. జననాల రేటు తగ్గుతోంది. ఆయుర్దాయం పెరుగుతోంది. కుటుంబ పరిమాణం కుదుస్తోంది. ఫలితంగా యువ భారతం క్రమంగా వృద్ధ భారతంగా రూపాంతరం చెందుతోంది. సంపన్న దేశంగా ఎదగక ముందే వృద్ధ దేశంగా మారుతున్నామా? అనే ప్రశ్న ఇప్పుడు కేవలం ఆందోళన కాదు; దేశ భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రశ్నగా మారుతోంది. భారతదేశంలో 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సున్న వారి సంఖ్య 2011 జనగణన ప్రకారం 10.38 కోట్లు. 2021 నాటికి ఈ సంఖ్య సుమారు 13.79 కోట్లకు చేరినట్లు ప్రభుత్వ అంచనాలు సూచిస్తున్నాయి. 2031 నాటికి ఇది 19.38 కోట్లకు చేరవచ్చని అంచనా. సాధారణ జనాభా పెరుగుదలతో పోలిస్తే వృద్ధుల జనాభా మరింత వేగంగా పెరుగుతున్నదే ఈ మార్పుకు ప్రధాన సంకేతం. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాల ప్రకారం 2050 నాటికి భారతదేశంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య మొత్తం జనాభాలో 20 శాతానికి పైగా ఉండవచ్చు. అంటే దాదాపు ప్రతి ఐదుగురు భారతీయుల్లో ఒకరు వృద్ధులై ఉండే పరిస్థితి ఏర్పడవచ్చుమరో అంచనా ప్రకారం 2050 నాటికి దేశంలో 60 ఏళ్లు పైబడిన వారి సంఖ్య సుమారు 34.6 కోట్లకు చేరవచ్చు. 80 ఏళ్లు పైబడిన అత్యంత వృద్ధుల సంఖ్య కూడా వేగంగా పెరగనుంది. అంటే రాబోయే కాలంలో సమస్య కేవలం వృద్ధుల సంఖ్య పెరగడం కాదు; దీర్ఘకాలిక వైద్యం, సంరక్షణ, ఆర్థిక భద్రత, ఒంటరితనం, వికలాంగత, మానసిక ఆరోగ్యం వంటి అనేక అంశాలు దేశం ముందుకు రానున్నాయి. భారత జనాభా మార్పు వెనుక ప్రధాన కారణం తగ్గుతున్న సంతానోత్పత్తి రేటు. 2025లో భారతదేశ మొత్తం సంతానోత్పత్తి రేటు ప్రతి మహిళకు సగటున 1.9 గా ఉందని ఐక్యరాజ్యసమితి జనాభా నిధి గణాంకాలు సూచిస్తున్నాయి. తరాల స్థాన భర్తీకి అవసరమైన 2.1 స్థాయి కంటే ఇది తక్కువ. మరోవైపు వైద్య సదుపాయాలు మెరుగుపడటం, శిశు మరణాలు తగ్గడం, ఆయుర్దాయం పెరగడంవల్ల వృద్ధుల సంఖ్య పెరుగుతోంది. ఒకవైపు పుట్టే పిల్లల సంఖ్య తగ్గుతుండగా, మరోవైపు ఎక్కువకాలం జీవించే వారి సంఖ్య పెరుగుతోంది. ఈ రెండు పరిణామాలు కలిసి భారతదేశ వయస్సు నిర్మాణాన్ని సమూలంగా మార్చుతున్నాయి. ఇది అభివృద్ధికి వ్యతిరేకమైన పరిణామం కాదు. ప్రజలు ఎక్కువకాలం ఆరోగ్యంగా జీవించడం నిజానికి వైద్య, సామాజిక పురోగతికి సంకేతం. ప్రస్తుతం పనిచేసే వయస్సులో ఉన్న జనాభా పెద్ద సంఖ్యలో ఉంది. ఈ దశలోనే విద్య, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక భద్రత రంగాల్లో భారీగా పెట్టుబడులు పెట్టాలి. ఎందుకంటే ఈ రోజు పనిచేస్తున్న యువతే రేపటి వృద్ధ భారతానికి ఆర్థిక ఆధారం. వృద్ధాప్యం వచ్చిన తర్వాత దాని గురించి ఆలోచించడం ఆలస్యం. వృద్ధాప్య దేశానికి పునాది యువ దశలోనే పడుతుంది. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి అంచనాల ప్రకారం 2046 నాటికి భారతదేశంలో వృద్ధుల సంఖ్య 0– 15 ఏళ్ల పిల్లల సంఖ్యను మించవచ్చు.ఇది భారత జనాభా చరిత్రలో ఒక కీలక మలుపు. దేశం ఇప్పటి నుంచే దీనికి సిద్ధం కావాలి. జనాభా పరంగా ప్రపంచంలో అగ్రస్థానంలో ఉన్న భారత్‌కు ఇప్పుడు మరో పరీక్ష ఎదురవుతోంది. అది కేవలం ఎక్కువ జనాభాను నిర్వహించడం కాదు; మారుతున్న జనాభా నిర్మాణాన్ని సమర్థంగా నిర్వహించడం. దేశ అభివృద్ధిని ఇకపై కేవలం స్థూల దేశీయోత్పత్తి వృద్ధిరేటుతో కొలవడం సరిపోదు. ఒక దేశం తన వృద్ధ పౌరులకు ఎంత భద్రత, ఆరోగ్యం, గౌరవం, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పిస్తుందన్నదీ అభివృద్ధికి కొలమానంగా మారాలి. వృద్ధాప్యం భవిష్యత్తు సమస్య కాదు; అది ఇప్పటికే ప్రారంభమైన వర్తమాన వాస్తవం. సంపద పెరగకముందే వృద్ధాప్యం రావడం తప్పనిసరిగా విషాదం కాదు. కానీ సంపద సృష్టించే సమయంలో వృద్ధాప్యానికి సిద్ధం కాకపోవడమే అసలు ప్రమాదం. భారతదేశం యువ భారతం అనే గతపు గుర్తింపును మాత్రమే నమ్ముకుని ముందుకు సాగలేం. రేపటి వృద్ధ భారతంను దృష్టిలో పెట్టుకుని ఈ రోజే ఆరోగ్యం, పింఛన్లు, దీర్ఘకాలిక సంరక్షణ, ఉపాధి, సామాజిక భద్రత, పట్టణ ప్రణాళిక, కుటుంబ సహాయక వ్యవస్థలకు కొత్త రూపకల్పన చేయాలి. లేకపోతే ప్రపంచంలోనే అతిపెద్ద జనాభా కలిగిన భారత్– సంపన్న దేశంగా మారే ముందే వృద్ధాప్య దేశంగా మారిన విరోధాభాసాన్ని ఎదుర్కోవాల్సి రావచ్చు. కాబట్టి ఇప్పటి నుంచే మేల్కొని, జనాభా మార్పును భారంగా కాకుండా ముందస్తు ప్రణాళికకు సంకేతంగా చూడాలి. యువభారతం నిర్మాణంతోపాటు గౌరవప్రదమైన వృద్ధ భారత నిర్మాణానికి కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలి. అదే సమగ్ర అభివృద్ధికి నిజమైన అర్థం.

## హింస తప్ప మరేమున్నది?



గత 600 సంవత్సరాలుగా పాశ్చాత్య రాజ్యాల కూటమి తక్కిన ప్రపంచ దేశాలపై హింస సాగించనిది ఎప్పుడు? భూభాగాల కోసం, వనరుల కోసం, బానిసల కోసం, మార్కెట్ల కోసం, ఆధిపత్యాల కోసం. యుద్ధాలు జరిగినప్పుడు, జరగని సమయాలలోనూ. తమ మధ్య జరిగిన పరస్పర ఆధిపత్య యుద్ధాల కోసం కూడా ఇండియా సహా ఇతర దేశాల యువకులను బలవంతంగా సైన్యాలలో చేర్చుకుని బలిపెట్టనిది ఎన్నడు? గత 600 సంవత్సరాల ఘర్షణలు, యుద్ధాలలో ఎన్ని కోట్ల మంది వారి హింస వల్ల బలయ్యారు? వారి దోపిడీల వల్ల ఏర్పడిన కరువు కాటకాలకు, హింసకు బలైనది ఎందరు? వారు ప్రవచించే ప్రజాస్వామ్యమే ఒక వంచన, ఒక హింస కాదా? తమ నిరంతర దోపిడీకి ఒక ముసుగు కాదా? యథాతథంగా ప్రజాస్వామ్య భావన, ఆ వ్యవస్థలు అత్యద్భుతమైనవి. అవి ప్రజలు తమ మేలు కోసం మనస్ఫూర్తిగా కోరుకునేవి. పాశ్చాత్య తత్తవేత్తలు కూడా ఎంతో కూలంకషంగా నిర్వచించినవి.నక్సలైట్లు 'తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం' అని అంటే చాలా విమర్శలు వచ్చాయి. వారిని హింసావాదులన్నారు. అణచివేశారు. నిజమే. ప్రజాభిప్రాయాన్ని ప్రతిఫలించేందుకు ప్రజాస్వామికమైన ఓటింగ్ వ్యవస్థ ఉండగా అటువంటి మార్గం అక్కర లేదు. కాని ఒకసారి అంతర్జాతీయ దృశ్యాన్ని చూడండి. ప్రపంచంలో అతి గొప్ప ప్రజాస్వామ్యమని, అతి శక్తివంతమైన ప్రజాస్వామ్యమని చెప్పుకునే అమెరికా ఏమి చేస్తున్నది? ఇంకా మాట్లాడాలంటే, ఆధునిక ప్రజాస్వామ్యానికే పుట్టినిల్లు అని చాటుకునే బ్రిటన్ మొదలుకొని, పలు యూరోపియన్ రాజ్యాలు గత 600 సంవత్సరాలుగా చేస్తున్నదేమిటి? తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఆయుధాలను సమకూర్చుకోవటం, ఇతరులపై హింస సాగించటం మినహా మరేమున్నది? వారి చరిత్ర యావత్తూ హింసాత్మకమే.

# 'స్వచ్ఛఆటో'ను కాపాడుకుందాం

మన నగరాలలో నగరం విస్తృతిని బట్టి కొన్ని లక్షల సంఖ్య లో కార్మికులు మన గృహాలలోంచి వచ్చే చెత్త, రోడ్లపై ఉండే చెత్త, ఆఫీసుల్లో, కార్మాగారాలలో, హోటళ్లలో, రకరకాల దినసరి కార్యక్రమాల్లోంచి వచ్చే చెత్తను శుభ్ర పరుస్తుంటారు. రోడ్లపై పేరుకుపోయే దుమ్ము, ధూళినే కాకుండా అక్కడక్కడ పడి ఉన్న పిల్లి, ఎలుక, కుక్కలలాంటి జంతువుల కళేబరాలను తీసివేస్తుంటారు. ఎప్పుడైనా మన ఇంట్లోనుండి చెత్త తీసుకోకపోయినా, రోడ్లపై చెత్తచెదారం కనిపించినా, క్షేత్రస్థాయిలో చెత్తను తీసుకెళ్ళే కార్మికులపై ఆగ్రహం ప్రదర్శిస్తుంటాం. అప్పుడప్పుడు దాడులకు కూడా పాల్పడడం జరుగుతుంది. ఈ కార్మికులు చేసే ఈ పనిని అసహ్యించు కుంటాం. చెత్త అబ్బాయి, చెత్త ఆయన, చెత్త ఆమె అని చాలా అగౌరవంగా సంబోధిస్తుంటాం. కాని ఆ చెత్త శుభ్ర పరిచే వ్యవస్థ పనిచేసే తీరు ఏంటి, అందులో ప్రభుత్వం, మున్సిపాలిటీల పాత్ర ఎంత, కార్మికుల పాత్ర ఎంత అన్న విషయాలు మనం తెలుసుకోవలసిన అవసరం ఉంది.జంట నగరాలతోపాటు ఈ నగరాల చుట్టూ కొత్తగా విస్తరించిన ప్రాంతాలు, ఆధునిక కాలనీలలో చెత్త శుభ్రం చేసే వ్యవస్థ అమలులో ఉంది. ఇండ్లలోని చెత్తను, బస్తీలు, కాలనీలు, రోడ్లపై ఉండే చెత్తను ప్రతిరోజూ పొగుచేసి దాన్ని మున్సిపాలిటి నిర్దేశించిన స్థలాలో వేస్తారు. అక్కడ నుండి జిహెచ్ఎంసి లేక ప్రయివేటు కాంట్రాక్టర్ వాహనాల ద్వారా ఆ చెత్తను ప్రధాన డంపింగ్ ప్రదేశమైన జవహర్‌నగర్‌కు తరలిస్తారు. నగరంలో రోజూ రోడ్లు శుభ్రం చేసే పనిలో దాదాపు 20వేల మంది కార్మికులు పని చేస్తూ ఉంటారు. ఇందులో కేవలం, రెండువేల మంది మాత్రమే మున్సిపాలిటీ ద్వారా నియమింపబడి, ప్రభుత్వ నియమాల ప్రకారం జీతభత్యాలు పొందుతారు. తక్కిన వారంతా ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులు. వీళ్ళంతా ఒక డజను మంది కాంట్రాక్టర్ల అజమాయిషీలో పని చేస్తుంటారు. వీళ్ళే కాక, గృహాల నుండి ప్రతి రోజూ ఇంటింటికీ తిరిగి చెత్త తీసుకెళ్ళి డంపింగ్ ప్రదేశాలకు తరలించే కార్మికుల వ్యవస్థ కూడా ఒకటి ఉంది. వీళ్ళు ఎవరి అజమాయిషీలో పని చేయరు.30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం మూడు చక్రాల డబ్బా రిక్షాలు సరఫరా చేస్తే వాటిలో ఈ కార్మికులు గృహాలలోంచి చెత్తను తీసుకెళ్ళేవారు. ఇందులో కూడా కొందరు మున్సిపల్ ఉద్యోగులు, కొందరు ప్రైవేటు, ఔట్ సోర్సింగ్ కార్మికులు పనిచేసేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడు చక్రాల బండిలో చెత్త తరలించే కార్మికులకు సబ్సిడీ ఇచ్చి స్వచ్ఛ ఆటోలు, టిప్పర్లు ప్రభుత్వం అందచేసింది. దాదాపు 5000 డీజిల్‌తో నడిచే వాహనాలను దళిత, వెనుక బడ్డ కులాలకు ప్రభుత్వం సబ్సిడీ కింద, బ్యాంకుల నుండి రుణ సౌకర్యం కల్పించింది. సబ్సిడీ పోను మిగతా డబ్బు ఈ కార్మికులు, వాళ్ళు సేవలు అందిస్తున్న గృహ యజమానుల దగ్గరి నుండి తీసుకొనే డబ్బులోంచి, చెల్లించి ఆ వాహనాలకు సొంతదార్లు అయ్యారు. సరిగ్గా ఇదే సమయంలో రాంకీ ఎన్విరాన్ ఇంజినీరింగ్ లిమిటెడ్ అనే ప్రైవేటు సంస్థ వివిధ డంపింగ్ యార్డుల్లో పడేస్తున్న చెత్తను, డంపింగ్ కేంద్రం అయిన జవహర్‌నగర్‌కు తరలించేది. ఆ డంపింగ్ యార్డు నిర్వహణ విషయంలో 2009వ సంవత్సరంలో ప్రభుత్వం రాంఖీ సంస్థ తో ఒక ఒప్పందం



కుదుర్చుకుంది.తరవాత 2018 లో, 2022 లో రెండు పర్యాయాలు, ప్రభుత్వం రాంఖీ సంస్థతో ఒప్పందం పునరుద్ధరణ (రెన్యూవల్) చేసుకున్న సందర్భాలలో ఈ సంస్థ ప్రభుత్వం నుండి చాలా రాయితీలు రాబట్టుకుంది. రాంఖీ సంస్థ చెత్తనుండి తయారు చేసే విద్యుచ్ఛక్తిని, కంపోస్టు ఎరువును ఆ సంస్థనే అమ్ముకోవడానికి ప్రభుత్వం ఒప్పుకుంది. డంపింగ్ యార్డు స్థలం ప్రభుత్వమే తన ఆధీనంలో ఉన్న భూమిని సంస్థకు కేటాయిస్తానని ఒప్పుకుంది. ప్రస్తుతం జవహర్‌నగర్ ప్రధాన డంపింగ్ యార్డ్ కాకుండా, మేడ్చల్ –మల్కాజ్‌గిరి జిల్లాలో ఫతుల్లగూడ, కూకట్‌పల్లి మండలంలో, శంషగూడ, రంగారెడ్డి, గండిపేట మండలంలోని గంధంగూడలో ప్రభుత్వం కేటాయించిన భూముల్లో, రాంఖీ సంస్థ చెత్త నిర్వహణ కార్యక్రమంలో ఉంది. రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన జవహర్‌నగర్ డంపింగ్‌యార్డ్ వల్ల దాని చుట్టూ మూడు కిలోమీటర్ల పరిధిలో భూగర్భ జలాలు కలుషితమయ్యామని, వాయు కాలుష్యంతో భయంకరమైన దుర్గంధం వ్యాప్తిచెందడంతో ప్రజలు రోగాల బారినపడుతున్నారని గత సంవత్సర కాలంగా ఆ డంపింగ్ యార్డును మూసివేయాలని పెద్ద ఆందోళన జరుగుతుంది. దాని నిర్వహణ బాధ్యత ప్రైవేట ఏజెన్సీ రాంఖీ ఇంజినీర్స్ తీసుకున్న తర్వాతనే పరిస్థితులు ఇట్లా దిగజారాయని ప్రజలు అంటున్నారు.ప్రతి రోజూ దాదాపు 6,000 టన్నుల చెత్త నగరం, దాని చుట్టు పక్కల నివాసాల నుండి వెలువడుతుందని నివేదికలు తెలుపుతున్నాయి. 4,000 టన్నుల ఆహారం, తినుబండారాలకు సంబంధించిన మిగులు చెత్త, హోటళ్లు, రెస్టారెంట్లు, రోడ్లపై స్నాక్స్ అమ్మే టిఫిన్ సెంటర్లు, టిఫన్ బండ్ల నుండి వెలువడుతుంది.

గతంలో ఈ ఆహారానికి సంబంధించిన చెత్తను స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మికులే సేకరించేవారు. కానీ సంవత్సర కాలంగా రాంఖీ లారీలు ఈ ఆహారపు మిగులును తరలిస్తున్నాయి. ఈ ఆహారపు మిగులు పందులకు ఆహారంగానూ, కంపోస్ట్ ఎరువుల తయారీలోనూ వాడుతారు. దీన్ని అమ్మడం ద్వారా వచ్చే ఆదాయం రాంఖీ సంస్థ ఖాతాలోకే పోతుంది.గతంలో ఈ డబ్బులు కార్మికులు తీసుకునేవారు. ఇళ్ళలోంచి సేకరించే చెత్తలో లభించే ప్లాస్టిక్, ఇనుము, రాగి, ఇతర లోహాలు, పనికిరాని వస్తు సామగ్రిని, స్వచ్ఛ ఆటో కార్మికులు స్క్రాప్ వ్యాపారస్థులకు అమ్ముకొని కొంత ఆదాయం సంపాదించుకుంటారు. ఒక స్వచ్ఛ ఆటో, టిప్పర్‌పై డ్రైవర్‌తో సహా ఇద్దరు కార్మికులు పని చేస్తారు. ఈ సంవత్సరం జనవరి మాసంలో కేంద్ర ప్రభుత్వం సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు, మార్గదర్శకాలు తయారు చేసి చాలా వివరాలతో కూడిన డాక్యుమెంట్‌ను అన్ని రాష్ట్రాలకు పంపి, 36 నెలల్లో ఆ డాక్యుమెంట్‌లోని అంశాలను అమలు పర్చాలని ఆదేశాలు జారీ చేసింది. ఆ 80 పేజీల పత్రంలో రకరకాల వ్యర్థ పదార్థాలను శాస్త్రీయంగా ఎట్లా వేరు చేయాలి, రసాయన పదార్థాలు, హాస్పిటళ్ల నుండి వచ్చే మానవ శరీర భాగాలను, ఫ్యాక్టరీల నుండి వచ్చే రసాయన పదార్థాలు వగైరా ఎట్లా సేకరించాలి, ఏ పద్ధతిలో యార్డులో విసర్జించాలి అన్న విషయాలు వివరంగా ఉన్నాయి.కానీ, వివిధ వ్యవస్థల్లో సేకరించిన చెత్తను ఎట్లా రవాణా చేయాలి అన్న అంశానికి సంబంధించిన నియమాలు కానీ, వివరణలు కానీ లేవు. తెలంగాణ పభుత్వం, కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాల నెపంతో చెత్త తరలింపు వ్యవస్థను రాంఖీ ఎన్విరో ఇంజినీర్ ప్రైవేటు సంస్థకు అప్పచెప్పాలనే ఆలోచన చేస్తున్నది. అంటే స్వయం కృషితో, స్వయం ఉపాధి కార్మికులుగా సేవలందిస్తున్న దాదాపు 15000 మంది కార్మికులను వాళ్ళ స్వచ్ఛ ఆటో, టిప్పర్ వాహనాలలో సహా రాంఖీ ప్రైవేటు సంస్థకు అప్పచెప్పాలని, ఆ సంస్థతో చేసుకునే ఒప్పదంలో ఈ కార్మికులకు నెలవారీ జీతాలు, ఇంకా కొన్ని అంశాల ప్రస్తావన ఉండే లా చూస్తామని ప్రభుత్వం అంటుంది. అంటే ఎంతో కాలంగా కార్మికులు కష్టపడి నిర్మించుకున్న ఒక స్వయం జీవనోపాధి వ్యవస్థను ప్రైవేటు సంస్థకు ధారాదత్తం చేయడం అన్నమాట. ఆహారం వండుకొని, కూరలతో వడ్డించుకున్న ఒక విస్తరిని తమ నుండి లాక్కొని, ఒక సంస్థకు అందించడమే ఈ ప్రభుత్వ ఆలోచన అని కార్మికులు అంటున్నారు.ఈ మధ్య జరిగిన తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సమావేశంలో టిజిఎస్ నేత, ఎంఎల్‌సి, ప్రొ. కోదండరాం, స్వచ్ఛ కార్మికుల సామాజిక భద్రత, రక్షణ గురించి ప్రభుత్వం ఆలోచన తెలియచేయాలని కోరాడు. దానికి జవాబుగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు స్వచ్ఛ ఆటో, టిప్పర్ కార్మికులకు ప్రభుత్వంతో ఏమి సంబంధం లేదని, వాళ్ళ బాగోగులు చూసుకునే అంశం రాంఖీ సంస్థకే ప్రభుత్వం అప్పచెప్పిందని సమాధానమిచ్చారు. గత మూడు నెలలుగా, ప్రజలకు తమ సేవలు అందించుకుంటూనే, తమ స్వచ్ఛ ఆటో, టిప్పర్ వ్యవస్థను ప్రైవేటు కంపెనీ రాంఖీ ఇంజినీరింగ్ సంస్థకు ఇవ్వకూడదని, తమకు సామాజిక భద్రత, ప్రమాద బీమా, ఆరోగ్య రక్షణ వ్యవస్థ, మానవీయమైన పని పరిస్థితులు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. తమకు కొత్త ఎలక్ట్రిక్ వాహనాలు అందించాలని, పాత వాహనాల మరమ్మతులకు, డీజిల్ కోసం నెలకు కొంత డబ్బు ఇవ్వాలని కోరుతున్నారు. తామే ఎంతో కష్టపడి, తమ నిధులతోనే వాహనాలు ఖరీదు చేసి, ప్రజలకు సేవ అందిస్తున్న తమ స్వయం ఉపాధి ప్రక్రియ సంస్థను ఎట్టి పరిస్థితుల్లోను ప్రైవేటు కంపెనీకి అప్పచెప్పవద్దని కార్మికులు గొంతెత్తి నినదిస్తున్నారు. మరి, వారి సేవలను రోజూ పొందుతున్న వారిగా, పౌరులుగా మనం వారికి సంఘీభావం తెలుపుదామా!

# వర్షపాతం అంచనాల్లో పొరపాట్లు

భారత వాతావరణ శాఖ (ఐఎండి) అంచనాల్లో సంప్రదాయబద్ధంగా జాగ్రత్తగా, మితంగా వ్యవహరిస్తుండడంతో వాస్తవాలు బయటపడక పొరపాట్లు జరుగుతున్నాయి. ముఖ్యంగా వర్షపాతం లోటును అంచనా వేయడంలో కొంత అజాగ్రత్త కనిపిస్తోంది. రుతుపవనాలు ప్రారంభానికి ముందు ఏప్రిల్, మే నెలల్లో రెండు అంచనాలు విడుదల చేయడం పరిపాటి. అయితే ఈసారి రెండు అంచనాలు కూడా సంవత్సరం వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని స్పష్టంగా సూచించాయి. అయితే ప్రపంచ వ్యాప్తంగా ఎల్‌నినో చాలా బలంగా ఏర్పడుతోందని అంచనాలు ఉండడంతో, వర్షపాతం ఎంత తీవ్రంగా తగ్గుతుందనే ప్రశ్న వచ్చింది. చివరకు చూస్తే ఐఎండి వెల్లడించిన 'సాధారణం కంటే తక్కువ' వర్షపాతం (సగటులో 90 శాతం95 శాతం ) అంచనా వాస్తవ పరిస్థితితో పోలిస్తే చాలా జాగ్రత్తగా చేసిన అంచనా అని తేలింది.ఎందుకంటే ఐఎండి మోడళ్లు, ఇప్పటికే 'లోటు' వర్షపాతం (సగటులో 90 శాతం కంటే తక్కువ) ఉంటుందని సూచిస్తున్నాయి. అంటే ఐఎండి మోడళ్లు, వర్షాలు 90 శాతం కంటే తక్కువగా ఉండవచ్చని సూచించినప్పటికీ, అధికారికంగా మాత్రం 90 శాతం95 శాతం మధ్య ఉండొచ్చని కొంచెం సురక్షితమైన అంచనాను ప్రకటించింది. సెప్టెంబర్ 30న దేశ రుతుపవనాల సీజన్ ముగిసినట్టు ప్రకటించినప్పుడు, దేశవ్యాప్తంగా 759 మి.మీ వర్షపాతం నమోదైందని, సాధారణంగా కురవాల్సిన 869 మి.మీలో ఇది 87 శాతం మాత్రమేనని వాతావరణ శాఖ తెలియజేసింది. భూమధ్యరేఖ, పసిఫిక్ మహాసముద్రం వేడెక్కి భారత రుతుపవన వర్షాలు ఎల్‌నినో ప్రభావం వల్ల తగ్గిపోతుంటాయి.ఈ విధంగా ఎల్‌నినో సంవత్సరాల్లో వర్షపాతం ఎంతమేర తగ్గుతుందో ముందుగానే అంచనా వేయడం వాతావరణ శాఖకు సవాలుగా ఉంటోంది. అయితే వర్షపాతం తక్కువగా ఉంటుందని ముందే తెలిసినప్పుడు 'సాధారణం కంటే తక్కువ' అని కాకుండా 'లోటు/ తీవ్రంగా తక్కువ' అని హెచ్చరించి ఉంటే, తమ అంచనా మరింత ఖచ్చితమైనదని చెప్పుకునే అవకాశం ఉండేది. అందుకే ఐఎండి 'సాధారణం కంటే తక్కువ' అనే పదాన్ని ఎందుకు ఎంచుకుందో అర్థం చేసుకోవడం కష్టంగా ఉంది. ప్రస్తుతం ఐఎండి సాధించినది సాంకేతికంగా మాత్రమే ఒక విజయంగా చెప్పవచ్చు. ఐఎండి వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేసింది: తుది గణాంకం ఆ అంచనాకు దగ్గరగానే ఉన్నప్పటికీ, అంచనా చాలా ఖచ్చితమైనదని చెప్పడానికి 45 శాతం ఎర్రర్ మార్జిన్ కనిపిస్తోంది. నెలలవారీగా విశ్లేషిస్తే వర్షపాతం ఎంత ఉంటుందో అంచనా వేయడంలో వాతావరణ శాఖ ఎదుర్కొన్న సమస్య మరింత స్పష్టమవుతోంది. జూన్‌లో సాధారణ వర్షపాతంలో కేవలం 65 శాతం మాత్రమే నమోదైంది.కానీ ఐఎండి 92 శాతం వర్షపాతం ఉంటుందని అంచనా వేసింది.

అంటే వాస్తవ వర్షపాతం అంచనా కంటే చాలా తక్కువగా ఉంది. జులైలో వర్షపాతం 94 శాతం కంటే తక్కువగా ఉంటుందని అంచనా వేయగా, వాస్తవానికి అంచనా కంటే 1 శాతం పాయింట్ ఎక్కువ వర్షం కురిసింది. ఆగస్టులో సాధారణ వర్షపాతంలో 84 శాతం నమోదైంది. ఇది '94 శాతం కంటే తక్కువ' అనే అంచనాకు అనుగుణంగా ఉంది.

సెప్టెంబర్‌లో సాధారణ వర్షపాతంలో 92.4 శాతం నమోదైంది. ఇది '91 శాతం కంటే తక్కువ' అనే అంచనా కంటే కొంచెం ఎక్కువ. ఈశాన్య భారతంలో 'సాధారణ స్థాయి వర్షపాతం' ఉంటుందని అంచనా వేసింది. కానీ అక్కడ 1901 తర్వాత అత్యంత తక్కువ వర్షపాతం నమోదైంది. సాధారణం కంటే 26 శాతం తక్కువ. దక్షిణ భారతంలో వర్షపాతం సాధారణం కంటే 23 శాతం తక్కువగా నమోదైంది.మధ్యభారతం, వాయువ్య భారతంలో సాధారణం కంటే తక్కువగా వర్షపాతం ఉంటుందని ముందే అంచనా వేశారు. వాస్తవ ఫలితాలు కూడా దాదాపు ఆ అంచనాలకు దగ్గరగానే ఉన్నాయి. దీనికి పశ్చిమం నుంచి వచ్చే తుపాన్లు వంటి అవాంతరాలు, సముద్ర పరిస్థితులు కారణమయ్యాయి. మొత్తం రుతుపవనాల పరిస్థితిని కొంతవరకు ఐఎండి అంచనా వేయగలిగినా, ఏ నెలలో, ఏ ప్రాంతంలో ఎంత వర్షం పడుతుంది? అనే అంచనాలు కొన్నిసార్లు వాస్తవానికి భిన్నంగా ఉంటున్నాయి. పశ్చిమ అలజడులు అనే అదనపు ఉష్ణమండల వర్షాన్ని తెచ్చే వాతావరణ వ్యవస్థలు, రుతుపవనాల కాలంలో దేశంలో మరింత వర్షాన్ని కురిపిస్తున్నాయి. అదే సమయంలో దక్షిణ భారత దేశం ఎల్‌నినో వల్ల కలిగే వర్షపాతం మార్పులకు ఎక్కువగా ప్రభావితమవుతోంది. ఈ ప్రభావం ఖరీఫ్ సాగుపై పడింది.జులై 10 నాటికి గత ఏడాదితో పోలిస్తే ఖరీఫ్ విత్తనాలు వేయడంలో 16 శాతం వెనకబడి ఉండగా, సెప్టెంబర్ నాటికి ఆ తేడా 2 శాతం కంటే తక్కువకు తగ్గింది.

కర్ణాటకలో 100కు పైగా తాలూకాలను, మహారాష్ట్రలో 358 లో 265 తాలూకాలను కరువు ప్రభావిత ప్రాంతాలుగా ప్రకటించారు. అయితే దేశ వ్యాప్తంగా వర్షపాతం లోటు సుమారు 12 శాతం మాత్రమే ఉండగా, 'వ్యవసాయ కరువు'గా కేంద్రం పరిగణించడానికి 20 శాతం పరిమితి కంటే తక్కువ ఉండడం గమనార్హం. ఎల్‌నినో మరింత బలపడి అక్టోబర్ డిసెంబర్ మధ్య దేశం లోని చాలా ప్రాంతాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదు కావచ్చని ఐఎండి అంచనా వేసింది.

## కష్టాల నుంచి బయటపడేందుకు చేసే అనంత పద్మనాభ వ్రతం! 14 ఏళ్ల పాటు ఆచరించే ఈ వ్రతం విశిష్టత ఏంటో తెలుసా?




భయంకరమైన కష్టాల నుంచి కాపాడే అనంత పద్మనాభ స్వామి వ్రతం. అనంత పద్మనాభుని రూపంలో పూజలందుకునే శ్రీ మహా విష్ణువు. వనవాసం సమయంలో ధర్మరాజు ఆచరించి పోగొట్టుకున్న రాజ్యాన్ని తిరిగి పొందిన పవిత్ర వ్రతం.అనంత పద్మనాభ చతుర్థి ఎప్పుడు?

భాద్రపద శుక్ల చతుర్దశి నాడు శ్రీమహావిష్ణువు అనుగ్రహం కోసం అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారు. ఈ ఏడాది సెప్టెంబర్ 25, శుక్రవారం భాద్రపద శుద్ధ చతుర్దశి సందర్భంగా ఈ రోజునే అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని ఆచరించాలని పంచాంగకర్తలు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా అనంత పద్మనాభ స్వామి వ్రత విశిష్టతను, వ్రత విధానం గురించి తెలుసుకుందాం.

అనంత పద్మనాభ స్వామి వ్రత విశిష్టత

ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో శుక్ల పక్ష చతుర్దశి రోజున శ్రీ మహావిష్ణువును 'అనంత పద్మనాభుడు' రూపంలో పూజిస్తారు. భయంకరమైన కష్టాల్లో మునిగి ఇబ్బందులు అనుభవిస్తున్నప్పుడు వాటి నుంచి బయటపడటానికి ఈ అనంత పద్మనాభ వ్రతం ఆచరించడం తరతరాలుగా వస్తోంది. మహాభారతం కాలం నుంచే ఈ వ్రతం ప్రచారంలో ఉన్నట్లు తెలుస్తోంది. పూర్వం ఈ వ్రత మహాత్యాన్ని గురించి శ్రీకృష్ణుడు, ధర్మరాజుకు వివరించినట్లుగా భారతంలో వివరించి ఉంది. ఆనాటి నుంచి నేటి వరకు ఈ వ్రతాన్ని ఆచరించిన వారి అన్నీ కష్టాలు తొలగిపోయి, అష్టైశ్వర్యాలతో, సిరిసంపదలతో తులతూగుతారని, చివర్లో మోక్షం పొందుతారని నమ్మకం.అనంత పద్మనాభ స్వామి వ్రతాన్ని ఎలా ఆచరించాలి?

ఈ వ్రతాన్ని ఎవరైనా ఆచరించవచ్చు. వ్రతాన్ని ఆచరించేవారు ఈ రోజు సూర్యోదయం తోనే నిద్రలేచి నిత్యకృత్యాలు తీర్చుకుని శుచియై తలారా స్నానం చేసి ఇంటిని, పూజామందిరాన్ని శుభ్రం చేసుకోవాలి. పూజామందిరంలో ఈశాన్య దిశలో శుభ్రం చేసిన స్థలంలో మండపాన్ని ఏర్పాటు చేసుకోవాలి. ఈ మండపంలో దర్భలతో లేదా పిండితో, పూలతో పద్నాలుగు పడగల అనంత శేషుని స్వరూపాన్ని ఏర్పాటు చేసుకుని పూజకు సిద్ధం కావాలి.

కలశ స్థాపనఇలా తయారు చేసుకున్న అనంత శేషుని స్వరూపాన్ని ఒక కలశం మీద ఉంచి పూజిస్తారు. ఈ పవిత్ర కలశంలో గంగాజలం, కొద్దిగా పాలు, ఒక పోకచెక్క, ఓ వెండి నాణెం వేసి ఆపైన మామిడాకులు, కొబ్బరికాయ ఉంచి కలశాన్ని సిద్ధం చేసుకోవాలి. అనంతరం ముందుగా సిద్ధం చేసుకున్న అనంత శేషుని స్వరూపాన్ని ప్రతిష్ఠించి దీపారాధన చేసి పూజను ప్రారంభించాలి. సాధ్యమైనంత వరకు ఈ పూజను పురోహితుని సమక్షంలో ఆచరించడం శ్రేష్టమని పురాణాలు చెబుతున్నాయి. వ్రతాన్ని ఆచరించేవారు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉపవాసం ఉండి సాయంత్రం వ్రతం పూర్తయ్యాక ఉపవాసాన్ని విరమించడం సంప్రదాయం.

పద్నాలుగు సంఖ్యకు ప్రాధాన్యం

ముందుగా గణపతిని, నవగ్రహాలను పూజించిన తర్వాత యమునా పూజ చేయాలి. అనంతరం అనంతుడిని షోడశోపచారాలతో పూజించి ముందుగా సిద్ధం చేసుకున్న 28 అరిసెలు శ్రీ అనంత పద్మనాభ స్వామికి నైవేద్యంగా నివేదించి, వ్రత కథ చెప్పుకుని అనంత పద్మనాభ స్వామికి నమస్కరించి, అక్షింతలు తలపై వేసుకోవాలి. పూజ పూర్తయ్యాక వ్రతం చేయించిన బ్రాహ్మణుడికి 14 అరిసెలు దానంగా ఇచ్చి, మిగిలినవి వ్రతం ఆచరించిన వారు భక్తితో తినాలి. ఎరుపు రంగులో ఉన్న పద్నాలుగు పోరలతో తయారుచేసుకున్న తోరాన్ని చేతికి కట్టుకోవాలి. ఈ విధంగా 14 సంవత్సరాలు ఆచరించిన తర్వాత ఉద్యాపన చెప్పుకోవాలి.అనంత పద్మనాభ వ్రత ఫలం

14 సంవత్సరాల పాటు అనంత పద్మనాభ వ్రతం చేసుకుంటే భయంకరమైన కష్టాలు తొలగిపోతాయి. కటిక దరిద్రుడు కూడా ఆగర్భ శ్రీమంతుడిగా మారుతాడని పురాణాలు చెబుతున్నాయి. రానున్న అనంత పద్మనాభ వ్రతాన్ని మనమందరం కూడా జరుపుకుందాం సకల ఐశ్వర్యాలు పొందుదాం.ఓం నమో నారాయణాయ నమముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు ది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

## శాపవిమోచనం కలిగించే ఐరావతేశ్వరుడు- ఈ క్షేత్రం ఎక్కడుందో తెలుసా?



ఇంద్రుని వాహనమైన ఐరావతం దుర్వాస మహర్షి శాపంతో తన తెల్లని వర్ణాన్ని కోల్పోయి, దారాసురంలోని శివుడిని ఆరాధించి శాప విమోచనం పొందిందని స్థల పురాణం చెబుతుంది. శివారాధనతో ఐరావతం శాప విమోచనం పొందిన ఐరావతేశ్వర క్షేత్రం! యమధర్మరాజు సైతం శాపవిమోచనం పొందిన పుణ్య క్షేత్రం! యునెస్కోచే ప్రపంచ ప్రదేశంగా ఐరావతేశ్వరానికి గుర్తింపు!

### ఆలయాల క్షేత్రం కుంభకోణం

తన భక్తులను కష్టాల నుంచి బయట పడేయడానికి శివుడు అనేకసార్లు అనేక చోట్ల వెలిసాడు. అలాంటి ప్రదేశాలు నేడు పుణ్య క్షేత్రాలుగా విరాజిల్లుతున్నాయి. తమిళనాడులోని కుంభకోణం ఆలయాల నగరంగా గుర్తింపు పొందింది. ఒక్క కుంభకోణంలోనే దాదాపు 2 వేల ఆలయాలు ఉన్నాయంటే ఆశ్చర్యం అనిపిస్తుంది. ఇక్కడే ఐరావతేశ్వరం అనే అద్భుత శైవ క్షేత్రం ఉంది. ఇంద్రుని వాహనమైన ఐరావతం, యమధర్మరాజు శాప విమోచనం పొందిన ఈ పుణ్య ం వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.

### ఐరావతేశ్వరం ఎక్కడుంది?

ఐరావతేశ్వర దేవాలయం తమిళనాడులోని తంజావూరు జిల్లా, కుంభకోణం సమీపంలోని దారాసురం అనే పట్టణంలో వెలసి ఉంది. పరమేశ్వరుడు ఇక్కడ ఐరావతేశ్వరుడిగా వెలసి పూజలందుకుంటున్నాడు.

### ఆలయ చరిత్ర

కుంభకోణంలో వెలసిన ఐరావతేశ్వరం దేవాలయం 12వ శతాబ్దంలో చోళ రాజు రెండో రాజరాజ చోళులు నిర్మించారు. ఈ అద్భుతమైన ఆలయాన్ని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా కూడా గుర్తించింది.

### ఆలయ స్థల పురాణం

దేవేంద్రుని వాహనమైన ఐరావతం శ్వేత వర్ణంలో మెరిసి పోతుంటుంది! ఒకసారి దుర్వాస మహర్షికి ఈ ఐరావతం మీద పట్టలేనంత కోపం వచ్చిందట. అంతే! 'ఏ తెలుపు రంగుని చూసుకుని మురిసిపోతున్నావో, ఏ తెలుపు రంగు కారణంగా ఇతరులకంటే అధికుడినని భావిస్తున్నావో ఆ రంగు కోల్పోదువుగాక!' అంటూ శపించాడట. దుర్వాస మహర్షి ఇచ్చిన శాపం నుంచి విమోచనం పొందేందుకు ఆ దేవ గజం ఎన్ని చోట్ల తిరిగినా ప్రయోజనం లేకపోయింది. చివరికి ధరాసురంలోని పరమేశ్వరుని పూజించుకొని, అక్కడ ఉన్న కొలనులో స్నానం చేయగానే ఐరావతానికి తన శ్వేత వర్ణం తిరిగి వచ్చేసింది. ఈ గాథకు ప్రామాణికంగా ఆలయంలో ఇంద్రునితో సహా వేంచేసి ఉన్న ఐరావతం కనిపిస్తుంది. ఇంద్రుని ఐరావతానికి శాప విమోచనం కలిగించిన కారణంగా ఇక్కడ పరమేశ్వరుడు ఐరావతేశ్వరుడుగా పూజలందుకుంటున్నాడు.

### యమ తీర్థం

ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న కోనేరును యమ తీర్థంగా పిలుస్తారు. దీని వెనుక కూడా ఓ గాథ ఉంది. పూర్వం యమధర్మరాజు చేసిన ఒక పొరపాటు కారణంగా ఆయనకు తన శరీరమంతా మండుతున్నట్లుగా అవుతుంది. అప్పుడు ఆయన ఈ ఐరావతేశ్వర క్షేత్రానికి వచ్చి ఇక్కడి కోనేటిలో స్నానం చేసి ఐరావతేశ్వరుని పూజించగా శాపం నుంచి ఉపశమనం పొందినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. ఈ కోనేరు, స్వచ్ఛమైన కావేరీ జలాలతో నించి ఉంటుంది. ఆనాటి నుంచి ఈ కోనేరు 'యమ తీర్థం'గా ప్రసిద్ధి చెందింది.

### ఆలయ విశేషాలు

ఐరావతేశ్వర ఆలయం కళా, వాస్తు సంపదకు నిలయంగా ప్రసిద్ధి చెందింది. ఇందులో అద్భుతమైన రాతి శిల్పాలు ఉన్నాయి. అత్యద్భుతమైన శిల్పాల సూక్ష్మత, కళాత్మకతలో విశిష్టమైనది. గర్భాలయానికి ముందు ఉన్న మండపాన్ని తిరు మండపం అంటారు. రథం ఆకారంలో ఉండే ఈ మండపం కోణార్క సూర్య దేవాలయం నిర్మాణ శైలిని పోలి ఉంటుంది. గర్భాలయంలో ఐరావతేశ్వరుడు కొలువై ఉన్నాడు. ఇక్కడ మరో ప్రత్యేక ఆలయంలో పార్వతీదేవి పెరియ నాయకి అమ్మన్?గా కొలువై ఉంది.ఇతర ఉపాలయాలుఅద్భుతమైన రాతి కట్టడంతో అలరారే ఈ ఆలయంలో ఇంద్రుడు, అగ్ని, వరుణుడు, వాయుదేవుడు, బ్రహ్మ, సూర్యుడు, విష్ణువు, సప్తమాతృకలు, దుర్గాదేవి, సరస్వతి, లక్ష్మీదేవి, గంగాదేవి, యమున, సుబ్రహ్మణ్యస్వామి, గణేశుడు, మన్మథుడు, రతీదేవి తదితర దేవి దేవతలు ఆలయాలున్నాయి.

### సప్త మాతృకలు ఆలయాలు

ఐరావతేశ్వర ఆలయంలో గర్భాలయానికి నైరుతి మూలలో నాలుగు ఉపాలయాలతో ఒక మండపం కలదు. ఈ మండపంలో ఒకదానిలో యముని విగ్రహం ఉంది. ఈ ఉపాలయానికి సమీపంలో సప్తమాతృకల విగ్రహాలు చెక్కిన పెద్ద రాతి పలకలను దర్శించుకోవచ్చు.

### పూజోత్సవాలు

ఐరావతేశ్వర దేవాలయంలో ప్రతి రోజు జరిగే నిత్యపూజలతో పాటు ప్రతి సంవత్సరం మాఘ మాసంలో మహా శివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఉత్సవాలు, జాతర జరుగుతుంది. ఈ సందర్భంగా చుట్టు పక్కల రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వస్తారు.

### సంగీత మెట్లు

గర్భాలయ ప్రవేశ ద్వారం వద్ద ఉన్న మండపానికి చేరుకోవడానికి ఏర్పాటు చేసిన రాతి మెట్లకు ఒక ప్రత్యేకత ఉంది. ఈ మెట్లపై నడిచినా లేదా మెట్లను చేతితో తట్టినా సప్తస్వరాలైన "స-రి-గ-మ-ప-ద-ని" ధ్వనులు వినబడతాయి. సైన్స్‌కు సైతం అందని చోళుల శిల్పకళా చాతుర్యానికి ఇది ఒక నిదర్శనం. అందుకే ఈ మెట్లను "గాన మెట్లు" అని పిలుస్తారు.

### ఎలా చేరుకోవాలి?

కుంభకోణం నగరానికి అత్యంత సమీపంలో ఉన్న ఈ ఆలయానికి కుంభకోణం నగరం నుంచి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి. ఐరావతేశ్వర ఆలయాన్ని సందర్శించి ఐరావతేశ్వరుని భక్తి శ్రద్ధలతో పూజిస్తే కోల్పోయిన ఐశ్వర్యం తిరిగి సిద్ధిస్తుందని విశ్వాసం. మనం కూడా ఐరావతేశ్వర ఆలయాన్ని దర్శించి ఐశ్వర్యసిద్ధిని పొందుదాం.

ఓం నమః శివాయ!

## తలుపులు మూసినా దోమలు వస్తున్నాయా? - అసలు కారణం మీ ఇంట్లోనే ఉందట!



తలుపులు మూసినా, కిటికీలకు మెష్?లు పెట్టినా దోమలు ఎక్కడి నుంచి వస్తున్నాయో అర్థం కాదు. ఇక సాయంత్రం అయ్యిందంటే చాలు.. ఇంట్లో వాటి దండయాత్ర మొదలవుతుంది. నిజానికి దోమలను బయట ఎక్కడో వెతకాల్సిన అవసరం లేదని, ఇంటి ఆవరణలో పగిలిన కొబ్బరి చిప్పలు, కప్పుల్లో నిల్వ ఉండే నీరు, పూల కుండీ కింద ప్లేట్, పాత టైరు, మూతలేని నీటి ట్యాంకు, ఇవన్నీ దోమలకు ఆశ్రయాలే అంటున్నారు నిపుణులు.

ఎందెందు వెతికినా :పూల కుండీల కింద ప్లేట్లలో రెండు, మూడు రోజుల పాటు నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెడతాయంటున్నారు నిపుణులు.

ఓవర్?హెడ్? ట్యాంకులు, సింటెక్?లలో మూత సరిగా లేకపోతే దోమలకు కేంద్రాలుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, ఖాళీ డబ్బాల్లో నిలిచిపోయే వర్షపు నీటిలో దోమలు పెరిగే అవకాశం ఉందని చెబుతున్నారు.

ఫ్రిజ్? వెనుక ట్రేలో నీరు నిల్వ ఉంటే, అందులో దోమలు గుడ్లు పెట్టేందుకు ఆస్కారం ఉందని తెలియజేస్తున్నారు.

కూలర్లలో నీరు తరచూ మార్చకపోతే దోమలు పెరిగే ప్రమాదం ఉందని వివరిస్తున్నారు.

పక్షులు, పెంపుడు జంతువులకు పెట్టే నీటి పాత్రల్లో కూడా ఉంటాయని చెబుతున్నారు.

'ఏవండోయ్ శ్రీవారూ! వినండోయ్ శ్రీమతిగారూ!' - ఈ సింపుల్ టిప్స్?తో మరింత అనుబంధం!ప్రాణాలు తోడేస్తాయి :డెంగీ : అధిక జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, ప్లేట్?లెట్స్ తగ్గడంగున్యా : తీవ్రమైన కీళ్ల నొప్పులుమలేరియా : జ్వరం, వణుకు, బలహీనతఏం చేద్దాం :నీరు నిల్వ ఉండకుండా చూడాలి.ట్యాంకులకు మూతలు తప్పనిసరి.

పూల కుండీలలోని నీటిని తరచూ మార్చాలి.

పాత టైర్లు, ఖాళీ డబ్బాలు తొలగించాలి.

కిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

చిన్నారులు, వృద్ధులు దోమ తెరలు ఉపయోగించాలిసాయంత్రం పూర్తిగా శరీరాన్ని కప్పే దుస్తులు ధరించాలి.దోమల నియంత్రణకు మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం కాదు. ప్రతి కుటుంబం తమ ఇంటి చుట్టూ పరిశుభ్రత పాటించాలి. నీరు నిల్వ లేకుండా చూడడం అత్యంత ముఖ్యం. వారానికో రోజు ఇంటి చుట్టూ పరిశీలించి నీరు నిల్వ మందులు పిచికారీ చేయడం ఒక్కటే పరిష్కారం ఉన్న ప్రదేశాలను శుభ్రం చేయాలి. ఇంటి పైకప్పు, వెనుక భాగం, బాల్కనీ, పూల కుండీల్లో నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు తీసుకోఎకిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి. దోమల ఉత్పత్తికి ప్రత్యేకించి వర్షాకాలం ఎంతో అనుకూలం. ఈ సమయంలోనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలి. దోమల నియంత్రణకు చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు కూడా సహకరించాలి.- డాక్టర్ నిర్మలా గ్లోరి, ప్రధాన వైద్యాధికారిణి, విజయవాడ నగరపాలక సంస్థఇది మీకు తెలుసా? :నిల్వనీటిలో దోమ గుడ్డు పెట్టిన తరువాత లార్వా, ప్యూపా దశలు దాటి రోజుల వ్యవధిలోనే దోమగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు.పాత్ర అడుగున తడిగా ఉన్న మురికి, సన్నని నీటి పొరలోనూ దోమ గుడ్లు ఉండే అవకాశం ఉందని అంటున్నారు.

డెంగీ వ్యాధిని వ్యాపింపజేసే ఎడిస్? దోమ ఎక్కువగా ఇంటి పరికిటికీలకు మెష్?లు ఏర్పాటు చేయాలి.

సరాల్లోని స్వచ్ఛమైన నిల్వ నీటిలోనే పెరుగుతుందని తెలియజేస్తున్నారు.

చీూజు : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు

## 'ఉదయాన్నే వేడి నీళ్లు' - అనేక ఆరోగ్య సమస్యలు ఉన్నాయంటున్న వైద్యులు!

ఉదయాన్నే వేడినీళ్లు తాగితే చాలు! ఇక అంతా ఆరోగ్యమే అనే అపోహ చాలా మందిలో ఉంది. నిజానికి వేడి నీళ్లతో ఆరోగ్యం కాన్సెప్ట్ సరైందేనా? ఎన్ని నీళ్లు తాగాలి? ఎప్పుడు తాగాలి అనే విషయాలు చూద్దాం

వేడి నీళ్లు తాగడం చాలా మందికి రోజువారీ నియమంగా మారిపోయింది. ఆ అలవాటు ఆరోగ్యానికి మంచిదే, కానీ, కొందరు అవగాహన లేక తాగుతున్నారు. దీని వల్ల అనేక సమస్యలు వచ్చే అవకాశం ఉందని వైద్యులు చెప్తున్నారుఎక్కువ వేడి ఉన్న నీరు, రోజంతా తాగితే ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయన్న అపోహ పెరిగింది. కొవిడ్ తర్వాత ఈ అలవాటు ఎక్కువైంది. అందులో నుంచి బయటికి రావాలి. నీరు నోట్లో పోసుకోగానే నాలుక, లేదా పెదవులు కాలినట్లు, లేదా, మండినట్లు అనిపిస్తే అది తాగడానికి అనువైన ఉష్ణోగ్రత కాదని గ్రహించాలి.రోజంతా వేడినీరే తాగాల్సిన పనిలేదు. ఉదయం, రాత్రి భోజనం తర్వాత గోరు వెచ్చటి నీళ్లు తాగితే సరిపోతుంది. వేసవిలో అతిగా వేడినీరు తాగితే శరీరంలో ఉష్ణోగ్రత పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా 50 నుంచి 60 డిగ్రీల కంటే ఎక్కువ వేడి ఉన్న నీటిని తాగకూడదు. గటగటా తాగేయడం కాకకుండా సిప్ చేస్తూ లేదా నెమ్మదిగా గుటకలు వేస్తూ తాగాలి.

నిరంతరం అతి వేడి నీరు తాగడం వల్ల గొంతు నుంచి కడుపులోకి వెళ్లే ఆహార వాహిక కణజాలం దెబ్బతింటుంది. దీంతో దీర్ఘకాలంలో గొంతు సంబంధిత సమస్యలు తలెత్తుతాయి.



కడుపులో అల్సర్లు, గ్యాస్ సమస్యలు ఎక్కువ కావచ్చు. ద్రవాలను వడపోతే క్రమంలో మూత్రపిండాలపై అదనపు భారం పడుతుంది. అధిక వేడితో తాగితే నోటిలో సున్నితమైన పొరలు, నాలుక, చిగుళ్లు కాలే ప్రమాదం ఉంది. కణాలు దెబ్బతిని ఒక్కోసారి క్యాన్సర్?గా మారే అవకాశం ఉంది.

తాగే నీరు మరీ వేడిగా ఉండకూడదు. అలాగే అతిగా కూడా తాగకూడదు. సరైన ఉష్ణోగ్రతలో తీసుకున్నపుడే వేడి నీటి వల్ల పూర్తి ఆరోగ్యం చేకూరుతుంది.గోరు వెచ్చని నీరు తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. తిన్న ఆహారం వేగంగా అరిగేందుకు, మలబద్ధకం సమస్య తగ్గడానికి సహాయ పడుతుంది.

శరీర ఉష్ణోగ్రత స్వల్పంగా పెరిగి చెమట పడుతుంది. దీంతో వ్యర్థాలు బయటికి వెళ్తాయి. జలుబు, గొంతునొప్పి, వైరల్ ఇన్?ఫెక్షన్లు ఉన్నపుడు వేడి నీరు తాగితే గొంతులో శ్లేష్మం కరిగి ఉపశమనం కలుగుతుంది.

గోరు వెచ్చటి నీరు రక్త నాళాలను విస్తరించేలా చేసి రక్త ప్రసరణను సులభంగా జరిగేలా చేస్తుంది. ఉదయాన్నే ఖాళీ కడుపుతో గోరువెచ్చని నిమ్మరసం తాగడం వల్ల మెటబాలిజం వేగవంతమై కొవ్వు కరుగుతుంది.

# సచివాలయానికి నీటి కష్టాలు

- **తెలంగాణ సచివాలయానికి మంచినీళ్లు కట్**

**రూ.50 లక్షల బకాయిలు.. సచివాలయానికి వాటర్ క్యాన్లు కట్ ఉద్యోగులకు సొంతంగా నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి**



**హైదరాబాద్ అక్టోబర్ 5 హైదరాబాద్:** పాల నకే గుండెకాయ లాంటి తెలంగాణ సచివాలయంలో ఇప్పుడు విచిత్రమైన పరిస్థితి ఏర్పడింది. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం బిజీ బిజీగా ఉండే సచివాలయంలో పనిచేసే ఉద్యోగులు, సిబ్బందికి ఇప్పుడు తాగునీటి తిప్పలు వచ్చిపడ్డాయి. ఏళ్లుగా వాటర్ బిల్లులు బకాయిలుగా పేరుకుపోవడంతో సచివాలయానికి నీటిని సరఫరా చేసే ప్రైవేట్ కాంట్రాక్టర్లు వాటర్ క్యాన్ల సరఫరాను నిలిపివేసినట్లు సమాచారం. సచివాలయంలోని వివిధ శాఖల నుంచి లక్షల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉండగా.. నాలుగు ప్రైవేట్ ఏజెన్సీలకు కలిపి సుమారు రూ.50 లక్షల వరకు బకాయిలు ఉన్నట్లు తెలుస్తోంది. పాత బిల్లులు క్లియర్ చేస్తేనే తిరిగి నీటి సరఫరా చేస్తామని కాంట్రాక్టర్లు స్పష్టం చేసినట్లు సమాచారం. దీంతో సచివాలయంలోని ఉద్యోగులు, సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా పేషీల అధికారులు తమ వాటర్ క్యాన్లను తామే తెచ్చుకోవాలని ఉద్యోగులకు, సిబ్బందికి సూచించినట్లు తెలుస్తోంది. ప్రభుత్వ పాలనా కేంద్రంగా ఉన్న సచివాలయంలోనే మంచినీటి సరఫరా బకాయిల కారణంగా నిలిచిపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వానికి వేల కోట్ల బడ్జెట్ ఉన్నా, కనీసం తాగే నీటి బిల్లులు కూడా చెల్లించకపోవడం ఏంటని ఉద్యోగులు లోలోపల అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆ బకాయిలను విడుదల చేసి తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

# విజయవాడ ఉత్సవ్--2.0కు ప్రముఖులకు ఆహ్వానం

- **విజయవాడ ఉత్సవ్--2.0కు కేంద్ర మంత్రుల ఆహ్వానం గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్‌రెడ్డిలకు ఆహ్వానం ఢిల్లీ సీఎం రేఖా గుప్తాకు కూడా ఆహ్వానం అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్**



**విజయవాడ అక్టోబర్ 5:విజయవాడ:** నగర ంలో ఘనంగా నిర్వహిస్తున్న దసరా శరన్నవ రాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0 కార్యక్రమాలకు కేంద్ర మంత్రులు గజేంద్ర సింగ్ షెకావత్, కిషన్ రెడ్డిలతో పాటు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాను విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని ఆహ్వానించారు. ఎన్టీఆర్ జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ హరీష్ బాలయోగితో కలిసి వారిని కలిసిన కేశినేని చిన్ని.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దర్శనం చేసుకుని దివ్య ఆశీస్సులు పొందడంతో పాటు విజయవాడ నగర ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక, కళా వైభవాన్ని స్వయంగా ఆస్వాదించాలని కేంద్రమంత్రులతో పాటు ఢిల్లీ సీఎంను కోరారు. అక్టోబర్ 11 నుంచి 20 వరకు విజయవాడ ఉత్సవ్--2.0ను నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. పున్నమి ఘాట్, మాకినేని బసవపున్నయ్య స్టేడియం, సిద్ధార్థ కళాశాల ప్రాంగణాల్లో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. విజయవాడ ఉత్సవ్--2.0కు దేశవ్యాప్తంగా ప్రముఖులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించే ప్రక్రియ కొనసాగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పారిశ్రామిక వేత్తలను సైతం ఉత్సవాలకు ఆహ్వానిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో కేశినేని చిన్ని, సత్యకుమార్ యాదవ్, హరీష్ బాలయోగి కలిసి కేంద్ర మంత్రులతో పాటు ఢిల్లీ సీఎంను ఆహ్వానించడం ప్రాధాన్యం సంతరించుకుంది. విజయవాడ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వైభవాన్ని జాతీయ స్థాయిలో చాటిచెప్పేలా ఉత్సవాలను నిర్వహించడమే లక్ష్యంగా ఏర్పాట్లు సాగుతున్నాయి.

# సువేందు అధికారికి విజయవాడ ఉత్సవ్--2.0 ఆహ్వానం

- **సువేందు అధికారికి విజయవాడ ఉత్సవ్--2.0 ఆహ్వానం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు సీఎం సువేందు ఆహ్వానం రామ్మోహన్ నాయుడు చేతుల మీదుగా ఆహ్వాన పత్రిక**




**పశ్చిమ బెంగాల్ అక్టోబర్ 5:** పశ్చిమ బెంగా ల్: విజయవాడలో ఘనంగా నిర్వహించనున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు, విజయవాడ ఉత్సవ్--2.0కు పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు అధికారిని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆహ్వానించారు. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారిని కలిసిన రామ్మోహన్ నాయుడు.. ఉత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరై అమ్మవారి ఆశీస్సులు పొందాలని ముఖ్యమంత్రి సువేందు అధికారిని కోరారు. అలాగే నగరంలో నిర్వహించనున్న విజయవాడ ఉత్సవ్--2.0లో పాల్గొని విజయవాడ ప్రత్యేక సంస్కృతి, సంప్రదాయాలు, కళా వైభవాన్ని ఆస్వాదించాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉత్సవాల ప్రత్యేకతలు, నిర్వహించనున్న సాంస్కృతిక కార్యక్రమాల గురించి రామ్మోహన్ నాయుడు

# మెదడును చదివే కొత్త దారికి గౌరవం

- **2026 మెడిసిన్ నోబెల్ ప్రైజ్‌ల ప్రకటన**

**వైద్య విభాగంలో ముగ్గురికి నోబెల్ మెదడుపై కీలక పరిశోధన చేసిన సైంటిస్టులు**




**అక్టోబర్ 5: స్టాక్‌హోమ్:** మెదడులోని న్యూరాన్లను కాంతితో నియంత్రించే విప్లవాత్మక సాంకేతికతకు ప్రపంచ అత్యున్నత గుర్తింపు లభించింది. కాంతి సాయంతో మెదడులోని నాడీకణాల పనితీరును అర్థం చేసుకునే ఆప్టోజెనెటిక్స్ అభివృద్ధికి విశేష కృషి చేసిన కార్ల్ డైసెరోత్, పీటర్ హెగ్‌మన్, జార్జ్ నాగెల్‌లకు ఈ ఏడాది వైద్యశాస్త్రంలో నోబెల్ పురస్కారం ప్రకటించారు. సోమవారం ప్రారంభమైన నోబెల్ పురస్కారాల ప్రకటనల్లో ముందుగా వైద్య విభాగంలో ఈ ముగ్గురి పేర్లను ప్రకటించారు. హెగ్‌మన్, నాగెల్ పరిశోధనల ద్వారా ఆల్గీలో కాంతికి స్పందించే రోడాప్సిన్ ప్రోటీన్‌ను గుర్తించారు. కాంతి పడినప్పుడు ఈ ప్రోటీన్ కణాల్లో విద్యుత్ మార్పులకు కారణమవుతుందని వారు నిరూపించారు. అనంతరం డైసెరోత్ ఈ కాంతి-స్పందించే ప్రోటీన్లను న్యూరాన్లలో ఉపయోగించి.. నిర్దిష్ట నాడీకణాలను కాంతి ద్వారా కచ్చితంగా ఆన్ లేదా ఆఫ్ చేయవచ్చని చూపించారు. దీంతో మెదడులోని న్యూరాన్ల కదలిక, జ్ఞాపకశక్తి, భావోద్వేగాలు, ప్రవర్తన వంటి కీలక ప్రక్రియలను ఎలా నియంత్రిస్తాయో అధ్యయనం చేసేందుకు శాస్త్రవేత్తలకు శక్తివంతమైన సాధనం లభించింది. 1901 నుంచి ఇప్పటివరకు వైద్యశాస్త్రంలో 116 నోబెల్ పురస్కారాలను ప్రకటించగా, 232 మంది శాస్త్రవేత్తలు ఈ గౌరవాన్ని అందుకున్నారు. వైద్యశాస్త్రంలో నోబెల్ అందుకున్న అత్యంత పిన్న వయస్కుడిగా ఫ్రెడరిక్ బ్యాంటింగ్ 32 ఏళ్ల వయసులో ఈ పురస్కారం పొందారు. అత్యధిక వయసులో వైద్య నోబెల్ అందుకున్న వ్యక్తిగా పేటన్ రౌస్ 87 ఏళ్ల వయసులో ఈ గౌరవాన్ని దక్కించుకున్నారు. తాజా పురస్కారంతో మెదడు పరిశోధనల్లో ఆప్టోజెనెటిక్స్ ప్రాధాన్యానికి మరోసారి ప్రపంచస్థాయి గుర్తింపు లభించింది.

# యువత భవిష్యత్తుపై దృష్టి పెట్టాలి

- **రాజ్‌కుమార్ సేవా స్ఫూర్తి చిరస్మరణీయం: బొండా ఉమా300 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి పంపిణీ రాజ్‌కుమార్ పేరుతో పార్కు ఏర్పాటు కుటుంబానికి ఎమ్మెల్యే బొండా ఉమా అభినందనలు**



**విజయవాడ అక్టోబర్ 5:విజయవాడ:** యువ కుడు వట్టే రాజ్‌కుమార్ జ్ఞాపకార్థం ప్రతి ఏటా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రభుత్వ విప్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. 63వ డివిజన్ ఉడా కాలనీ మెయిన్ రోడ్డులో ఆర్కే ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో 300 మంది పేద విద్యార్థులకు పుస్తకాలు, పండ్లు, విద్యకు అవసరమైన ఇతర సామగ్రిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. చిన్న వయసులోనే రాజ్‌కుమార్‌ను కోల్పోవడం బాధాకరమని, ఆయన జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల రూపంలో కొనసాగిస్తూ సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయమన్నారు. రాజ్‌కుమార్ పేరుతో 63వ డివిజన్‌లో పార్కును ఏర్పాటు చేసి, చిన్నారులకు అవసరమైన ఆట వస్తువులు, ఇతర సౌకర్యాలను సొంత ఖర్చులతో కల్పిస్తున్న వట్టే వెంకటేశ్వరరావు కుటుంబాన్ని బొండా ఉమా అభినందించారు. వ్యక్తిగత విషాదాన్ని కేవలం బాధగా మిగిల్చుకోకుండా, అదే జ్ఞాపకాన్ని సమాజ సేవకు మార్గంగా మార్చడం ఆదర్శనీయమన్నారు. పేద విద్యార్థులకు ఏటా పుస్తకాలు, పండ్లు, విద్యా సామగ్రి అందించడం ద్వారా వారి చదువుకు ప్రోత్సాహం కల్పిస్తున్నారని ప్రశంసించారు. రాజ్‌కుమార్ జ్ఞాపకార్థం చేపడుతున్న సేవా కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించి మరింత మంది పేదలకు అండగా నిలవాలని కోరారు. యువత, విద్యార్థులు తమ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని బాధ్యతగా వ్యవహరించాలని బొండా ఉమా సూచించారు. రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలకు దూరంగా ఉంటూ విలువైన జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా విద్య, నైపుణ్యాభివృద్ధి, క్రీడలు, సమాజ సేవ వంటి సానుకూల అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ కోఆర్డినేటర్ నవనీతం సాంబశివరావు, వట్టే చందు, మాజీ కార్పొరేటర్ పైడి తులసి, డివిజన్ అధ్యక్షుడు లబ్బా వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతి సురేఖకు లోకేష్ ప్రశంసలు

- **స్వర్ణ సురేఖకు లోకేష్ అభినందనలుఏషియన్ గేమ్స్‌లో స్వర్ణంతో సత్తా చాటిన ఆర్చర్ 2028 ఒలింపిక్స్ పతకమే లక్ష్యం.. అండగా ఉంటామన్న లోకేష్**





**ఉండవల్లి అక్టోబర్ 5:** జపాన్‌లో జరిగిన ఏషియన్ గేమ్స్--2026లో ఆర్చరీ కాంపౌండ్ మహిళల టీమ్ విభాగంలో స్వర్ణ పతకం సాధించిన ప్రముఖ ఆర్చర్ వెన్నం జ్యోతి సురేఖ సోమవారం తన తండ్రి సురేంద్రకుమార్‌తో కలిసి ఉండవల్లిలో మంత్రి నారా లోకేష్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఏషియన్ గేమ్స్‌లో అద్భుత ప్రతిభ కనబరిచి దేశానికి, రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన జ్యోతి సురేఖను లోకేష్ అభినందించారు.ఏషియన్ గేమ్స్‌లో ఇప్పటివరకు నాలుగు స్వర్ణ పతకాలతో పాటు మొత్తం ఆరు పతకాలు సాధించడం ద్వారా జ్యోతి సురేఖ ప్రత్యేక ఘనత సాధించారని లోకేష్ ప్రశంసించారు. అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటుతూ భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించడం అభినందనీయమన్నారు. క్రీడారంగంలో ఆమె సాధిస్తున్న విజయాలు యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.రాబోయే 2028 ఒలింపిక్స్‌లో పతకం సాధించడమే లక్ష్యంగా మరింత పట్టుదలతో శిక్షణ కొనసాగించాలని లోకేష్ ఆకాంక్షించారు. ఆ దిశగా జ్యోతి సురేఖకు ప్రభుత్వం తరఫున అన్నివిధాలా సహకారం, అండదండలు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని

# కాంగోలో రెండు పడవలు ఢీ 30 మంది దుర్మరణం



ఆఫ్రికా దేశంలోని కాంగో లో ఘోర ప్రమాదం జరిగింది. కాంగో నది లో రెండు పడవలు ఢీకొన్న ఘటనలో 30 మంది మృతి చెందారు. పదుల సంఖ్యలో ప్రయాణికులు గల్లంతయ్యారు. ఒక పడవ ఉబాంగి నుంచి దేశ రాజధాని కిన్షాషాకు, మరొకటి కిన్షాషా నుంచి లూకోలెలా కు వెళ్తుండగా.. ఈ దుర్ఘటనచోటుచేసుకుంది. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రమాదానికిగల కారణాలపై ఆరా తీస్తున్నట్లు చెప్పారు. ప్రయాణికులతో నిండిన బోట్లు ఢీకొనడంతో నదిలో ఒక్కసారిగా హాహాకారాలు మిన్నంటాయి ఈ దుర్ఘటనలో మృతి చెందినవారితోపాటు పలువురు ప్రయాణికులు గల్లంతైనట్లు అధికారులు నిర్ధారించారు. నదిలో ప్రవాహం వేగంగా ఉండటంతో గల్లంతు అయిన వారి ఆచూకీ కనుగొనడం అధికారులకు పెద్ద సవాల్‌గా మారింది. .

# కరువు సీమ కాదు రతనాల సీమ



- **కడప జిల్లా ప్రొద్దుటూరులో జలధారకు శ్రీకారం**

**రూ.30,156 కోట్లతో జలధార.. 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు రాయలసీమను రతనాల సీమగా మారుస్తాం: చంద్రబాబుకక్షలు, కొట్లాటలు కాదు.. అభివృద్ధే లక్ష్యం: పవన్**

**ప్రొద్దుటూరు అక్టోబర్ 5: ప్రొద్దుటూరు:** కడప జిల్లా ప్రొద్దుటూరు వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కలిసి జల్ జీవన్ మిషన్--2.0, అమరజీవి జలధార కార్యక్రమాలను ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతీ ఇంటికీ సురక్షిత తాగునీరు అందించడమే లక్ష్యంగా చేపట్టిన ఈ భారీ ప్రాజెక్టుకు రూ.30,156 కోట్ల అంచనా వ్యయం కేటాయించారు.

రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు అందించ డంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాం తాల్లో ముఖ్యంగా మహిళలు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని ఈ పథకం ద్వారా తొలగించవచ్చని ప్రభుత్వం చెబుతోంది. ఇంటి వద్దకే కుళాయి ద్వారా సురక్షిత నీరు అందితే మహిళలపై నీటి సేకరణ భారం తగ్గడంతో పాటు గ్రామీణ కుటుంబాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అధికా రులు వివరించారు. సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..

రాయలసీమను కరువు సీమగా కాకుండా రతనాల సీమగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. తాగునీరు, సాగునీ రు, రహదారులు, పరిశ్రమలు, మౌలిక వసతు ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపా రు. నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భారీ ప్రాజెక్టులు చేపడుతున్నామని, ప్రతీ ఇంటికీ తాగునీరు అందేలా ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 27.36 లక్షల కొత్త కుళాయి కనెక్షన్లు అందించ డంతో పాటు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కార్యక్రమ ంలో రాష్ట్ర మంత్రులు, స్థానిక ప్రజాప్రతిని ధులు, అధికారులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాం తాల్లో ముఖ్యంగా మహిళలు తాగునీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని ఈ పథకం ద్వారా తొలగించవచ్చని జల్ జీవన్ మిషన్ అమలులో గత ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ముందుకు సాగలేదని చంద్రబాబు విమర్శించారు. కేవలం పథకాలు ప్రకటించడం కాకుండా వాటిని క్షేత్రస్థాయిలో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అధికారులు కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన ప్రసంగంలో అభివృద్ధి, ప్రజా సంక్షే మానికే ప్రాధాన్యం ఇచ్చారు. గొడవలు, కొట్లాటలు, కక్షలు కాకుండా అభివృద్ధికావాలి అని స్పష్టం చేశారు. పులివెందులైనా, అరకు అయినా ప్రాంతం, పార్టీ అనే తేడా లేకుండా ప్రజలకు తాగునీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. కక్ష సాధింపు రాజకీయాలకు దూరంగా ప్రజల అవసరాలను తీర్చేపాలన అందిస్తామని పేర్కొన్నారు.కడప గడ్డపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి భారీ తాగునీటి ప్రాజెక్టును ప్రారంభించడం రాజకీయంగానూ ప్రాధాన్యం సంతరించుకుంది. ఒకవైపు రాయలసీమలో నీటి సమస్యకు పరిష్కారం చూపే అభివృద్ధి కార్య క్రమంగా దీన్ని ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తుండగా.. మరోవైపు కడపలో కూటమి ప్రభుత్వం తన అభివృద్ధి అజెండాను బలంగా వినిపించి నట్టైంది. కరువు సీమ కాదు రతనాల సీమ, కక్షలు కాదు..అభివృద్ధే అనే ఇద్దరు నేతల సందేశాలు ఈ పర్యటనలో హైలైట్‌గా నిలిచాయి.

# SIRపై సమరం

- **నేడు పై ఇండియా కూటమి పోరాటం**

**ఉదయం 10:30 గంటలకు నిరసన ర్యాలీ పార్లెమెంట్ నుంచి ఈసీఐ వరకు ర్యాలీ**




**న్యూఢిల్లీ అక్టోబర్ 5 న్యూఢిల్లీ:** ఇప్పుడు కేవలం ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన అంశ ంగా కాకుండా.. కేంద్రం, ఎన్నికల సంఘం, ప్రతిపక్షాల మధ్య తీవ్ర రాజకీయ--న్యాయ వివాదంగా మారింది. అర్హులైన ఓటర్ల పేర్లను తొలగించే అవకాశం ఉందని, ఓటు హక్కుపై ప్రభావం పడుతుందని కూటమి ఆరోపిస్తుండగా.. ఓటర్ల జాబితాలను శుద్ధి చేయడం, చనిపోయినవారు, డూప్లికేట్ పేర్లు, ఇతర ప్రాంతాలకు మారినవారి వివరాలను తొలగించడం ఎన్నికల సంఘం సాధారణ బాధ్యతేనని అధికార పక్షం, ఈసీ వాదిస్తున్నాయి. ఈ నేపథ్యంలో జా×=ను నిలిపివేయాలని, తొలగించిన అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చాలని, జజుజ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. జజుజ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా డిమాండ్ వెనుక ప్రధానంగా ఈసీ నిర్ణయ ప్రక్రియపై వచ్చిన ఆరోపణలే ఉన్నాయి. సంబంధించిన పలు నిర్ణయాలపై ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేశారని ప్రతిపక్షాలు ప్రస్తావిస్తున్నాయి. ముఖ్యంగా 14 సందర్భాల్లో అంతర్గత అభ్యంతరాలు నమోదయ్యాయని ఆరోపిస్తూ.. జజుజ ఏకపక్షంగా వ్యవహరించారని నేతలు అంటున్నారు. అయితే ఈసీ మాత్రం నిర్ణయాలన్నీ చివరకు ఏకగ్రీవంగానే తీసుకున్నామని, వ్యక్తిగత అభిప్రాయాలు లేదా సూచనలను తుది నిర్ణయంతో సమానం చేయలేమని స్పష్టం చేసింది. అందువల్ల అసలు వివాదం కంటే కూడా ఈసీ నిర్ణయ ప్రక్రియ ఎంత పారదర్శకంగా జరిగింది? జజుజ తన అధికార పరిధిని దాటారా? అన్న ప్రశ్నల చుట్టూ తిరుగుతోంది. ఇక కేంద్రం వైఖరి పూర్తిగా భిన్నంగా ఉంది. ప్రతిపక్షాలు ఎన్నికల్లో ఓడిపోయినప్పుడల్లా ఈసీ, ఈవీఎంలు, ఓటర్ల జాబితాలపై ఆరోపణలు చేయడం రాజకీయంగా మారిందని బీజేపీ నేతలు ఎదురుదాడి చేస్తున్నారు. నిలిపివేయాల్సిన అవసరం లేదని, తప్పుగా తొలగించబడిన పేర్లపై అభ్యంతరాలు వ్యక్తం చేసేందుకు, సరిదిద్దుకునేందుకు ప్రక్రియలో అవకాశాలు ఉన్నాయని ఈసీ వర్గాలు చెబుతున్నాయి. బీజేపీ నేతలు కూడా ఇది ఓటర్ల జాబితా శుద్ధి కోసం చేపట్టిన చట్టబద్ధమైన ప్రక్రియేనని, దీనిని ఓట్ చోరీగా చిత్రీకరించడం ప్రజల్లో గందరగోళం సృష్టించడమేనని కౌంటర్ ఇస్తున్నారు. కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సైతం ఎన్నికల్లో గెలిచినప్పుడు ప్రజాస్వామ్యం బాగుందని, ఓడినప్పుడు ఈసీపై నిందలు వేయడం సరైన పద్ధతి కాదని విమర్శించారు. ఈ రాజకీయ పోరాటాన్ని ఇప్పుడు వీధుల్లోకి తీసుకెళ్లేందుకు కూటమి సిద్ధమైంది. అక్టోబర్ 6న పార్లమెంట్ మకర ద్వారం నుంచి కేంద్ర ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ప్రతిపక్ష ఎంపీలు మార్చ్ నిర్వహించనున్నారు. రద్దు చేయడం, అర్హులైన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చడం, ఈసీ పారదర్శకంగా వ్యవహరించడం, జజుజ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయడం ప్రధాన డిమాండ్లుగా ఈ నిరసన సాగనుంది. కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీ, ఎన్సీపీ--శరద్ పవార్ వర్గం, శివసేన--యూబీటీ, ఆర్జేడీ, సీపీఎం, సీపీఐ, జమ్మూ కశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్స్, పీడీపీ, జేఎంఎం, సీపీఐ(ఎంఎల్), ఐయూఎంఎల్, వీసీకే, ఆర్ఎస్‌పీ తదితర 19 ప్రతిపక్ష పార్టీలు సంయుక్త కార్యాచరణకు అంగీకరించాయి. అయితే ఆమ్ ఆద్మీ పార్టీ ఈ నిర్దిష్ట కూటమి కార్యక్రమంలో భాగం కాదని స్పష్టం చేసింది. ఇక ఈ వ్యవహారంలో అత్యంత కీలకమైన మలుపు సుప్రీంకోర్టు తాజా వైఖరి. జజుజ జ్ఞానేశ్ కుమార్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కోర్టు వెంటనే మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి నిరాకరించింది. అదే సమయంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం, సంబంధిత అధికారులకు నోటీసులు జారీ చేసి వారి వివరణ కోరింది. కేవలం పత్రికా కథనాల ఆధారంగా ఏకపక్షంగా ఉత్తర్వులు ఇవ్వలేమని, సంబంధించిన నిర్ణయాల్లో చట్టపరమైన నిబంధనలు ఉల్లంఘించబడ్డాయా లేదా అన్నది రికార్డులను పరిశీలించిన తర్వాత నిర్ణయిస్తామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఒకవేళ చట్టానికి విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నట్టు తేలితే వాటిని పునఃపరిశీలించే అవకాశం ఉందని కూడా కోర్టు సంకేతం ఇచ్చింది.

మొత్తంగా చూస్తే.. ఇప్పుడు ఓటర్ల జాబితా సవరణ కంటే పెద్ద రాజకీయ పోరాటంగా మారింది. ఒకవైపు ఓటు హక్కును కాపాడాలి.. ఈసీ స్వతంత్రతను రక్షించాలి అంటూ కూటమి ఉద్యమాన్ని ఉధృతం చేస్తుంటే.. మరోవైపు చట్టబద్ధమైన ఓటర్ల జాబితా శుద్ధి ప్రక్రియను రాజకీయంగా అడ్డుకుంటున్నారు అంటూ కేంద్రం, బీజేపీ ఎదురుదాడి చేస్తున్నాయి. అక్టోబర్ 6న మకర ద్వారం నుంచి ఈసీ కార్యాలయం వరకు జరిగే మార్చ్ ఈ పోరాటానికి మరో కీలక ఘట్టంగా మారనుంది. అదే సమయంలో సుప్రీంకోర్టు విచారణ కూడా కొనసాగుతుండటంతో.. జ్ఞానేశ్ కుమార్ భవితవ్యం, తదుపరి చర్యలు, తొలగించిన ఓటర్ల పేర్లపై నిర్ణయం అన్నీ ఇప్పుడు న్యాయస్థానం వైఖరిపైనే ఆసక్తిని పెంచుతున్నాయి.

# మరో సిరీస్ నుంచి హార్దిక్ పాండ్యా అవుట్




ఆస్ట్రేలియా ఎ జట్టుతో పుదుచ్చేరి వేదికగా జరిగే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం భారత ఎ జట్టులో కీలక మార్పు చోటుచేసుకుంది. టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా తాజా గాయం కారణంగా ఈ సిరీస్ మొత్తానికి దూరం అయ్యాడు. అతని స్థానంలో ముంబైకి చెందిన సూర్యాంశ్ షెడ్గె ఎంపికయ్యాడు. ఈ నెల 6, 9, 11 తేదీల్లో టీమిండియా ఏ-ఆస్ట్రేలియా ఏ జట్ల మధ్య ఈ మ్యాచ్ లు జరుగనున్నాయి. తన సత్తా నిరూపించుకోవడానికి షెడ్గెకు సువర్ణావకాశాన్ని లభించినట్టయింది. హార్దిక్ పాండ్యాను వరుస గాయాల బెడద వదలట్లేదు. బెంగళూరు నేషనల్ క్రికెట్ అకాడమీలో ఫిట్‌నెస్ టెస్ట్ సందర్భంగా అతని కుడి పిక్క భాగంలో తీవ్ర అసౌకర్యం తలెత్తింది. అనంతరం నిర్వహించిన ఎంఆర్ఐ స్కానింగ్‌లో అతనికి మైల్డ్ ఇంట్రామెడుల్లరీ ఎడెమా సమస్య ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ఫలితంగా.. రాబోయే న్యూజిలాండ్ పర్యటనకు సైతం అతను ఎంపిక కావడం అనుమానమే. ఈ సిరీస్ కంటే ముందే పూర్తి ఫిట్‌నెస్ సాధించి జాతీయ జట్టులోకి తిరిగి రావాలనే పాండ్యా సుదీర్ఘ నిరీక్షణకు మళ్లీ గట్టి ఎదురుదెబ్బ తగిలింది. హార్దిక్ పాండ్యాతో పాటు హర్షిత్ రాణా కూడా ఇప్పట్లో కోలుకోవడం కష్టంగానే కనిపిస్తోంది. గాయం కారణంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో ఉంటోన్నాడీ ఫాస్ట్ బౌలర్. దీనివల్ల ఇప్పటికే ఆఫ్ఘనిస్తాన్, వెస్టిండీస్ సిరీస్ లను చేజార్చుకోవాల్సి వచ్చింది. ఆసియా గేమ్స్ కూ దూరం అయ్యాడు. ప్రస్తుతం అతని ఫిట్ నెస్ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే న్యూజిలాండ్ పర్యటనకు కూడా అందుబాటులో ఉండకపోవచ్చని చెబుతున్నారు.అటు షెడ్గె కూడా కొంతకాలం పాటు గాయాలతో సతమతం అయ్యాడు. కండరాల నొప్పితో ఇబ్బంది పడ్డాడు. దేశవాళీ టోర్నీలకు దూరం అయ్యాడు. బెంగళూరులో బీసీసీఐకి చెందిన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో రిహాబిలిటేషన్ లో గడిపాడు. తాజాగా అతను పూర్తి ఫిట్ నెస్ సాధించడంతో బీసీసీఐ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తుది పరీక్షల అనంతరం పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్లు నిర్ధారణ కావడంతో నేరుగా పుదుచ్చేరిలో ఉన్న భారత-ఎ తో చేరాడు. ఈ ఏడాది ఐర్లాండ్, ఇంగ్లాండ్, జింబాబ్వే పర్యటనల్లో భారత్ తరఫున మూడు అంతర్జాతీయ టీ20 మ్యాచ్‌లు ఆడాడు సూర్యాంశ్. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ముంబై చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు. శ్రీలంకలో జరిగిన ముక్కోణపు సిరీస్‌లోనూ భారత్ 'ఎ' తరఫున అత్యుత్తమ ప్రదర్శన కనబరిచాడీ ఆల్ రౌండర్. అక్కడ మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగి అయిదు మ్యాచ్‌ల్లో 147 పరుగులు చేశాడు. హార్దిక్ పాండ్యా తరహాలోనే బ్యాటింగ్, బౌలింగ్ రెండింట్లోనూ రాణించే సత్తా అతనికి ఉంది.

# ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదు




**● వరల్డ్ కప్ టీమ్ పై తేల్చేసిన శుబ్ మాన్ గిల్..!**

వచ్చే ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డే క్రికెట్ వరల్డ్ కప్ పై టీమిండియా కెప్టెన్ శుభ్ మన్ గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిన్న వెస్టిండీస్ తో జరిగిన మూడో వన్డేలో భారత్ ఓటమి పాలైన నేపథ్యంలో గిల్.. వచ్చే వరల్డ్ కప్ లో జట్టు కూర్పుపై ఈ వ్యాఖ్యలు చేశాడు. వరల్డ్ కప్ కోసం టీమ్ లో ప్రయోగాలు చేయడానికి ఎక్కువ సమయం లేదని, త్వరగా కుదురుకోవాల్సి ఉందని జట్టులో ఆటగాళ్లను ఉద్దేశించి వ్యాఖ్యానించాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. వెస్టిండీస్ తో తొలి రెండు వన్డేలు ఆడిన జట్టులో పలు మార్పులు చేసి మూడో వన్డేలో బరిలోకి దిగి జట్టు ఓటమి పాలైన నేపథ్యంలో గిల్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. ముఖ్యంగా తర్వాతి సిరీస్ నుండే ప్రపంచ కప్‌లో ఆడబోయే జట్టు కూర్పుతో బరిలోకి దిగాలని గిల్ భావిస్తున్నాడు. డిసెంబర్ 2019 తర్వాత స్వదేశంలో వెస్టిండీస్ చేతిలో భారత్ తన మొదటి వన్డే ఓటమిని చవిచూడటంతో ఇకపై ప్రయోగాల జోలికి వెళ్లకుండా వరల్డ్ కప్ ఆడే జట్టుతోనే బరిలోకి దిగాలని గిల్ ప్లాన్ చేస్తున్నాడు. విండీస్ తో సిరీస్ గెల్చుకున్నా, మూడో వన్డేలో ఓటమి తర్వాత గిల్ కీలక వ్యాఖ్యలు చేశాడు. నిజాయితీగా చెప్పాలంటే, ప్రయోగాలు చేయడానికి అంత సమయం లేదన్నాడు. తాము ఆడాలనుకుంటున్న జట్టు కూర్పుతోనే బరిలోకి దిగాలని అనుకుంటున్నట్లు వెల్లడించాడు. తదుపరి సిరీస్ నాటికి తమకు కావాల్సిన ఆటగాళ్లందరూ అందుబాటులోకి వస్తారని ఆశిస్తున్నానని గిల్ తెలిపాడు. ప్రపంచ కప్‌లో తాము ఏ కూర్పుతో ఆడాలనుకుంటున్నామో, ఆ కూర్పుతోనే ఆడటం ప్రారంభించాలనుకుంటున్నామని తేల్చిచెప్పేశాడు. వాస్తవానికి విండీస్ తో సిరీస్ జరుగుతున్న సమయంలోనే 2026 ఆసియా క్రీడలు కూడా జరగడంతో, ఆ జట్టులో సభ్యుడిగా ఉన్న టీమిండియా ప్రధాన పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఈ సిరీస్‌కు దూరమయ్యాడు. అలాగే గాయం కారణంగా హార్దిక్ పాండ్యా కూడా జట్టుకు అందుబాటులో లేడు. వివిధ కారణాల వల్ల ఆటగాళ్లు జట్టుకు దూరమవ్వడం నిరాశ కలిగించే విషయమని గిల్ అభిప్రాయపడ్డాడు. దీంతో రాబోయే సిరీస్ లకు బుమ్రా, హార్దిక్ లను జట్టులోకి తీసుకుని ఆడించేందుకు గిల్ సిద్ధమవుతున్నాడు.

# భారత కెప్టెన్‌గా భువనేశ్వర్ కుమార్

**● హాంకాంగ్ సిక్సెస్ టోర్నీకి సిద్ధమైన టీమిండియా**

హాంకాంగ్ సిక్సెస్ టోర్నీ ఆడేందుకు టీమిండియా సిద్ధమైంది. భువనేశ్వర్ కుమార్ సారథ్యంలోని భారత జట్టును బీసీసీఐ ప్రకటించింది. భువనేశ్వర్ కుమార్‌తో పాటు కృనాల్ పాండ్యా, నితీష్ రాణా, శశాంక్ సింగ్, టీ నటరాజన్, రాహుల్ తెవాటియా, రాహుల్ త్రిపాఠి ఈ జట్టులో ఉన్నారు. న్యూజిలాండ్‌తో 2022లో చివరి టీ20 మ్యాచ్ ఆడిన భువనేశ్వర్ కుమార్.. మళ్లీ భారత్ తరఫున ఆడలేదు. ఇన్నాళ్లకు ఐసీసీ ఆమోదం ఉన్న హాంకాంగ్ సిక్సెస్ టోర్నీలో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 30 నుంచి నవంబర్ 1 వరకు ఈ టోర్నీ జరగనుంది.ఐసీసీ ఆమోదంతో క్రికెట్ హాంగ్ కాంగ్ ప్రతీ ఏడాది ఈ భిన్నమైన టోర్నీని నిర్వహిస్తుంది. ఈ టోర్నీ ఫార్మాట్, నిబంధనలు.. ఐసీసీ రూల్స్‌కు భిన్నంగా ఉంటాయి. ఈ టోర్నీలో ప్రతీ జట్టులో ఆరుగురు ఆటగాళ్లు మాత్రమే ఉంటారు. బౌలర్, కీపర్ మినహాయించి మైదానంలో నలుగురు ఫీల్డర్లు మాత్రమే ఉంటారు. దాంతో బ్యాటర్లకు పరుగులు చేయడం సులువవుతోంది. ప్రతీ మ్యాచ్ 6 ఓవర్ల చొప్పున జరగుతుంది. ఒక మ్యాచ్ సగటున 45 నిమిషాల్లోనే పూర్తవుతుంది. వికెట్ కీపర్ మినహా జట్టులోని ఐదుగురు ఆటగాళ్లు తప్పనిసరిగా బౌలింగ్ చేయాలి. ఒక బౌలర్ గరిష్టంగా 2 ఓవర్లు వేయవచ్చు. కానీ వరుసగా వేయడానికి లేదు. మిగిలిన నలుగురు ఆటగాళ్లు తప్పనిసరిగా ఒక్కో ఓవర్ వేయాలి. ఈ ఫార్మాట్ ఆల్‌రౌండర్లకు బాగా కలిసొస్తుంది. ఏ



బ్యాటర్ అయినా వ్యక్తిగతంగా 50 పరుగులు పూర్తి చేయగానే నాటౌట్‌గా రిటైర్ కావాలి. ఒకవేళ జట్టులోని 5 వికెట్లు పడిపోతే, నాటౌట్‌గా మిగిలిన చివరి బ్యాటర్ ఒంటరిగానే బ్యాటింగ్ కొనసాగించవచ్చు. అయితే అతనితో పాటు రన్నింగ్ చేయడానికి నాన్-స్ట్రైకర్ ఎండ్‌లో ఒక రన్నర్ (ఔటైన ఆటగాడు) ఉంటాడు.జట్టు ఇన్నింగ్స్ ముగిసే సమయానికి ఓవర్లు మిగిలి ఉండి, చివరి వికెట్ పడిపోతే, అంతకుముందు 50 పరుగులు చేసి రిటైర్ అయిన బ్యాటర్ మళ్లీ క్రీజ్‌లోకి రావచ్చు. ప్రతి వైడ్ లేదా నో బాల్‌కి ప్రత్యర్థి జట్టుకు 2 పరుగులు అదనంగా ఇస్తారు. సాధారణంగా ఫైనల్ మ్యాచుల్లో మాత్రమే 5 ఓవర్లకు బదులుగా 8 ఓవర్లు లేదా ప్రత్యేక వైవిధ్యమైన రూల్స్ ఉపయోగిస్తుంటారు. ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌తో సహా మొత్తం 12 జట్లు పోటీపడుతాయి. ఈ 12 జట్లను 4 గ్రూప్‌లుగా్రాశీశ్రీ-ా, దీ, జ, ఐ విభజించారు. గ్రూప్ దశలో టాప్ స్థానాల్లో నిలిచే జట్లు నాకౌట్‌కు అర్హత సాధిస్తాయి.హాంకాంగ్ సిక్స్ సిరీస్ కోసం భారత జట్టు: భువనేశ్వర్ కుమార్, కృనాల్ పాండ్యా, శశాంక్ సింగ్, రాహుల్ ద్వివేది, నితీష్ రాణా, రాహుల్ త్రిపాఠి, డి నటరాజన్.

# వైభవ్‌ను స్టార్‌గా తీర్చిదిద్దుతున్న టీమిండియా



టీమిండియాలోకి వచ్చిన యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీని పెద్ద ఆటగాడిగా తీర్చిదిద్దేందుకు జట్టు మేనేజ్‌మెంట్ ప్రత్యేక దృష్టి పెడుతోంది. సీనియర్ ఆటగాళ్ల మధ్య ఉండటం, వాళ్లను గమనించడం, ప్రశ్నలు అడగడం ద్వారా 15 ఏళ్ల వైభవ్ ఎంతో నేర్చుకోగలడని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ చెప్పాడు. వెస్టిండీస్‌తో మంగళవారం ప్రారంభమయ్యే ఐదు టీ20ల సిరీస్‌కు ముందు అతను ఈ వ్యాఖ్యలు చేశారు. వైభవ్‌కు తుది జట్టులో అవకాశం వచ్చినా.. రాకపోయినా అతడి ఎదుగుదల ఆగదని మోర్కెల్ అన్నారు. మ్యాచ్ ఆడకపోయినా డ్రెస్సింగ్ రూమ్‌లో సీనియర్ ఆటగాళ్లతో గడపడం, వాళ్లు ప్రాక్టీస్‌కు ఎలా సిద్ధమవుతున్నారు? ఇన్నింగ్స్‌ను ఎలా ప్లాన్ చేస్తున్నారు? పరిస్థితులకు తగ్గట్టుగా ఎలా స్పందిస్తున్నారు? అన్నది గమనించడం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. "ప్రాక్టీస్‌లో ఈ ఆటగాడు ఏం చేస్తున్నాడో చూడు. అతడు తొలి 15 బంతులను ఎలా ఎదుర్కొంటున్నాడు? పిచ్ నుంచి సహకారం లభిస్తే ఎలా ప్లాన్ చేస్తున్నాడు? అని యువ ఆటగాళ్లను ఆలోచించేలా చేస్తాను" అని మోర్కెల్ తెలిపాడు. ప్రతి ప్రాక్టీస్ సెషన్ తర్వాత వైభవ్ ఏం నేర్చుకున్నాడో అడుగుతానని చెప్పాడు. "నేను ఫాస్ట్ బౌలర్‌ను. బ్యాటింగ్ గురించి ఎక్కువగా చెప్పలేను. కానీ బస్సులో అతడిని 'ఈ రోజు ఏం నేర్చుకున్నావు? ఆ ఆటగాడి బ్యాటింగ్‌లో ఏం గమనించావు?' అని అడుగుతాను. ఇలా అడగడం వల్ల అతడు ఆలోచిస్తాడు. తర్వాత నెట్స్‌లోకి వచ్చినప్పుడు ఆ విషయాలను గమనించి తన ఆటకు తగ్గట్టుగా మార్చుకుంటాడు" అని వివరించాడు. ఇక భారత్-వెస్టిండీస్ టీ20 సిరీస్ తొలి మ్యాచ్ లక్నోలోని ఏకానా స్టేడియంలో జరగనుంది. ఆసియా క్రీడల నుంచి తిరిగొచ్చిన ఆటగాళ్ల ఫిట్‌నెస్, ప్రయాణ అలసటను పరిశీలించిన తర్వాత తుది జట్టును ఎంపిక చేస్తామని మోర్కెల్ తెలిపాడు. గాయంతో కొంతకాలం దూరమైన మయాంక్ యాదవ్ తిరిగి జట్టులోకి రావడం కూడా భారత్‌కు కీలకమేనన్నారు. అతడి వేగం ప్రత్యేక ఆయుధమని చెప్పాడు. నెట్ బౌలర్‌గా మొదలై ఇప్పుడు భారత్ తరఫున ఆడే స్థాయికి చేరుకున్న ప్రిన్స్ యాదవ్ కష్టపడిన తీరును మోర్కెల్ ప్రశంసించాడు.

# మహారాష్ట్ర జట్టు కెప్టెన్‌గా పృథ్వీ షా!



టీమిండియా వెటరన్ ఓపెనర్ పృథ్వీ షాకు సారథ్య బాధ్యతలు దక్కాయి. ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2026లో అతను మహారాష్ట్ర జట్టును నడిపించనున్నాడు. ఈ టోర్నీ తొలి మ్యాచ్ కోసం మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్ తమ జట్టును ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్.. జట్టుకు దూరమవడంతో తొలి మ్యాచ్‌కు పృథ్వీ షాను కెప్టెన్‌గా ఎంపిక చేశారు.రుతురాజ్ గైక్వాడ్ భారత్-ఏ సారథిగా.. పుదెచ్చరి వేదికగా ఆస్ట్రేలియా-ఏతో మూడు అనధికారిక వన్డేలు ఆడనున్నాడు. ఈ వన్డే సిరీస్ అక్టోబర్ 6, 9, 11 తేదీల్లో జరగనుంది. మహారాష్ట్ర ఆల్‌రౌండర్ అర్షిన్ కురకర్ణి కూడా భారత్- ఏ జట్టులోనే భాగం కావడంతో తొలి మ్యాచ్‌కు దూరమయ్యాడు. అక్టోబర్ 11 నుంచి రంజీ ట్రోఫీ 2026-27 సీజన్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. గత సీజన్‌కు ముందు పృథ్వీ షా మహారాష్ట్ర జట్టులో చేరిన సంగతి తెలిసిందే. ఆ సీజన్‌లో పృథ్వీ షా 537 పరుగులు చేసి మహారాష్ట్ర తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. కెప్టెన్‌గా పృథ్వీ షాకు మంచి రికార్డ్ ఉంది. అతని సారథ్యంలో భారత జట్టు 2018 అండర్ 19 ప్రపంచకప్ గెలిచింది. అంతేకాకుండా ముంబై జట్టును విజయ్ హాజారే ట్రోఫీ విజేతగా నిలవడమే కాకుండా.. 2021-22 రంజీ ట్రోఫీ సీజన్‌లో ఫైనల్ వరకు తీసుకెళ్లాడు. ఈ రంజీ సీజన్‌లో మహారాష్ట్ర తన తొలి మ్యాచ్‌ను సర్వీసెస్ జట్టుతో అక్టోబర్ 11 నుంచి ఆడనుంది. పృథ్వీ షా(కెప్టెన్), సచిన్ దాస్, దిగ్విజయ్ పాటిల్, అంకిత్ బవానే, హర్షల్ కేట్, సిద్దేష్ వీర్, సౌరభ్ నవలే(కీపర్), విక్కీ ఓస్వాల్, రాజ్‌వర్ధన్ హంగర్గేకర్, ముఖేష్ చౌదరి, ప్రదీప్ దాధే, తనయ్ సంఘ్వీ, వైభవ్ దార్కుండే, హితేష్ వాలుంజ్, రిషికేష్ సోనావానే, అథర్వ ధర్మాదికారి. నటి ఆకృతి అగర్వాల్‌తో జరగాల్సిన పృథ్వీ షా పెళ్లి రద్దయిన సంగతి తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో ఈ ఇద్దరికి నిశ్చితార్థం జరగగా.. పెళ్లి పీటలెక్కక ముందే వీరి బంధం ముగిసింది. తమ లక్ష్యాలు భిన్నంగా ఉండటంతో విడిపోవాలని నిర్ణయించుకున్నామని ఆకృతి అగర్వాల్ తన ఇన్‌స్టా పోస్ట్‌లో రాసుకొచ్చింది. పృథ్వీ షా మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.

# వినూ మంకడ్ ట్రోఫీలో ఆడనున్న ఆర్యవీర్ సెహ్వాగ్



టీమిండియా మాజీ విధ్వంసకర ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ తన ధనాధన్ బ్యాటింగ్ తో భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేక ముద్ర వేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన వారసుడు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా తండ్రి బాటలోనే వేగంగా దూసుకొస్తున్నాడు. 18 ఏళ్ల ఈ యువ బ్యాటర్‌కు ఢిల్లీ క్రికెట్లో అరుదైన అవకాశం దక్కింది. రాబోయే ప్రతిష్టాత్మక వినూ మంకడ్ ట్రోఫీ కోసం ఆర్యవీర్ సెహ్వాగ్‌ను ఢిల్లీ అండర్-19 జట్టు కెప్టెన్‌గా నియమిస్తూ కీలక బాధ్యతలు అప్పగించారు. ఢిల్లీ అండ్ డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్ వినూ మంకడ్ ట్రోఫీ కోసం 16 మంది సభ్యులతో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది. విశాఖపట్నం వేదికగా అక్టోబర్ 8 నుంచి ప్రారంభం కానున్న ఈ టోర్నీలో ఢిల్లీ జట్టును ఆర్యవీర్ ముందుకు నడిపించనున్నాడు. ఓ ప్రధాన జట్టుకు నాయకత్వం వహించడం ఆర్యవీర్‌కు ఇదే తొలిసారి కావడంతో ఈ నిర్ణయం ఆసక్తికరంగా మారింది. జట్టుకు అర్నవ్ బుగ్గా వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు.గత కొన్ని నెలలుగా ఆర్యవీర్ సెహ్వాగ్ అద్భుతమైన ఫామ్‌ను కనబరుస్తున్నాడు. ఇటీవల రాజ్‌కోట్‌లో ఆస్ట్రేలియాతో జరిగిన యూత్ వన్డే సిరీస్‌లో భారత అండర్-19 జట్టు తరఫున ఆడి తన సత్తా చాటాడు.

# డబ్ల్యూసీఎల్ నుంచి పాక్ జట్టు ఔట్!

పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌తో ఆడేందుకు నిరాకరించిన భారత మాజీ క్రికెటర్ల నిర్ణయంపై ఇప్పుడు మరోసారి చర్చ మొదలైంది. గత సీజన్‌లో పాక్‌తో మ్యాచ్ ఆడకుండా భారత్ తీసుకున్న నిర్ణయంపై క్షమాపణ చెప్పాలని పాకిస్థాన్ ఇప్పుడు డిమాండ్ చేసినట్లు సన్నిహిత వర్గాలను ఉటంకిస్తూ ఎన్‌డీటీవీ కథనం పేర్కొంది. ఎన్డీటీవీ కథనం ప్రకారం... ఈ డిమాండ్‌ను 'వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్' (డబ్ల్యూసీఎల్) నిర్వాహకులు తిరస్కరించడంతో పాకిస్థాన్ ఛాంపియన్స్ ప్రస్తుత టోర్నీ నుంచి వైదొలిగింది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో.. భారత జట్టు పాక్‌తో మ్యాచ్ ఆడేందుకు నిరాకరించింది. ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయంలో భారత్ వెనక్కి తగ్గలేదు. దీంతో గత సీజన్‌లో ఇరు జట్ల మధ్య జరగాల్సిన గ్రూప్ మ్యాచ్ రద్దయింది. సెమీఫైనల్లోనూ భారత్ ఇదే వైఖరిని కొనసాగించింది. పాక్‌తో ఆడేందుకు భారత ఆటగాళ్లు మైదానంలోకి దిగకపోవడంతో పాకిస్థాన్ వాకోవర్‌తో ఫైనల్‌కు చేరింది. భారత జట్టులో యువరాజ్ సింగ్, సురేశ్ రైనా, హర్భజన్ సింగ్, పీయూష్ చావ్లా, యూసుఫ్ పఠాన్, రాబిన్ ఉతప్ప వంటి మాజీ ఆటగాళ్లు ఉన్నారు. ఈసారి టోర్నీలో పాల్గొనేందుకు పాక్ ఆటగాళ్లకు పీసీబీ ఎన్‌ఓసీలు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే గత సీజన్‌లో తీసుకున్న నిర్ణయంపై భారత్ నుంచి లిఖితపూర్వక క్షమాపణ కోరింది. అంతేకాదు.. భారత ఆటగాళ్లు టోర్నీలో పాల్గొనకపోయినా అభ్యంతరం లేదని నిర్వాహకులు హామీ ఇవ్వాలని కూడా కోరింది. అయితే ఈ డిమాండ్లను డబ్ల్యూసీఎల్ నిర్వాహకులు అంగీకరించలేదు. దీంతో పాకిస్థాన్ ఛాంపియన్స్ టోర్నీ నుంచి తప్పుకుంది. దీనిపై డబ్ల్యూసీఎల్ మాత్రం 'అనుకోని పరిస్థితుల కారణంగా' పాక్ జట్టు వైదొలిగినట్లు ప్రకటించింది.

మంగళవారం,
అక్టోబర్ 06, 2026
నేటి చర్చ
జాతీయ తెలుగు దిన పత్రిక



## మెగా క్రేజీ అప్‌డేట్.. చిరంజీవి 'కాకా'లో
# కీలకపాత్రలో అనురాగ్ కశ్యప్

మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న కొత్త చిత్రం 'కాకా'లో ఓ ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. ఈ సినిమాలో బాలీవుడ్ ప్రముఖ దర్శకుడు, నటుడు అనురాగ్ కశ్యప్ ఓ అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నట్లు చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. ఈ చేరికతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. తాజాగా అనురాగ్ కశ్యప్ కూడా షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఆయనతో పాటు ఇతర ప్రధాన నటులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు సమాచారం. విలక్షణమైన, పవర్‌ఫుల్ పాత్రలకు పెట్టింది పేరైన అనురాగ్ కశ్యప్, మెగాస్టార్ చిరంజీవి మధ్య తెరపై వచ్చే ముఖాముఖి సన్నివేశాలు సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని అభిమానులు అంచనా వేస్తున్నారు. "ది వరల్డ్ ఆఫ్ కాకా జస్ట్ గాట్ డెడ్లియర్" అంటూ చిత్రబృందం చేసిన ప్రకటన ఈ అంచనాలకు మరింత బలం చేకూర్చింది.'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న 'కాకా' సినిమాపై మొదటి నుంచే భారీ ఆసక్తి నెలకొని ఉంది. ఇప్పటికే చిరంజీవి పుట్టినరోజున విడుదలైన 'కాకా' టైటిల్ గ్లింప్స్ సినిమాపై అంచనాలను పెంచేసింది. ఇప్పుడు అనురాగ్ కశ్యప్ చేరికతో ఈ ప్రాజెక్ట్ మరింత క్రేజీగా మారింది. ఈ చిత్రంలో అనశ్వర రాజన్ కూడా నటిస్తుండగా, మరికొందరు ప్రముఖ నటీనటులు కూడా భాగం కానున్నారు.కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె నారాయణ ఈ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తుండగా, విజయ్ కార్తీక్ కన్నన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసి, 2027 జనవరి 13న సంక్రాంతి కానుకగా ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు స్పష్టం చేశారు.




## స్వీయదర్శకత్వంలో
# కిరణ్ అబ్బవరం 'రియాలిటీ'..



యంగ్ హీరో కిరణ్ అబ్బవరం దర్శకుడిగా మారారు. తన తదుపరి చిత్రంతో నటుడిగా, దర్శకుడిగా ప్రేక్షకులను పలకరించేందుకు సిద్ధమయ్యారు. కొంతకాలంగా ఖా13 అనే వర్కింగ్ టైటిల్‌తో ప్రచారంలో ఉన్న ఈ సినిమాకు 'రియాలిటీ' అనే ఆసక్తికరమైన పేరును ఖరారు చేశారు. ఈ సందర్భంగా చిత్ర బృందం టైటిల్ గ్లింప్స్‌ను, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రిస్మస్ కానుకగా థియేటర్లలోకి తీసుకురానున్నట్లు ప్రకటించింది.

విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్ సినిమా థీమ్‌ను తెలియజేస్తోంది. "చిన్న చిన్న ఆనందాలే... హై మూమెంట్స్" అనే ట్యాగ్‌లైన్‌తో పాటు "మన కథ. మన రియాలిటీ" అనే క్యాప్షన్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఇది ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అయ్యే సహజమైన కథతో తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది.

జాయ్ ఫిల్మ్స్ పతాకంపై సుధాకర్ చాగంటి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. కిరణ్ అబ్బవరం సరసన దేవికా భట్ హీరోయిన్‌గా నటిస్తోంది. శరత్ కుమార్, సాయికుమార్, రమేశ్ ఇందిర, అన్నపూర్ణమ్మ ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి స్వరాలు సమకూరుస్తున్నారు. తనదైన శైలిలో యూత్‌ఫుల్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్లతో గుర్తింపు తెచ్చుకున్న కిరణ్ అబ్బవరం, 'రియాలిటీ'తో మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. క్రిస్మస్ విడుదలను లక్ష్యంగా పెట్టుకుని చిత్ర బృందం ముందుకు సాగుతోంది.



# ఆ దాడులకు నాకు సంబంధం లేదు..
## ఐటీ సోదాలపై రకుల్ ప్రీత్ సింగ్ ఫైర్!

తన పేరును ఆదాయపు పన్ను (ఐటీ) శాఖ సోదాలతో ముడిపెడుతూ వస్తున్న వార్తలపై బాలీవుడ్ నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్రంగా స్పందించారు. సోషల్ మీడియా వేదికగా ఒక ప్రకటన విడుదల చేస్తూ, ఈ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఆ సోదాలకు తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. వాస్తవాలను నిర్ధారించుకోకుండా కొన్ని మీడియా సంస్థలు, ఆన్‌లైన్ రిపోర్టర్లు వార్తలను సంచలనం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు."కొందరు ఆన్‌లైన్ రిపోర్టర్లు, కొన్ని ప్రధాన మీడియా సంస్థల్లో వాస్తవాలను నిర్ధారించుకోకుండా వార్తలను సంచలనం చేసే ధోరణి పెరుగుతుండటం బాధాకరం. అందుకే ఒకేసారి అందరికీ స్పష్టత ఇవ్వాలనుకుంటున్నాను. ఆ సోదాలు నాకు సంబంధించినవి కావు" అని రకుల్ తన ప్రకటనలో పేర్కొన్నారు.

తన నేపథ్యం గురించి వివరిస్తూ.. "నేను ఆర్మీ కుటుంబం నుంచి వచ్చాను. ఇండస్ట్రీలో నాకు ఎలాంటి గాడ్‌ఫాదర్ లేరు. కేవలం నా కష్టంతోనే ఈ స్థాయికి వచ్చాను. చట్టాన్ని గౌరవించే పౌరురాలిగా 20 ఏళ్ల వయసు నుంచే క్రమం తప్పకుండా పన్నులు చెల్లిస్తున్నాను" అని ఆమె తెలిపారు.ఆర్థిక అవకతవకల ఆరోపణలను కూడా ఆమె ఖండించారు. "వ్యక్తిగతంగా గానీ, ఏ నిర్మాణ సంస్థ తరఫున గానీ నేను ఎలాంటి అక్రమ విదేశీ లావాదేవీలలో పాలుపంచుకోలేదు. దేశంలో లేదా విదేశాల్లో ఎవరి పేరు మీద కూడా నేను బినామీ ఆస్తులు కలిగి లేను. నాకు ఎవరూ ఎప్పుడూ ఎలాంటి ఆస్తులను బహుమతిగా ఇవ్వలేదు. అలాంటి ఖరీదైన బహుమతులు తీసుకోకూడదన్నది నా నియమం" అని రకుల్ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మీడియా తీరుపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. "నా గురించి తప్పుడు, దురుద్దేశపూర్వక కథనాలు ప్రచురించిన వారందరూ వాటిని వెనక్కి తీసుకుని, వాస్తవాలను స్పష్టం చేయాలని కోరుతున్నాను. మీడియా వ్యాపారంలో ఎంత పెద్ద సంస్థకైనా ఆర్థిక ఒత్తిళ్లు ఉంటాయని నేను అర్థం చేసుకోగలను. కానీ అది వాస్తవాలను పణంగా పెట్టి జరగకూడదు. ఒకరి ప్రతిష్ఠ, జీవనోపాధిని దెబ్బతీసేలా అసలే ఉండకూడదు" అని ఆమె హితవు పలికారు.కాగా, ముంబైలో నటి రకుల్ ప్రీత్ సింగ్, ఆమె మామ, సినీ నిర్మాత వాషు భగ్నానీ, పనోరమా స్టూడియోస్‌కు సంబంధించిన పలు ప్రాంతాల్లో ఆదాయపు పన్ను శాఖ సోదాలు నిర్వహించినట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ఆర్థిక అవకతవకల ఆరోపణలపై ముంబై ఐటీ విభాగం సుమారు 12 ప్రాంతాల్లో ఈ తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. సినిమా ఫైనాన్సింగ్ పేరుతో నిధులను అక్రమంగా విదేశాలకు తరలించారన్న ఆరోపణలపై ఈ దర్యాప్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే తనపై వచ్చిన వార్తలను రకుల్ ఖండించారు.

# డీప్‌ఫేక్ అకౌంట్లపై 'మా' సీరియస్..
## వివరాలు సేకరిస్తున్నామన్న మంచు విష్ణు




తెలుగు చిత్ర పరిశ్రమను లక్ష్యంగా చేసుకుని డీప్‌ఫేక్ వీడియోలు, నెగెటివిటీని వ్యాప్తి చేస్తున్న సోషల్ మీడియా ఖాతాలు, నెట్‌వర్క్‌ల వివరాలను సేకరిస్తున్నామని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) అధ్యక్షుడు మంచు విష్ణు వెల్లడించారు. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ సమస్యపై శాశ్వత పరిష్కారం కోసం పరిశ్రమలోని కీలక విభాగాలన్నీ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఇటీవల వెలుగులోకి వచ్చిన ఏఐ డీప్‌ఫేక్ వీడియో ఘటనపై మంచు విష్ణు స్పందిస్తూ, దీనిని ఒకరిద్దరికి సంబంధించిన సమస్యగా కాకుండా, మొత్తం పరిశ్రమకు ఇది ఒక హెచ్చరికగా భావించాలని అన్నారు. హీరో రామ్ పోతినేని వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ.. "వారికి ముఖం లేదు, అందుకే భయం లేదు" అని, ఇలాంటి వారిని కట్టడి చేయాలంటే ఆన్‌లైన్ ఖాతాలకు ఆధార్‌తో అనుసంధానించే అంశంపై చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. దీని ద్వారా ఆన్‌లైన్‌లో జవాబుదారీతనం పెరుగుతుందని ఆయన సూచించారు.కొందరు నటుల ఫొటోలతో ఫ్యాన్ పేజీల రూపంలో నకిలీ ఖాతాలు సృష్టించి, వాటి ద్వారా ద్వేషాన్ని, తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని విష్ణు విమర్శించారు. ఈ నెగెటివిటీలో కొంత పరిశ్రమలోపలి నుంచే వస్తోందని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి ఖాతాలు, వ్యవస్థీకృత నెట్‌వర్క్‌లపై 'మా' పూర్తి సమాచారాన్ని సేకరిస్తోందని, తగిన ఆధారాలతో చట్టపరమైన చర్యలకు ఉపక్రమిస్తామని స్పష్టం చేశారు.డీప్‌ఫేక్‌లు, సైబర్‌బుల్లీయింగ్, సినిమాలపై ఉద్దేశపూర్వకంగా చేసే నెగెటివ్ ప్రచారాలను ఎదుర్కోవడానికి ఒక పటిష్టమైన, శాశ్వత వ్యవస్థను రూపొందించాల్సిన అవసరం ఉందని విష్ణు నొక్కిచెప్పారు. దీనికోసం తెలుగు ఫిలిం ఛాంబర్, నిర్మాతల మండలి, 'మా' ప్రతినిధులు తక్షణమే సమావేశం కావాలని ఆయన కోరారు. ఒక సినిమాపై విమర్శలు రావడం సహజమేనని, కానీ సినిమా విడుదలకు ముందే దానిని దెబ్బతీసే ఉద్దేశంతో వ్యవస్థీకృతంగా దాడి చేయడం ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని ఆయన స్పష్టం చేశారు.

# అఖండ-3 ఉంటుంది..
## నెలాఖరులోగా గుడ్‌న్యూస్: బోయపాటి

నందమూరి బాలకృష్ణ, మాస్ దర్శకుడు బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వచ్చిన ప్రతి సినిమా సూపర్ హిట్ అయ్యాయి. రీసెంట్‌గా వీరి కాంబినేషన్‌లో వచ్చిన సినిమా 'అఖండ-2'. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన ఈ సినిమా సూపర్ హిట్‌గా నిలిచింది. అయితే తాజాగా బోయపాటి శ్రీను అభిమానులకు గుడ్‌న్యూస్ చెప్పారు. 'అఖండ-3' కచ్చితంగా ఉంటుందని ఆయన అన్నారు. సోమవారం వీఐపి ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన కుటుంబ సమేతంగా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వారికి వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బోయపాటి శ్రీను మాట్లాడుతూ.. నెలాఖరిలోగా తన కొత్త ప్రాజెక్టును ప్రకటిస్తానని తెలిపారు.



## వెంకీ-త్రివిక్రమ్ 'ఆదర్శ కుటుంబం' అక్టోబరు 9న రావడంలేదు..
# కారణం ఏంటో చెప్పిన నాగవంశీ



విక్టరీ వెంకటేశ్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'ఆదర్శ కుటుంబం' సినిమా విడుదల వాయిదా పడింది. ముందుగా ప్రకటించిన ప్రకారం ఈ సినిమా అక్టోబర్ 9న థియేటర్లలోకి రావాల్సి ఉండగా, కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేస్తున్నట్లు నిర్మాత నాగవంశీ అధికారికంగా ప్రకటించారు. ఈ ఆకస్మిక పరిణామంతో వెంకటేశ్ అభిమానులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు.

సినిమా వాయిదాకు గల కారణాలను నిర్మాత నాగవంశీ స్పష్టంగా వివరించారు. ఆయన మాట్లాడుతూ.. "సినిమాకు సంబంధించిన తుది దశ పనులు ఇంకా పూర్తి కాలేదు. మరో రెండు, మూడు పాటల చిత్రీకరణతో పాటు, కొన్ని కీలక సన్నివేశాల షూటింగ్ కూడా మిగిలి ఉంది. వీటికి తోడు ప్రచార కార్యక్రమాలను కూడా ప్రారంభించాల్సి ఉంది. ఈ పనులన్నీ పూర్తి చేయడానికి కనీసం రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుంది.. సోషల్ మీడియాలో ఎవరూ వేలెత్తి చూపకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నాం" అని తెలిపారు.నిర్ణయించిన తేదీకే విడుదల చేయాలనే తొందరలో నాణ్యతతో రాజీ పడలేమని నాగవంశీ పేర్కొన్నారు. "ప్రేక్షకులతో పాటు మేం కూడా థియేటర్‌లో సినిమా ఫైనల్ కాపీ చూడటం మాకు ఇష్టం లేదు. అన్ని హంగులు పూర్తి చేసుకున్న కాపీనే థియేటర్లకు అందిస్తాం. సినిమా నాణ్యతకే మా మొదటి ప్రాధాన్యత. అందుకే పూర్తి సంతృప్తిగా అన్ని పనులు ముగించుకుని, కొత్త విడుదల తేదీని ప్రకటిస్తాం" అని ఆయన వివరించారు.

ప్రస్తుతం చిత్ర బృందం మిగిలి ఉన్న పనులను వేగంగా పూర్తి చేసే పనిలో నిమగ్నమైంది. అయితే పరిశ్రమ వర్గాల సమాచారం ప్రకారం, ఈ చిత్రాన్ని అక్టోబర్ 30న విడుదల చేసే అవకాశాలు ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. మొత్తానికి, భారీ అంచనాలతో ఎదురుచూస్తున్న ఈ సినిమా కోసం అభిమానులు మరికొంత కాలం వేచి చూడక తప్పదు.